UNIVERSAL
LIBRARY
OU_204544
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T81.6 S96V Accession No. T3638

Author సూర్యనారాయణ శాస్త్రి

Title వివేకానందము 1949.

This book should be returned on or before the date last marked below.

వి వే కా నం ద ము

శి రో మ ణి

సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రి, P. O. L.

౧౯౪౯

వెల ౨ రూ

ప్రతులు ౧౦౦౦

సర్వస్వామ్యసంకలితము

PRINTED AT

ORIENT PRESS, TENALI

1949

గ్రంథ ప్రాప్తిస్థానము :

శిరోమణి సన్నిధానము సూర్యనారాయణశాస్త్రి,

44 జీరా

సికింద్రాబాదు (దక్కన్)

ప్రస్తావన

వివేకానందస్వామి యన్న నాకుఁ బరమగౌరవము. వారి దివ్యప్రతికృతి నేఁబది యేండ్లనాఁడు ఏసుముహూర్తమునఁ జూచితినో, శాంభవీముద్రాముద్రితములైన తన్నేత్రకమలముల దృష్టిచేత నతిమాత్ర మాకృష్టుఁడనైతిని. నాఁటఁ గోలె, శ్రీవారి దిగ్విజయాది వృత్తాంతములు వినుటయు, తదుపజ్ఞములైన యుపన్యాసాదికములు చదువుటయు నియమముగా నాకు నభ్యసించుచుండెడివి. వారి గ్రంథములలో నేను తొట్టతొలుతఁ జదివినది 'రాజయోగము'. 'త్రయమేకత్ర సంయమః' ఇత్యాదిపాతంజల యోగసూత్రములకు వారు వ్రాసిన వివరణము పఠించుటవలనను, ఆ గ్రంథమునకు నుపోద్ఘాతముగా వారు నెలకొల్పిన యెనిమిదధ్యాయములలోని విషయము పరిశీలించుటవల్లను, యోగశాస్త్రము యొక్క ప్రామాణికత్వమును, తదభిఖ్యాతవిభూతులయొక్క యాథార్థ్యమును నా డెందమున కసందిగ్ధముగఁ బొడకట్టెను. ఆవల నన్నాకర్షించినవి శ్రీవారి 'జ్ఞానయోగ' భాషితములు. వీని నే నెన్నిమారులు చదివితినో చెప్పఁజాలను. నా చదువుకు మూలమున ఆసంపుటములు రెండుమార్లు శిథిలములై పోఁగా నేఁడు మూఁడవది తాదృశావస్థాపన్నమై యున్నది. వానిలోఁ గొన్ని భాగములు నేఁడును నాకు ముఖస్థములు. కాని గ్రంథమును స్మృతివిధేయము గావించుకొనుట వేఱు. అందలి యాశయముల ననుభవమునకుఁ దెచ్చుకొనుట వేఱు. శ్రీవారిమాటల కెంత పాటవము కలదో కాని, నేఁడు చదువుచున్నను, వానికి నిర్నిరోధముగ హృదయమునఁ జొచ్చుకొనిపోవు వాఁడిమి కలదు. సాక్షాత్కారవంతుల వాక్కుల కట్టి ప్రభావ ముండునుగాఁబోలు.

2. ప్రాచీనభారతమునకు శ్రీశంకరభగవత్పాదు లెట్టివారో, నవీనప్రపంచమునకు వివేకానందు లట్టివారనుట నిక్కువము. శంకరుని యద్వైతడిండిమారవములు భారతదేశైకశ్రుతములు కాఁగా, శ్రీస్వామివారివి అరణ్యానుల నతిక్రమించి, కొండలను జీల్చుకొని, సముద్రముల దాఁటి, సర్వదేశములఁ బ్రతిధ్వనించినవి. వీ రిర్వురు ప్రతిపాదించు తత్త్వము ఒక్కటే యైనను – వినియోగవిషయమున భేదము కానవచ్చుచున్నది. సాధనచతుష్టయసంపన్నుఁడగు పరివ్రాట్టునకుఁగాని బ్రహ్మతత్త్వము చెప్పఁగూడ దనుట శంకరుల మతము. జాతిమతనిరపేక్షముగ జిజ్ఞాసువుల కెల్లరకు జెప్పవలయుననుట వివేకానందుని మతము. (318) దీనాతిదీనులై దాసానుదాసులై విదేశ

ప్రభువులకు కేలొగ్గి యున్న యస్మద్దేశీయజనసహస్రములఁ జూచి, వీరియందడఁగి యనభివ్యక్తముగా నున్న యాత్మస్వరూపమును జ్ఞప్తిసేసిన, వీరు ఆత్మగౌరవము నవలంబించి, ఆధ్యాత్మికబలముపడసి, మానవులలో మానవులై, సాధువులలో సాధువులై, వీరులలో వీరులై తలయెత్తికొని తిరుగఁగలరని వివేకానందుని నిశ్చయము. పాశ్చాత్యుల స్వాతంత్ర్య ప్రియత్వమును, భారతీయుల (పారతంత్ర్యేపి) ధర్మ్యత్వమును జూచిన శ్రీవారి కిట్లుతోఁచుట వింత కాదు. సత్యమొక్కటియే యయ్యు దేశకాలనిమిత్తములఁ జేసి, బోధించు విధులు వేఱ్వేఱుగ నుండుననుమాటయే యిందలి రహస్యము. శంకరులు ముక్తులయ్యు, జగన్మిథ్యాత్వ దర్శనము కలవారయ్యు చేసినపని యంతయు, వ్రాసినగ్రంథములన్నియు జగముకొఱకే. అట్లే వివేకానందుఁడును, శంకరుఁడు, తమరచనలచే జనుల కపునర్భవమునకు దారిఁజూపఁగా వివేకానందులు భవమెత్తినమానవులు భౌతికముగా, నైతికముగా నార్థికముగా నభివృద్ధులగుటకుగూడ వలయు నుపదేశములను గావించియున్నారు. గృహస్థులకుఁగాదు సన్న్యాసులకే యిట్టిది సాధ్యమనియు, కర్తవ్యమనియు స్వామివారి తలంపు. (711)

3. శ్రీవారి గ్రంథములఁ బెక్కేండ్లుగాఁ జదువుచుండినవాఁడ నయ్యు, వారి చరిత్రము మాత్రము, మొన్న మొన్నటిదాఁక సాకల్యముగా నెఱుంగకుంటిని. శ్రీవారి చరిత్రములు చిన్న చిన్న వెన్నో యున్నవి. కాని పెద్ద వానిలోఁ జేర్పఁదగినవి 1933సం॥ మిత్రులు శ్రీబులుసు వేంకటేశ్వరులు బి.ఏ. గారు వ్రాసిన దొకటియు, 1939 సం॥ మాననీయులు శ్రీ చిరంతనానందస్వామి రామకృష్ణమఠముగారు రచించిన దొకటియు ఈ రెండును చక్కని వచనగ్రంథములు. స్వామివారి చరిత్రము పద్యాత్మకముగా నున్న నెంతో హృద్యముగా నుండునని నేననుకొనుచుండువాఁడను. కాని చరిత్రము దృష్టి వేఱు. కవిత్వము దృష్టి వేఱు. చరిత్రమునకు సత్యము ప్రధానము. కవిత్వమునకు రసము ప్రధానము. ఒకవంక రసము చెడకుండ, ఒకవంక సత్యము చెడిపోవకుండ వ్రాయుట అసిధారావ్రతము. అందువల్లనే గీర్వాణభాషలో నున్న శంకరాదుల చరిత్రములు అత్యుక్తిభూయిష్ఠములై, చారిత్రకదృష్టికలవారి కసంగతములై, విశ్వాసము కొలుపుటకుమాఱు వివేకులను విచికిత్సపాల్చేసి, ఉద్దిష్టప్రయోజనమునకు దవిష్ఠులను, జేయుచున్నవి. ఇందుకు నేఁడు విద్యారణ్యుని పేరఁ బరఁగుచున్న శంకరవిజయకావ్యమే ప్రబల దృష్టాంతము.

4. శ్రీ శిరోమణి సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రిలవారు ఈ చూపుల కంటి జోడించి తమ 'వివేకానందము' అతి నిపుణముగ నిర్వహించి రనుట యందు యేమాత్ర మతిశయోక్తి లేదు. నిర్దిష్టాంశమును పఠితృజనచిత్త భిత్తికల జిత్రించుటకు శాస్త్రులవారు ఉపమ, ఉత్ప్రేక్ష మొదలగు నలంకృతుల నాశ్రయించినను, ఇతివృత్తకథనమున రేఖామాత్రమైన సత్యమున కడసి నడచినవారు కారు. అసలు శ్రీవారి చరిత్రమే యద్భుతముల కాకరమైనది. శైశవము దొరకొని నిర్యాణమువఱకుఁ గల తద్వియోదంతములన్నియు అతిలోకమహత్త్వ సంపన్నములు. వాని నెల్ల శాస్త్రులవారు రమణీయముగను, రసోచితముగను, దర్శితృ మనకుఁ బ్రత్యక్షము గావించియున్నారు. అన్నియు నొక్కయెత్తు, అగస్త్యుఁ డొకయెత్తు అన్నట్లు శృంగారమును (అందును దరాభాసమును) పాకము చెడకుండ వర్ణించుట సుకరమైన పని కాదు. అది ముదిరెనేని, బూతుల నగును. లేకున్న రసపరిణతికే రాకయుండును. జగద్గురుని 'స్త్రీపరాఙ్ముఖత' నభివర్ణింపుచు, శాస్త్రులవారు రచించిన సందర్భములు మూఁడును మిగుల నాగరికములుగా నున్నవి. ఆ కామినుల ప్రలోభనములును వారికి శ్రీ స్వామివారి ప్రత్యుత్తరములును అంత సుకుమారముగ వాక్రుచ్చుట శాస్త్రులవారికే సాధ్యమైనది. అందుఁ గొంత వేర్పఱచి యిట నుద్ధరించుటకన్న వానిం జదువుకొను కార్యము పాఠకులకే వదలివేయుచున్నాను. అవకాశముకొలఁది శాస్త్రులవారు ఇతరరసములనుగూడ చక్కఁగా పరిపోషించియున్నారు. ఉదాహరణమునకు 583 పద్యమున హాస్యరస మెట్లు వెల్లివిరియుచున్నదో చూడుఁడు. ఇట్లే యితరఘట్టములును — అతి హృద్యములుగా నున్నవి. ఉండకేమి? శాస్త్రులవారి పాండితి సర్వతోముఖము. ఎక్కడనేని యొక సాహసము కానవచ్చిన అది "తేజీయసాం నదోషాయ" యనుటకు లక్ష్యము. పాణినీయ వ్యాకరణమునందెంతెంత పరిశ్రమము సేయకున్న 'తత్సమచంద్రిక' వంటి గ్రంథము వ్రాయుటకు సాధ్యమగును? తెనుంగు బాసమాత్రె మభ్యసించి గీర్వాణాగమప్రౌఢోక్తి ఫలముల గానసేయు కవి వామనులకు అది నిశ్రేణికవంటిది కాదా? అట్లే కావ్యాలంకార సంగ్రహమునకు (నరసభూపాలీయము). వీరు వ్రాసినవివృతియు నలంకారశాస్త్రమున వీరు గావించిన యుదాత్తకృషికి ఎత్తిన పతాకగా నున్నది. ఇట్లెవ్వరునురచింప సాహసింపని వ్యాకరణ, అలంకార శాస్త్రముల నాంధ్రభాషలో రచించి భాషోద్ధరణమును గావించుటయే కాక ఆంధ్రభాషకుఁ గొంగ్రొత్తలగు జాతక

కథాగుచ్ఛము మొదలయిన యుత్తమకావ్యములను రచించియు సత్కవిగాఁ గీర్తులయిరి. ఎన్నియున్నను ప్రస్థానముల స్మృతిశ్రీములు కాని వారు, శ్రీ వివేకానందస్వామి హృదయమును నూకముగ నవగతము చేసికొన నేరరు. ఆ విషయమునను కరపక్వములుగానే యున్నారు. పరమతపోగరిష్ఠులగు బ్రహ్మశ్రీ మేడవరపు సుబ్రహ్మణ్యశాస్త్రిలవారు వీరి కద్వైత తత్త్వోపదేష్టలని యెఱుంగుటకు నే నెంతయు సంతుష్టుఁడ నగుచున్నాను.

ఇన్ని తెలుఁగుల యోగ్యతగల శాస్త్రిలవారికి వివేకానందస్వామి జీవితము పద్యప్రబంధముగా నిబంధింపఁ దలంపు కలుగుట పాఠకుల భాగ్యవిశేషము. దానిఁ గృతిగొన్న మా నెయ్యురు, బంధుసింధుచందాయమానులు మహోదయులు శ్రీ॥ పులిగుడ్ల వేంకటకృష్ణయ్యగారి ధన్యత్వము నేమని కొనియాడవలయును ? వివేకానందుని యాశీర్వాదము క్షేత్రీపురప్రభువునకుం బోలె ఈ కృతిపరిగ్రహము ఆ జాయాపతులకు- సత్సంతానప్రదము, సర్వాభీష్టదాయకము నగుగావుతమని సర్వశక్తిసమన్వితుఁడగు పరమేశ్వరుని ప్రార్థించుచున్నాను. వస్తుగౌరవము వక్తృగౌరవము — రెండునుం గల ఈ గ్రంథము ఆంధ్రదేశమున బహుళప్రచారముం బొరసి విద్వాంసులయు, విద్యార్థులయుఁ గరముల నలంకరించి పెద్దల స్వస్వరూపావబోధనమునకును పిన్నల లౌకికకల్యాణహేతుకార్యనిర్వాహమునకును తరలించుఁగావుత మని యాశంసించుచున్నాను.

నెల్లూరు
9—7—1949

దుర్భా సుబ్రహ్మణ్యశర్మ

విజ్ఞప్తి

నా యీ గ్రంథ రచనకుఁ బూజ్య శ్రీ చిరంతనానంద స్వాములవారి వివేకానంద జీవిత చరిత్రమే యొజ్జ బంతి. కాని రెండు విషయములు శ్రీ స్వాములవారు సూక్ష్మముగా సూచించిన వానిని (౧) తన్నుఁ జేపట్టినచో ధనికురాలగు నొక వనిత యాతని దారిద్ర్యమును రూపుమాపుదు ననిపలుక నరేంద్రుఁ డా ప్రస్తావనమును దూరీకరించెను; (౨) ఇట్లే మరియొక యువతి యాతని వ్యామోహితునిఁ జేయుటకై యత్నింప నాతఁ డిట్లు తన విశుద్ధ హృదయమును వెల్లడించెను. (స్వా. దారిద్ర్యము. దైవ ప్రార్థన పుట 52) కల్పించి విస్తరించితిని. ఇవి చరిత్రాంశములు గాకున్నను వివేకానందుని విశుద్ధ బ్రహ్మచర్య వ్యంజకములు. ఈ కల్పనము కావ్యశిల్ప దృష్టితో విమర్శించినచో దూష్యము గాదని నా నమ్మకము.

ఈ కావ్యమున న, ణ ల ప్రాసము, రేఫ శకటరేఫ ప్రాసము, సబిందు నిర్బిందుక ప్రాసము, నన్నయ ప్రయుక్తమైన 'లేకను,' "లుక్సంశ్లేషౌ నాచిద్రుతస్య" అని సూత్రించియుఁ దత్ప్రయుక్తమైన 'అన్నిష్టసఖ' వంటి అచ్చ్వాగోడి సంశ్లేషమును, నిట్లే కొన్నింటిని బూర్వుల ననుసరించియుఁ గొన్నింటిని స్వతంత్రించియుఁ బ్రయోగించితిని. మరియు రేఫ శకటరేఫ నియమములు, అర్ధానుస్వార నియమములును మతభేదములు పెక్కులుండుటవలన విశేషించి పాటింపలేదు. రెండు తావులందు యతిభంగము గలిగినది. వానిని సాధు పత్త్రమున సంస్కరించుకొంటిని. సామాన్యముగా నేను రస

మును గుఱించివలె యతిప్రాసలను గుఱించి శ్రద్ధవహింపను. అవి యాదృచ్ఛికముగానే పడును. ఒకచోఁ బడకుంటయుఁ గలదు. అవి పడనిచో దోషి నైతి నని భావింపను. ఏలన నివన్నియు రసదోషములు గావు. నిజముగా 'రసాపకర్షకా దోషాః' అనుచోఁ బ్రతి దోషమును రసాపకర్షము గాక రసాపకర్షకమైనది మాత్రమే దోషముగాఁ బరిగణింపఁబడునని యర్థము

నా యీ కావ్యకన్యకమూల్యమైన 'ప్రస్తావనా' రూపమగుఁ కల్యాణతిలకమును దిద్ది దీవించిన నా పూజ్య మిత్రులు అభినవ తిక్కన శ్రీ దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారికి నా కృతజ్ఞతా పూర్వక వందనములు.

మఱియు నా గ్రంథమును గూర్చి విన్నంతమాత్రముననే దీని నంకితము నొందఁ గోరి తమ కోరికిని నానుఁ దెలిపి నా గ్రంథమునకు సుదాత్తతను జేకూర్చిన శ్రీ శ్రీ పులుగుండ్ల వేంకటకృష్ణయ్య, బి. ఏ., బి. యల్. గారికి భగవంతుఁడు దీర్ఘాయురారోగ్యములను, ధన కనక వస్తు వాహన సమృద్ధియుఁ, బుత్త్రపౌత్త్రాభివృద్ధియుఁ బ్రసాదించుఁ గాత మని ప్రార్థించుచున్నాను.

గ్రంథకర్త.



కృతికర్త　　　　　　　　　　　　　　　　　　కృతిభర్త

కృతిపతి వంశావళి

క౦. "శ్రీ కృష్ణంభొట్లు" సమా
ఖ్యాకుఁడు పులుగుండ్లకులుఁడు ద్వారావతి ము
న్నా కృష్ణుని చందంబునఁ
బ్రాకటు 'వెలుపూఁడి' పురినిఁ బావనపఱచెన్. ౧

క౦. వెలలేని శ్రోత్రియకమున
వెలలేని తపఃప్రభావ, వృత్తోజ్జ్వల కీ
ర్తుల, నతఁ డానల్లిండ్లగు
వెలుపూఁడినిఁ జేసివైచె వెలిపూఁడినిఁగాన్. ౨

క౦. అతనిగృహంబున సతతము
శ్రుతిఘోష ప్రతిధ్వనించు; సూరిస్తుత్యుం
డతఁ డా కర్మ బ్రహ్మ
ప్రతిపాదికి జైమినికి సరాసరి వచ్చున్. 3

ఉ. ఆ పులుగుండ్ల వంశ కల
శాంబుధియందు శశాంకుఁడట్లు శ్రీ
'పాపయ' ధీవరుండు ప్రభ
వంబు వహించి కళాప్రపూర్ణుఁడై

లోపము లేక యెందు, నతి
లోక పవిత్ర చరిత్రుఁడై ప్రతి
ష్ఠాపనముం బొనర్చెను ది
శావలయంబునఁ గీర్తిచంద్రికల్. ౪

కం. శ్రీలుండగు నాతని యి
ల్లాలు సతీరత్నమగు 'మహాలక్ష్మి' గుణా
వాలము; తనపతి దిద్దెను
వాలాయము మాధవునిఁగఁ గోపయనామున్. ౫

కం. పిలిపించి పెట్టుచుండును
గలకాలము భిక్షువులకుఁ గడుపారఁగ; గు
డ్డలు గుడుసులిచ్చు; నొసఁగును
వలసిన; వా యమ్మ దీనబాంధవి తలఁపన్. ౬

కం. ఆపుణ్యదంపతుల కొగి
శ్రీపతిపాదాబ్జచంచరీకమనస్కుల్
ఔపనిషదపథవర్తను
లాపుత్త్రులు 'చెంచురామయ'యు 'సుబ్బయ'యున్. ౭

కం. 'శ్రీరామయ్య'యుఁ గలిగిరి
ధీరులు; త్రేతాగ్నులో? శ్రుతిత్రయమో? యం
చూరూరఁ జెప్పికొందురు
వారిని నాబాల వృద్ధ పౌరజనంబుల్. ౮

గీ. 'చెంచుసుబ్బయ్య', 'పాపయ్య', ప్రాంచితమతి
యైన 'వేంకటకృష్ణయ్య' యార్యచరితు
లైన 'సుందరరామ', 'రంగయలు' 'శార
దాంబ' యును చెంచురామయ్య లౌరసతతి. ౯

సీ. శ్రోత్రియాగ్రణి బుధస్తుత్యుండు 'చెంచు సు
బ్బయ్య' పెండ్లాడె 'లక్ష్మమ్మదేవి'
నల 'రెవెన్యూ'శాఖ యం 'దినస్పెక్టరై'
'పాపయ్య' మసియె 'సుబ్బమ్మ'తోడ
ఆర్య 'సుందరరామయ' 'సబుమేజస్ట్రేటు'
'శ్రీరామసుబ్బమ్మ' చెట్టవట్టె
రైల్వేమహోద్యోగి 'రంగయ్య'బుధుఁడు 'స
రస్వతీ'దేవితో రాణనొందె

గీ. భ్రాతృపంచకమును రహిఁ దారకాళి సు
ధాంశుఁడట్లు కృష్ణయార్యుఁ, డతని
యువతి యన్నపూర్ణయును రోహిణివిధానఁ
బరగుచుంద్రు కనులపండువుగను. ౧౦

కం. పరువుఁ, బ్రతిష్ఠయు, శీలము
వరకీర్తియు, దానధర్మపరతయు నీమె
ల్లరికినిఁ బిత్ర్యంబగు సిరి ;
సరాసరిగఁ బంచుకొనిరి శ్లాఘ్యులు భ్రాతల్. ౧౧

గీ. వీరి సోదరి శ్రీమతి శారదాంబ
గృహిణిగాఁగొని పెద్ద యదృష్టమొందె
ననఘు దుర్భాన్వయుండు 'పిచ్చయ్యశర్మ'
వడసి 'కష్టమ్సు'శాఖలో ప్రముఖపదవి. ౧౨

కం. ధీమహితుఁడు 'కృష్ణయ' మ
ధ్యమణివలె భ్రాతృతతిని దీపించుచు శ్ర
ద్ధా మేధాదిక సుగుణ
స్తోమము రూపొందినట్లు శోభిలుచుండెన్. ౧౩

కం. 'పులుగుండ్ల చెంచురామయ'
లలామ భూతుండు పెద్దలకు, విప్రులకుం
దలబంతి; తపోమహితుఁడు
వెలింగె శ్రీరాముఁడన్న విఖ్యాతిమెయిన్. ౧౪

కం. అడుగనివారిది పాపము
పుడుకుల ప్రమాఁకనఁగ నతఁడు ముప్పొద్దులు బి
ట్టిడుచుండు; వానిచేతికి
నుడువుదురు నరంబు లేదనుచు నెల్లరునున్. ౧౫

గీ. అతని యర్ధాంగలక్ష్మి 'కామాక్షి' పేర;
శీల సంపద కామెను సీత యంద్రు
పుణ్యులగు వారి శుభనామమును స్మరింపఁ
గలుషకాండంబు పంచబంగాళమగును. ౧౬

కం. చరియించుచుంద్రు మున్నా
టరువదినా ళ్ళెన్నో వ్రతాదులు; గావిం
తురు దంపతిపూజలు ; భూ
సురసంతర్పణ లొనర్తు శోభితభక్తిన్. ౧౭

కం. విని దీనాక్రందనమును
గనికరమున మనసుగరఁగఁ 'గామాక్షమ' దాఁ
దినఁబోవు కబళమెత్తుక
కొనిపోయియు వారికొసఁగి కొను సంప్రీతిన్. ౧౮

ఆ. వె. దివ్యమూర్తులయిన దేవకీ వసుదేవు
లకును గృష్ణుఁడట్టులను జనించె
విబుధవినుతగుణుఁడు వేంకటకృష్ణయ్య
ధన్యులైనయట్టి దంపతులకు. ౧౯

ఆ. వె. అత్యుదారులయిన యా దంపతు లపత్య
హీనులకు స్వపుత్త్రదాన మొసఁగి
మొగివిఁ గాచినారు పున్నామనరకంబు
నందుఁ గూలకుండ నార్ద్రమతులు. ౨౦

కం. అల కృష్ణుఁడు నంద యశో
దల నటు తనపాలకులగు తలిదండ్రులఁ బు
ణ్యుల 'రంగమ' 'పిచ్చయ్య'ల
నెలయించెను గృష్ణయార్యుఁ డెల్లరు మెచ్చన్. ౨౧

ఆ. వె. దత్తపుత్త్రుఁడయ్యు బత్తిమై 'వేంకట
కృష్ణుఁ' డౌరసుండె యాతఁడనఁగఁ
బెంచుకొన్నయట్టి పితరులు ముదమొందఁ
గన్నవారి నట్లె కాంచఁదొడఁగె. ౨౨

గీ. కర్ణుసింగాంచు నల రాధకరణిఁ, గృష్ణుఁ
గనుఁగొను యశోదసరణి, రంగమ్మ తనదు
పెంపుడుకొమారుఁడనుచు భావించ దెదను;
కృష్ణయార్యుని జననిసం చెపుడుఁ దలఁచు. ౨౩

సీ. అహరహంబును బ్రాహ్మమందు మెల్కని పోయి
పాదాభివందన వ్రతమొనర్చుఁ;
బరమభాగ్యంబుగా భావించి యనుదినం
బోగి మైలపుట్టంబు లుదుకుచుండు;
సాయాహ్నములయందు శ్రద్ధమైదరిఁ జేరి
తమిఁ దదీయోపదేశములు వినును;
గనుదమ్ములకు నద్దుకొని రాతిరులఁ బాద
సంవాహనక్రియల్ సలుపుచుండు;
గీ. నడుగులకు నెల్లవేళల మడుఁగులొత్తు
చాదిదంపతులనుబోలె నవితరంబుఁ
గొలఁదిమీఱినబత్తిమై గొలుచుచుండుఁ
దల్లిదండ్రులఁ గృష్ణయ్య ధర్మవిధిని. ౨౪

కం. క్షితిని౯ వేంకటకృష్ణయ
పితృపైతామహకులంబు పెంపడరఁగ న
ద్భుతముగ మాతామహకుల
మతిలోకంబైనయట్టి యశమున వెలిఁగె౯, ౧౫

సీ. వైదికాచారసంపత్తి లెస్సగఁగల్గి
నిత్యాగ్నిహోత్రియై నెఱి వెలింగె
వేళపాళలులేక విధివిరామము లేక
తనయింట నన్నసత్త్రమును నడపె
స్వపరహస్తముల ద్రవ్యంబును గడియించి
యిచ్చియజ్ఞంబు సేయించెఁ బ్రీతి
లోకతంత్రమున నలోకసామాన్యంబు
ప్రజ్ఞ సంపాదించి ప్రౌఢిమెఱసె
గీ. అల చతుర్వేది సత్కుల కలశవార్ధి
సోముఁడైనట్టి 'సుందరరామ'యార్యుఁ
డల్ల వేంకటకృష్ణయ్య తల్లితండ్రి;
అతని కాతండె సముఁడందు రవని జనులు. ౧౬

కం. దేవబ్రాహ్మణగోగణ
సేవాపరతంత్రుఁ డతఁ; డశేషజనంబుల్
జేవెట్టుచుందు రాతని
కావించిన మేళ్ళు పెద్దగాఁ బేర్కొనుచు౯. ౧౭

మ. క్షితి 'శ్రీరామయ'నాఁగ 'రాఘవయ'నా,
శ్రీ'రామచంద్రయ్య' నా
సుతు లా'సుందరరామ' యార్యునికి సం
శోభిల్లినా రుగ్రగ్గు ; రా
యతపుణ్యల్ సుతలైరి 'రంగమ'యుఁ 'గా
మాక్షమ్మ' 'సుబ్బమ్మ', శ్రీ
మతి 'రామమ్మ'యు వెంకటాదియగు ల
క్ష్మమ్మన్నవా రేపురుఁ. ౨౮

కం. శ్రీరామయ పుణ్యోజ్జ్వల
చారిత్రను 'వెంకమాం'బ సతిగాఁగొనియెన్
శ్రీరాముఁడు సీతనువలె;
వారలదాంపత్య మలరెఁ బ్రస్తుత్యంబై. ౨౯

కం. నూరాఱులిచ్చి బుధులకు
శ్రీరామయ గౌరవంబు సేయు; నతఁడు నె
ల్లూరి పురిం గట్టించె; ను
దారుఁడు సంస్కృత కళాసదనమందు గదిన్. ౩౦

గీ. వారి కుదయించె 'సత్యగోపాలుఁ'డనఁగఁ
గొడుకు; మన కృతిభర్తకుఁ గుడిబుజంబు;
మరియు "వేంకటలక్ష్మమ్మ" నిరుపమాన
వర్తన కొమార్తె; కృతిపతి ప్రథమభార్య. ౩౧

కం. నయధూర్వహుండు 'కాంగ్రెస్'
ప్రియుండు శ్రీరాఘవయ్య పెండ్లింటికిఁ జ
న్నయటుల్ చెఱసాలకుఁ జనె
వ్యయించె జీవితము లోకబాంధవునిగతిన్. ౩౨

కం. ఘనుఁడై 'హిందూబాంధవి'
యను పత్రిక, నిరువదేఁడు లాదట నడిపిం
చెను రాఘవయ్య దా నిలి
పిన శ్రీమత్తిలకవిప్రవిద్యాలయమున్. ౩౩

ఆ. వె. ఇతని పుత్రకుండు కృష్ణయ్య బాల్యంబు
నందె జ్ఞానవృద్ధుఁ డయ్యె నవుర!
అతఁడు దొంటిజన్మమందు యోగభ్రష్టుఁ
డయి, జనించె నిప్పు డనుచుఁ దోఁచు. ౩౪

మ. జనసమ్మాన్యుఁడు 'పల్లిపా'డను నెడన్
స్థాపించి కృష్ణయ్య పె
ల్పున సేవాశ్రమమొండు; జాతికుల వై
షమ్యంబుఁ బోఁద్రోలి సే
వను గావించుచు, యోగసాధనల న
భ్యాసించుచున్, గర్మయో
గనిరూఢుండయి దివ్యజీవనముతో
గాలంబుఁబుచ్చెం దగన్. ౩౫

కం. స్పృహణీయగుణుం డాతఁడు
మహాత్మగాంధిపదయుగము మరియుఁ గొలుచుచున్
సహవాసంబు 'సబర్మతి
మహాశ్రమ'మునందుఁ జేసి మాన్యత కెక్కెన్. ౩౬

కం. "అరవిందు' సేవ సేయుచు
నరవిందాశ్రమమునందు నతఁడున్నాఁడి
త్తఱిఁ; బుణ్యజీవులందుం
బరగుచు నున్నాఁ డతండు ప్రప్రథముండై. ౩౭

గీ. అతఁడు శ్రీ 'యరవిందు' జీవితము వ్రాసె ;
రహిని "విజ్ఞానచంద్రికాగ్రంథమాల"
కంకురార్పణకరులయం దాతఁ డొకఁడు ;
ఆంధ్రభారతి సేవకుం డయ్యె నిట్లు. ౩౮

గీ. భ్రాతలందుఁ దృతీయుండు రామచంద్రుఁ
డన్నలకుఁ దీసిపోని సమర్థుండు
ఏకవృక్షఫలంబులం దెచట నేని
నాకృతింగాక గుణభేద మరయఁగల దె? ౩౯

కం. కృతిపతి వేంకటకృష్ణయ
సుతునింగాఁ జూచుకొనుచు 'స్ఫోటక'పరిపీ
డితు నతనిఁగాంచి, తా మూ
ర్ఛితుఁ డయ్యెను; వాని కెంతప్రేమయొ? తలఁపన్. ౪౦

క. వ్యవహారంబుల దక్షుం
డవనీసురవరుల సభ కుపాధ్యక్షుం డై
ప్రవచింపరాని సేవను
స్తవనీయుఁడు సేసె రామచంద్రయ్య దగన్. ౪౧

ఆ. వె. ప్రాచ్యవిద్యాలం దపారాభిమానంబు
రామచంద్రయార్యు ప్రకృతియగుట
సలిపె 'సింహపురి'ని సంస్కృతపాఠశా
లకు సహస్రరూప్య నికర మీవి. ౪౨

క. దయ బీదలందు, కాంగ్రెస్
ప్రియత్వ, మత్యార్జవంబు త్రికరణములలో,
నయశాలిత్వముఁ గలిగి వి
జయియై పొలుపారె రామచంద్రయ్య కడున్. ౪౩

క. శ్రీరుక్మిణీ వధూ ట్యవ
తారంబగు 'రుక్మిణి'ని నతఁడు పెండిలియై
శౌరియనఁ జెలఁగి కాంచెను
మారుండనదగ్గ యొక కుమారకమణినిన్. ౪౪

గీ. కడుపునం బెట్టుకొని, తన్నుఁ గాఁచి, పెంచి
పెద్దగావించి చదువుఁ జెప్పించి యింత
యింటివాని నొనర్చిన యాద్యు లిట్టి
మాతులుల భక్తిఁ గృష్ణయ్య ప్రాతిఁ గొలుచు. ౪౫

మ. మన శ్రీవేంకట కృయార్యునికి స
మ్మాన్యంపుఁజారిత్ర్య, మా
అనివాదాన్యక, మాత్మబాంధవసుహృ
ద్రాశి ప్రియంభావుక
త్వ నయం, బుత్కటకావ్యగానరసలు
బ్ధత్వంబు, సారళ్య, ము
గ్గునఁ ద్రావించెనో తల్లి బాల్యమునఁ; జే
కూరెన్ సమృద్ధంబుగన్. ౪౬

మ. ధనసంపాదకు లెందఱో కలరు; ల
బ్ధద్రవ్య మీకృష్ణయా
ర్యుని చందంబున దీనమానవుల శ్రే
యోవృద్ధికై యిచ్చువా
ర్గనరా రొక్కఁడు; నానువంశికముగాఁ
బ్రాపించెనో దాన ధ
ర్మనిరూఢత్వము, సాధుశీలమును, సా
మంజస్య మవ్వానికిన్. ౪౭

శా. నాకున్ మిత్రుఁడు నాకుమిత్రుఁడని వి
న్నాణంబుగా నెవ్వనిన్
వాకొం ద్రెల్ల; రజాతశత్రుఁడని సం
భావింత్రు వేనిం బ్రజల్;

లోకారాధనమన్న వేనిమదిఁ గ
ల్గుం బెద్దయుత్సాహ; మా
శ్రీకృష్ణయ్యకు న్యాయవాది మణికిన్
జేవెట్టుదుర్ నిచ్చలున్. ౪౮

చ. పెనఁగఁడు పేర్ప్రతిష్ఠలకు;
బీదలపాలిటి పెన్నిధానమై
యొనరుచు గుప్తదానముల;
నోపఁడు స్తోత్రములం బొనర్చ వో
వినయవిధేయవృత్తులకు
వేంకటకృష్ణయ యాటపట్టగున్;
దన పులుగుండ్ల వంశము న
తండు వెలుంగఁగఁజేసె దీపమై.

కం. ఈచేత గడించిన ధన
మాచే వెచ్చించుచుండు నర్థాకృతులకై;
దాఁచినది ప్రాఁచి దనుకొను;
యాచకకల్పకమనంగ నాతఁడె పుడమిన్. ౫౦

మ. పెనుఝంఝూహతి నావ దీర్ణమయి పో,
బిట్టూర్చుచున్ వార్థిలో
మునుఁగం బోయెడు కన్య 'యాంధ్రసభ' స
మ్మోదింపఁగాఁ బ్రాణర

క్షణముం జేసి యొకింటిదానిగ నొగిం
గావించె 'గృష్ణయ్య' యొ
య్యన ; కృష్ణయ్యకు నాత్తరక్షణగుణం
బాచారధర్మంబ వో ! ౫౧

సీ. 'అభినవతిక్కన' యని పేర్గనిన పెద్ద
తనకు 'దుర్భాశర్మ' ధర్మదోగ్ధ
'సరసకవీంద్రుడన్' బిరుదొందు 'మోచెర్ల
రామకృష్ణయ్య' స్వప్రాణసఖుఁడు
గుణోత్తరుఁడు 'సత్య గోపాలకృష్ణుండు'
గలకాలముం దన కార్యదర్శి
అల్ల కోటాన్వయుండగు శ్రీనివాసరా
వలరారు నిజబహిఃప్రాణమట్లు.
గీ. భారతీమహాదేవి పూజారులమగు
మాదృశులు చుట్ట పక్కముల్ ; మాన్యతముఁడు
బుధవిధేయుఁడైన పులుగుండ్ల వేంకట
కృష్ణయార్యుని దె యదృష్టమన్న. ౫౨

గీ. 'అన్నపూర్ణమ్మ' యతనియిల్లాలు సాధ్వి
'వేంకటేశ' 'సీతమ్మల' ప్రియతనూజ
నిట్టలము పుట్టినింటికి మెట్టినింటి
కసముఁ దెచ్చిన శ్లాఘ్యురా లామె నిజము. ౫౩

కం. పతి శుశ్రూషయు, నభ్యా
గతపూజయు, దైవభక్తి, కరుణార్ద్రమన
స్కతయును బెట్టని సొమ్ములు
మతిమతియగు 'నన్నపూర్ణ'మకు సత్యముగన్. ౫౪

కం. ఆయమ్మకు నాయయ్యకు
నీయిల నేయమ్మగాని యేయయ్యయుఁ గా
నీ యుండరు పోలంగా;
వేయేలా? సాటినత్రి వీరికి వీరే. ౫౫

కం. ప్రవరున కతనిపురంధ్రికి
నవతారము లనఁగవచ్చు నల 'వేంకట కృ
ష్ణ' విబుధవర్యుఁడు, నాతని
యువతీమణి 'యన్నపూర్ణ'యును దలపోయన్. ౫౬

కం. అంకిత మొనర్తు శ్రీమద్
'వేంకట కృష్ణయ'కు నా 'వివేకానందం'
బంకించుత నీయుభయం
బింక మిథోఽలంకరిష్ణు వృత్తి నెసఁగుచున్. ౫౭

శ్రీ పరదేవతాయై.

వివేకానందము

అవతారిక

కం. అలకాయస్థ క్షత్రియ
కులంబునను దత్తనామ గోత్రమునందున్
నెలవలెఁ గడలిని, బాలుఁడు
గలిగెను దశదిశలఁగాయుఁగా వెన్నెలలన్. ౧

మ. తొలి నీ భారతఖండమెల్ల నభియు
క్తుండై ప్రయాణించి వా
గ్బలులన్ భిన్నమతస్థులన్ గెలిచి య
ద్వైతంబు స్థాపించు ధీ
బలుఁ డుర్విం డిగె శంకరుండు భగవ
త్పాదుండు పాశ్చాత్య దే
శ్య లోకాంతంబుల శిక్ష సేయఁగ వివే
కానందనామంబునన్. ౨

కం. వీరేశ్వరాంశభవుఁడై
'వీరేశ్వరుఁడ' య్యె; ముద్దు పేరఁట 'బీలే';
ధారుణి 'నరేన్' 'నరేంద్రుఁడు'
నా రూఢి వహించెఁ జిన్ననాఁ డంకితుఁడై. 3

గీ. బ్రహ్మసాక్షాత్కృతిం బొంది రామకృష్ణ
పరమహంసానుకంప సుప్రతిభుఁ డతఁడు
స్వామియై వివేకానంద నామమొంది
యార్షసంస్కృతి నాఁటె ఖండాంతరముల. ౪

౧. బాల్యము

గీ. భవ్యభస్మానులేప మాపాదముఖము,
జడలమొత్తంబుఁ దల, దోలు నొడలియందుఁ
బూని తిరుగాడు బైరాగి కానఁబడినఁ
బరమశివుఁడంచును నరేంద్రుఁ డెరఁగుచుండు. ౫

గీ. తాత సన్న్యాసి ; జనకుండు ధర్మమూర్తి;
జనని సద్భక్తురాల్ ; భువి సంక్రమింప
కాస్తి పాస్తులు పోలిసిన నాత్మజునకుఁ
దఱచుగా నానువంశిక ధర్మమంటు. ౬

కం. ఇఱువదియైదేండ్లకె తా
విరాగియై యూరినుండి వెలికుఱికిన య
ప్పురమగవంబగు 'దుర్గా
చరణుని' దనతాత గుఱిఁచి సాదుల నడుగున్. ౭

మ. 'నిను సూచించి గ్రహించి తెమ్మనిరి నూ! నీతాతగా'రంచు డా
యు నరేంద్రుం డదినమ్మి బాల్యమున నా యాకంఠికా, కర్ణికా

మణి ముద్రాంకటకాంబరంబులను స
మ్యగ్భక్తిమై నిచ్చు చుం
డును సన్న్యాసులకున్ సతంబుఁ దలి దం
డ్రుల్ చూడఁగా నట్లుగన్. ౮

కం. పరిపక్వయౌవనంబునఁ
బరిత్యజించెఁ దన తాత భార్యాసుతులన్ ;
నెఱదాత తండ్రి ; త్యాగము
నరేంద్రు కులవృత్తియగుట న్యాయంబె కదా ! ౯

గీ. ధ్యానమునఁ జేసి జడగట్టుఁ దల యటంచు
విని నరేంద్రుండు ధ్యానించి పెద్దతడవు
తడవికొని చూచుఁ ; గ్రమ్మఱ ధ్యానమగ్నుఁ
డగును ; వెండియుఁ గనుఁ ; జేయు మగిడి యట్లు. ౧౦

కం. నడినెత్తి కెత్తి కురులను
ముడివైచి, యులంది భస్మమును మేనెల్లన్,
నడుమున ధరించి కావిని
బుడుతఁడగు నరేంద్రుఁ డద్దమునఁ జూచుకొనున్. ౧౧

గీ. జనని భువనేశ్వరీదేవి శైశవమున
రామకథ నుగ్గుఁబాలతో రంగరించి
పోసెనో ! యేమొ ! వినఁజెవిఁ గోసికొనును
వీణవలె నామె పాడెడు వేళలందు. ౧౨

సీ. ఎవరు రామాయణముఁ బఠియించుచున్నఁ
గేలుమోడిచి కూర్చుండి యాలకించు;
హనుమ త్యాగంబునకు, భక్తి కక్కజపడి
లక్ష్యముగఁ బెట్టుకొనియె బాల్యమున నతఁడు. ౧౩

మ. "హనుమంతుండు వసించు కేలరఁటి తోఁ
టం"దంచు నాలించి బా
లనరేంద్రుం డొకనాఁడు వేచి నిసిఁ జా
లాసేపు సంతప్తుఁడై
చను దేరన్ భువనేశ్వరమ్మ యిటు లా
శ్వాసించె; 'నాతండు రా
మునికార్యార్థము పోయియుండు; మరి రే
పో! మాపో! రావచ్చునే!' ౧౪

కం. తన తోడిబాలకులతోఁ
జని తోఁటకుఁ గ్రీడలాడి సాయాహ్నము కాన్
"మన మందఱ మిట ధ్యానం
బొనరింత"మ టంచుఁ గూరుచుండె నతఁ డటన్ ౧౫

సీ. యోగసిద్ధుం డతండు కూర్చున్న తృటినె
నిర్వికల్పసమాధి మునిఁగి పోయెఁ;
గనులు మూయుచుఁ దెఱచుచుఁ గదలుకొనుచు
నట్టిటులు సూచుచుండె నన్యార్భకతతి. ౧౬

మ. సరిగా బారెడుదూరమం దొకమహా
సర్పంబు మందానిలాం
కురపంక్తిం బడగెత్తి మేయఁగని గ
గ్గోలొందుచున్ లేచి బా
లురు పర్వెత్తి యెలుంగు రాల్పడఁగఁ బి
ల్పుల్ పిల్చినం దన్ను, బి
గ్గరఁ జప్పట్లను గొట్టినం గదలఁడుం
గందోయినిన్ విప్పఁడున్. ౧౭

కం. పఱచి చొరంబడెఁ బుట్టను
సరీసృపము రివ్వుమంచు శాబకతతిప
ల్లఱపులకుఁ; బెద్దతడవుకు
నరేంద్రుఁ డీక్షించెఁ దెఱచి నయనయుగంబున్. ౧౮

గీ. అతఁడు వీరేశ్వరశివాంశ మందుఁ బుట్టె;
నాతఁడు నరేంద్రుఁ; డింక భయంబ దేల?
ఎఱుఁగుఁ బామీరహస్యంబు; నెఱుఁగ లేక
పిల్లకాయలు కడిఁది క్షోభిల్లిరెడఁద. ౧౯

గీ. ఉర్వి వీరేశ్వరాంశమై యుదితుఁడైన
వాఁడగుట నానరేంద్రుండు బాల్యమందె
ధ్యాననిష్ఠాగరిష్ఠత్వ మందికొనియె;
సంక్రమింపవె పూర్వవాసనలు జీవి? ౨౦

౨ పాఠశాలా జీవితము

గీ. తారకావళిలోనఁ జంద్రముఁడువోలెఁ
దరుగణంబునఁ జందనతరువువోలె
ముత్తెసరమున నాయకముత్తె మట్లు
క్రాలె నాతండు దరగతిబాలురందు. ౧౧

కం. తనకడకు రమ్మటంచును
దనకడఁ గూర్చుండు మనుచుఁ 'దనకడ' ననుచున్
అనుదినము దోఁడిబాలకు
లు నరేంద్రుం బిలుతు రతని లోకోత్తరతన్. ౧౨

ఆ. వె. ఆనరేంద్రచంద్రుఁ డరుదెంచని దినం బ
మాస యంట; పూర్ణిమాదినంబ
వచ్చినట్టినాఁడు పాఠశాలాకలా
ద్థులకు; వానినిండుఁ బలుకనేల? ౧౩

కం. తనదగు కరరేఖావళిఁ
గనంబఱచి తోడిబాలకశ్రేణికిఁ దె
ల్పును "నేను సన్న్యసించెద"
నని సాముద్రికుఁడు నొడివె నని హర్షమునన్. ౧౪

కం. ఒకకాల్ క్రీడాస్థలమున
నొకకాల్ బడియుండు వాని; కొకనాఁడును బు
స్తకమంటు పాపమునఁబోఁ
డొకటవ వాఁడుగఁ బరీక్ష నుత్తీర్ణుఁడగున్. ౧౫

మ. తన బోధించెడి పాఠముల్ విన కెదో
ధ్యానంబునన్ మగ్నుఁడై
న నరేంద్రుంగని యొజ్జ కోపితమతిం
దండింపఁ బ్రశ్నింప, వెం
టనె తూచా లును దప్ప కాత్మగురు నో
టన్ వచ్చె నేవాక్యముల్
మును వానిన్ సరిఁబల్కె దేశికుఁడు లో
లో నక్కజం బందఁగన్. ౨౩

గీ. దిప్పకాయలలో రణదిప్పకాయ
ప్రాజ్ఞమండలమునయందుఁ బ్రాజ్ఞతముఁడు
అయి నరేంద్రుండు బాల్యంబునందు నా న
రేంద్రుఁడగు కృష్ణునింబోలి యిల వెలింగె. ౨౪

కం. మొదలం దరగతి పెద్దై,
పిదపం బడి పెద్దయగుచు, వెనుకఁ గ్రమముగాఁ
బెదపెద్దలలోఁ బెద్దయి
యెదిగెను వామనుని భాతి నెల్లయుఁ దానై. ౨౫

మ. తమ జీతంబులు గట్టలేక, యొక పా
త్రంబేఁ గొనంజాల కం
గమునం దాలిచి చింకిపాఁతల స్వక
ష్యాబాలురం గూడి మా

డి మెలంగం గొందుకాడు. పిల్లలకు హ్రా
ప్రింగూర్చు నాయూంయి లో
పములం దీటిచి చేసి నేస్తమును సొ
భ్రాత్రంబుఁ బాటించుచున్. ౨౯

గీ. "జాతిమతభేదములు లేవు; జాతి యొకటె;
స్పృశ్యతాస్పృశ్యతలు లేవు; స్పృశ్యు లెల్ల"
రన్న యద్వైతసిద్ధాంత మా నరేంద్రుఁ
డింట వాదించుఁ బెద్దలు గంటగింప. ౩౦

కం. అనయము సీతారాములఁ
దనగదిఁగుడ్యమున వ్రేల్చి తత్పరమతి న
ర్చనలను మున్ప్రొద్దు లోన
ర్చును; భజనలుసేయు నతఁడు ప్రోజ్జ్వలభక్తిన్. ౩౧

మ. తలుపుల్ మూసి ప్రశాంతమానసమునన్
ధ్యానించు చాదివ్యమూ
ర్తుల మ్రోలం దగఁ గూరుచున్నతనికై
దుఃఖించుచుం దల్లిదం
డ్రులు గాలించిరి పట్నమెల్లఁ; దుదిఁగ
న్గొంజాలిరింట్లో గదిన్
దలుపుం గ్రుద్ది కడుంగడున్నఱచి దీ
ర్ఘద్వారులై యొట్టులో! ౩౨

ఆ.వె. "పాలుగాఱు ముద్దుబాలకుం డితఁడేమి?
ఇట్టి ధ్యానసిద్ధి యేమి? తలఁప
భువి జనించెనో? తపోభ్రష్టుఁ డెవఁడేని"
యనుచు సంశయాళు లయిరి వారు. ౩౩

కం. అందంబునఁ జందంబున
నందక వాఙ్మనసముల కుదాహరణంబై
మందికి, నాతఁడు శైశవ
మందును సడిసన్న యశము నంది వెలింగెన్. ౩౪

కం. ఒకనాఁడు క్రీస్తుమత బో
ధకుఁ డొకచో నొక్కరుండు తత్రత్యుల క
జ్ఞ కులంబునకుం గఱపుచు
స్వకీయమతధర్మనిష్ఠ వైశిష్ట్యంబున్. ౩౫

కం. "శ్రీకృష్ణుఁడు దేవుండే?
పోకిరియై చెఱచెఁ బెక్కుపాలఁతుకల; నసం
ఖ్యాకము లొనర్చెఁ జౌర్యము;
లేకరణినిఁ బూజ్యుఁ డాతఁ? డీరలె చెప్పుఁడీ! ౩౬

కం. పరులొనరించినఁ బాపము;
హరి యొనరింపంగఁ బుణ్యమగునే? దీనిం
బరికించి యేమొ? యని ర
క్కఱ 'మహతాం నాస్తి పాతక''మ్మని విబుధుల్. ౩౭

గీ. నాను డిలఁ గద్దు " రామాయణమ్ము రంకు;
భారతము బొంకు; వేయేల భాగవతము
బండుబూ"తంచు నీ గ్రంథవార మెల్ల
మీరు ప్రామాణికముగ నమ్మెదరు గాదె? ౩౮

ఆ. వె. రుబ్బురాయి శంకరుఁడు ; పంగనామంబుఁ
బెట్ట దాని కగును విష్ణుమూర్తి ;
ఆంజనేయుఁ డయ్యె నంటింపఁగాఁ దోఁక ;
దొండమిడ వినాయకుండు నయ్యె. ౩౯

కం. కృతదురిత ఫలంబులు క్షితి
శతజన్మము లనుభవింత్రు జనులని హిందూ
మతమును : మా క్రీస్తుప్రభు
వు తగన్ క్షమియించి యిచ్చుఁ బోఁ మోక్షంబున్. ౪౦

కం. అనుచున్ హైందవదేవత
లను వారి పురాణగాథలను దెగడుచు ని
ట్లనె " నేమిసేయు విగ్రహ
ము నాదు దండమున లెస్స పూజింపంగన్. "? ౪౧

మ. అనుచుం బామరలోకపండితుఁడు గ్రై
స్తాచార్యుఁ డాడంగఁ ద
జ్జనముల్ నమ్మక నమ్ముచున్ నగుచుఁ ద
త్సంబద్ధ హాస్యోక్తులన్

వినుచుండంగ నరేంద్రుఁ డాఁగి యెటకో
విచ్చేయు చాలించి జ
ల్పన లాపాదశిరంబుగాఁ ప్రబల కో
పజ్వాలలం గ్రాఁగుచున్ ౪౨

కం. “ మీదేవుఁ డైన క్రీస్తును
నా దండముచేతఁ బూజనముసేయు ” మటం
చాదేశించును మాకన
మీఁదికిఁ గ్రిందికినిఁ జూచి మెరమెరతోడన్ ౪౩

కం. “ మరణానంతర మీదృశు
నరకంబునఁ గట్టిత్రోయు నా దేవుఁ ” డనెన్
దొర ; “ఱంపకోఁతవట్టును
బరపరమని యముఁడు నిన్నుఁబెట్టి ” యని మరిన్ ౪౪

గీ. ఆర్షమైన సనాతనంబైన ధర్మ
తత్త్వమెఱుఁగంగఁ బ్రకృతిశాస్త్రములు దగవు ;
దల్లక్రిందులుగాఁ గృచ్ఛ్రతపము సేసి
యేనిఁ బశ్చిమబుద్ధుల కెఱుఁగరాదు.” ౪౫

గీ. అనిన యుక్తిశోభయు నరేంద్రుఁ గని యలరుచు
సభ్యులందఱు చప్పట్లు చఱచి నగిరి
మొగము వెలవెలఁబాఱ నా బోధకుండు
నిలువఁజాలక చనె నెత్తి దులుపుకొనుచు. ౪౬

3. కళాశాలా జీవితము

గీ. శైశవముతోడ నా పాఠశాల వదలి
జవ్వనముతో మహాకళాశాలఁ జొచ్చె
వ్యాసవక్తృత్వ చర్చాసభల నతండె
యంటవేసిన చేయియై యలరె నందు. ౪౭

శా. వ్యాయామం బొనరించి మల్లురకుఁ మా
ర్తాండుం డనం బెక్కు ప
ర్యాయంబుల్ గొనె మల్లయుద్ధముల శ్లా
ఘ్యంబైన కానుకల్ ; కుశా
గ్రీయప్రజ్ఞయుఁ గాత్రపుష్టియును నే
కీభూతమై కూరుచున్
శ్రేయోరాశి; నదే నరేంద్రునికిఁ దె
చ్చెం బో ! నరేంద్రత్వమున్. ౪౮

సీ. బాహాస్ఫాళించెనా ! ప్రతిమల్లుఁడు పఠించు
స్ఫూర్జథుభ్రాంతి నర్జునుని పేళ్లు
గానంబుఁ బాడెనా ! గండుఁగోయిలశంకఁ
'గో' యని బాలకుల్ కూయుచుంద్రు
పాకంబొనర్చెనా ! పాచకాగ్రేసరుల్
నల భీమసేనుల నాల్కలూరు
వాదించెనా ! తర్కవాక్చణుల్ కాణాద
గౌతములేని మూంకత వహింత్రు

గీ. మూఢవిశ్వాసములకు దంభోళి యతఁడు
భయతమస్కాండమునకు భాస్వంతుఁ డతఁడు
సత్త్వసాహసములకుఁ గేసరి యతండు
గలఁడె ? యట్టిఁడు గండరగండఁ డొకఁడు ? ౪౯

కం. చదువుల సరస్వతి, యపర
మదనుఁడు, దేశాభిమాని, మహనీయగుణా
స్పదుఁడు, బలదర్పసింహము,
వెదకినఁ గనరాదు వెలితి వీస మతనిలోన. ౫౦

గీ. ఆకళాశాలప్రాచార్యుఁ డానరేంద్రు
సర్వతోముఖవిజ్ఞానచణతఁ గాంచి
తన్నుఁ దనతోడి విబుధబృందమ్ముఁ దలఁచు
దివిటికడ వెల్వెలంబాఱు దీపములుగ. ౫౧

గీ. యౌవనారంభమందు సూనాయుధుండు
పొంచి యువకుల డెందముల్ చించువాఁడు
ఆనరేంద్రుని హృదయంబుఁ బూని యేనిఁ
దాఁకలేఁడయ్యె నుగ్రావతార మనియొ ? ౫౨

ఆ.వె. విరులపొదల వైపుఁ బరికింప సహచరుల్
వానిదృష్టి మఠము వైపు మరలె;
ధనచయార్జనమునఁ దమకింప వారు త
పోధనార్థ మతఁడు పోవనుండె. ౫౩

గీ. తాల్చి యాంగ్లేయవేషమ్ముఁ దారుచుండ
వా,రతఁడు గోరెఁ గాషాయవస్త్రములను
"ఊరియందఱిదొక త్రోవ ; యులిపికట్టె
దొక్కత్రోవ" వని వా రెక్కసక్కె మాడ. ౪౧

కం. " నలసారము సంసారము
ఖిలదుఃఖానహము ; భయనికేతన ; మతిచం
చలము ; పరాధీనం ; బిం
దుల జీవనమేల నమ్ముదురు తత్త్వజ్ఞుల్. "

గీ. " మౌనినాథ ! కుటుంబజంబాలపటల
మగ్న మాదృశగృహమేధి మండలంబు
నుద్ధరింపంగ నౌషధ మొండు గలదె ?
యుష్మదంఘ్రిరజో లేశ మొండుదక్క. "

గీ. అని గృహస్థాశ్రమమ్ము దూషణ మొనర్చ
నయ్యయి పురాణసూక్తుల నాలకించి
" అకట ! ఆబ్రహ్మమశక ముత్సుకము లోక
మీ గృహస్థతకై " యంచు నేవగించు. ౪౪

సీ. దర్పకాంతకుఁడయ్యు దారుకావనపురం
ధ్రుల వెంటనంటి శర్వుండు చెఱచెఁ
దనుఁదాఁకు పాపసంతతి నిల్వానం గాల్చ
ననలుండు మునికాంతలను గ్రహించె

మొగి మూఁడుకాళ్ళల ముసలియయ్యెను సుర
జ్యేష్ఠుండు దనకూఁతు చెట్టవట్టె
శతముఖుండయ్యెను గ్రతుభుగీశ్వరుఁడయ్యె
శక్రుండు రంభాది సతులఁ గూడె.

గీ. ఒకరిఁగా ; దిద్దరినిఁగాద ; వికవిక నగ
నలుగురుఁ బదాఱువేవురు చెలులఁ గలఁచె
గృష్ణుఁ డవతారపురుషుఁడై యిస్సి ! యనుచు
నా నరేంద్రుఁ డసహ్యించె నాత్మ వారి. ౫౮

ఉ. కన్నియ గోరు రూపముఁ, ద
గం జనయిత్రి వరించు భాగ్య సం
పన్నత; తండ్రి యిష్టపడు
మాన్యచరిత్రము, బంధులెన్ను వి
ద్యోన్నతియుం, గులీనతయు
నొప్పు నరేంద్రుని కీయఁగన్నె సం
పన్నులు “ నేము నే ” యనుచు
వచ్చిరి యాతని తండ్రిపొద్దకున్. ౫౯

మ. “ పదివేయాఱులు గట్నమిత్తు ” మనుచున్
“స్వర్ణాభిషేకంబు స
ల్పెద ” మంచుం “ బరదేశవిద్యలకు ను
ద్వేలంబుగా శుల్క మి

"చ్ఛేద" మం చొండొరులం గదుం గడచుచున్
శ్రీమంతులౌ గేస్తు లౌ
దుదు రాబాలుని తండ్రికో సుతల
నీటుల్ గోటులం జెల్లుచున్. ౫౮

కం. జననీజనకులు తగు యువ
తినిఁ బెండిలి సేయఁగా మదిం దలఁచిరి; త
త్తనయుండు ముక్తియువతిని
మనంబున వరించియున్న మాటెఱుఁగ రయో ! ౫౯

మ. తలిదండ్రుల్ స్వపరాఙ్ముఖత్వము వినం
దద్దన్ వగం గూలి పోఁ
గలరంచున్ వచియింప కవ్వీధిఁ "గళా
కార్తార్థ్య మార్జించి యు
వ్వలఁ బాణౌకరణంబుఁ జేసికొనఁగా
వాంఛింతు ; నీపై నిఁకన్
బలవంతం బొనరింపఁబోకుఁ డనుచుం
బ్రార్థించు "బీలే" కడున్. ౬౦

౪ గవేషణ

కం. "భగవత్సాక్షాత్కారమె
యగుఁ బరలక్ష్యం; బిఁకం గృహస్థాశ్రమ మం
దు గజేంద్రుఁడు మకరమునకుఁ
బగిదిని జీవుండు చిక్కువడ నేల యిసీ!" ౬౧

కం. పురుషార్థంబులఁ గడపటి
దరయఁగ సన్న్యాససాధ్య; మ ట్లౌటఁ గృహస్థుఁడై
తరువాత సన్న్యసించుట
బురదం దిగి కాలుకడుగు పోలికి గాదే! ౬౭

చ. తెలిసియు లెస్స లాఁతి కుప
దేశ మొనర్పఁగఁజాలి స్వీయబో
ధలఁ జరియింపఁజాలఁడు గ
దా! శకునంబులఁ జెప్పు బల్లియే
తెలియక చేటుపాటుఁ, గుడి
తింబడినట్టులు జీవి యక్కటా!
కలుషమహాబ్ధియందు మును
కల్ వయిచుఁ సతముఁ గృహస్థుఁడై.

గీ, క్షితి స్వర్గమ్యస్థలంబు ప్రాగ్దిక్కుగాఁగఁ
బశ్చిమాశకుఁ బయనించు వాని పగిది
లక్ష్యమగు మోక్ష మొందఁజాలఁడు గృహస్థు;
ప్రాప్యమగు నది సన్న్యాసపథము తోన. ౬౮

కం. ఈ వెట్టిచదువు లేటికి?
జీవితలక్ష్యమగు మోక్షసిద్ధికిఁ నై నేఁ
గావింతు యత్నమును; గురు
దేవుని శోధించుకొని సుధీరత్నంబుఁ." ౬౯

కం. అని నిశ్చయించి బడికిం
జనకయు, నొకవేళఁ జన్న శ్రద్ధాళువుగా
వినకయు మతి మాలినగతిఁ
గనంబడుచునుండెఁ గొంతకాలము దాఁకన్. ౬౬

సీ. తలదాల్చి జడలమొత్తము గాత్రమున భూతి
మెత్తి వర్తిల్లెడు నేటి జటుల
నుజువుగా మెయి ద్వాదశోర్ధ్వపుండ్రంబులఁ
దీర్చి దిద్దిన సద్వ్రతి వ్రజంబు
మొగినిఁ గూర్మమయూరముఖ్యాసనములచే
హఠయోగనిష్ణాతులైన మునులఁ
దలక్రిందుగాఁ గృచ్ఛ్రతప మాచరించుచు
నణిమాదిసిద్ధిఁ గన్నట్టి యతుల
గీ. బత్తి దర్శించుకొని వారివారి నాతఁ
డాత్రపాటునఁ బ్రశ్నించు నవిరతంబు
"బ్రహ్మసాక్షాత్కృతిని మీరు వడసినారె?"
యనుచు విని తత్సమాధానమును ముడుంగు. ౬౭

ఆ.వె. భువి మహర్షి యన్న పొగడికగన్న దే
వేంద్రనాథుఁగాంచి యిట్టు లడిగె
"స్వామి! తమకుఁ గానవచ్చెనే? భగవంతుఁ"?
డనుడు మాఱుపలుకఁడయ్యె నతఁడు. ౬౮

మ. కనుఁ గ్రైస్తాలయముల్; మసీదుల నమా
జ్గవించుఁ; జొత్తెంచుఁ బ్రా
ర్థనకై బ్రహ్మసమాజ మందిరములన్
రాత్రిందివం బిట్లు తి
ర్గినఁ బెక్కేండ్లు నరేంద్రు మానసము సం
తృప్తంబు గాదయ్యె దే
వుని సాక్షాత్కృతి నాఁడునాఁటికి నభః
పుష్పంబుగాఁ దేలుటన్. ౧౯

మ. భగవద్దర్శనముం బొనర్ప మదిఁ దీ
వ్రంబయ్యె సంకల్ప "మె
వ్వాగ దర్శింతును? జూచినార మనుచున్
వాక్రువ్వ రెవ్వారు; శా
స్త్రగణం బాతని దివ్యరూపము నవి
శ్రాంతంబుఁ గీర్తించు చుం
డు; గురుం డెవ్వఁడు దివ్యదృష్టి నిడి "క
న్గొ"మ్మంచుఁ జూపించునో? ౨౦

కం. చనుఁ బవలు, రేయి, వారము
లును, బక్షంబులు, నల నెలలును, నిటులే యేం
డ్లును బూండ్లు; జీవు సేయును
ఘనగంగాయాత్ర; నేను గడచన నైతిన్. ౨౧

ఆ.వె. చక్రవాళరేఖ చందాన వెనువెన్క
కరుగుచుండు నతఁడుఁ దరియుకొలఁదిఁ
బట్టియిచ్చునట్టి పరమకృపాళుండు
దొరకు నాకెవండు ధరణియందు ?'' ౨౨

కం. అనుచున్ క్షణక్షణంబును
మనమున దర్శనముకొఱకు మ్రగ్గుచు నన్నం
బును పానీయంబును గై
కొనకయును దదేకచింతఁ గుములుచు నున్నన్. ౨౩

గీ. తనదు బాంధవుఁడగు "రామదత్తుఁ" డతని
చిత్తవృత్తిని గ్రహియించి చెప్పె నిటులు
ఏఁగుము ! నరేంద్ర ! యలదక్షిణేశ్వరమున
రామకృష్ణాఖ్యుఁ డొక మహాద్రష్ట గ్రాలు. ౨౪

కం. చదువకయ సంగ్రహించెను
జదువుల సారంబు నెల్ల; సాగరమును ని
ర్మథియింపక సుధఁగొన్నటు
లదనీయచరిత్ర మద్భుతావహము సుమీ ! ౨౫

కం. సమలోష్టకాంచనుం డా
యమి; పసిఁడినిఁ బాఱవేయు నావల; కూహిం
పుము ! తజ్జితేంద్రియత్వము
స్వమానినిని 'జనని !' యంచు సంబోధించున్. ౨౬

ఆ.వె. మఱుగుదొడ్లు నూడ్చు మాలమాదిగల యు
చ్ఛిష్ట మెంచె యజ్ఞశేష మంచు
విప్రవంశ్యుఁడయ్యు; భేదభావం బిట్లు
పొలియఁ జేసి బ్రహ్మభూయ మొందె. ౨౭

మ. అల 'తోతాపురి పేరి' దివ్యయతి శి
ష్యత్వంబునం జిత్తవృ
త్తి లయంబొందఁగ నిర్వికల్పకసమా
ధిం బొంది బ్రహ్మిష్ఠుఁడై
కలకాలంబును గాళికామహిత ప
త్కంజద్విరేఫంబునై
యలరారుం జుమి రామకృష్ణుఁడు పురా
ణ ర్షీంద్రదేశీయుఁడై. ౨౮

కం. గురులకు గురులనఁదగు పె
క్కురు తచ్ఛిష్యు లఁట; దేనిఁగూర్చి యెఱిఁగినన్
ఎఱుఁగంబడు సర్వం బా
పరతత్త్వము గోచరించె వానికిఁ కేలా? ౨౯

కం. పడుకొన్నఁ గూరుచున్నను
నడచుచునున్నను నతండు నమ్ము! సమాధి
స్థుఁడుగానె తోఁచు మనలకుఁ;
బుధమిది నీనాఁడు లేర మాదృశయోగుల్. ౩౦

ఆ.వె. అతనిఁ 'బరమహంస' యంద్రు; కుటిచకుం
డని, బహూదకుండు, హంస, పరమ
హంస, లనియుఁగలరు యతులుత్తరోత్తరో
త్తములటంచు విబుధతతి వచించు. ౮౧

కం. స్వయముగఁ దీర్ణుండగు వాఁ
డయి పరులఁ దరింపఁజేయు సర్వుం; డేలా
హాయిరాణి? యెండమావుల
కయి పర్వెత్తుచుఁ దటాక మదిగోఁ; గనుమా!" ౮౨

కం. వినినంతనె యప్పలుకులు
మనోవ్యథాభార మెల్ల మటుమాయంబ
య్యెను; దేలికయ్యెను నరేం
ద్రునికి; భవిష్యంపు నీడ దోఁచదె? దోలుతన్. ౮౩

కం. "మును రామకృష్ణుఁగూటిచి
వినియుంటినిఁగాని యింత వింతగ వినసై
తిని; నతనిపేరు వినినని
మనః ప్రసన్నత్వమొదవె మాయురె?"యనుచున్. ౮౪

గీ. అనరేంద్రుడు దద్దర్శనాభిలాష
నిలువెడలుచుండ మ్రోఁగె దేవళముగంట;
ముంగటను నిండుకుండతో ముత్తయిదువ
యెదురుగావచ్చెఁ; గాంచెనో యిద్ది లేదొ? ౮౫

౫. రామకృష్ణ సందర్శనము

గీ. ఆశ్రమద్వారమందున్న యులరుఁజెట్టు
లర్ఘ్యపాద్యంబు లొసఁగ; విహంగవితతి
స్వాగతంబు సమర్పించె నానరేంద్రు
నకు ముదంబయ్యె నాపూజనంబుఁ గాంచ. ౧౬

మ. చని వీక్షించెను జీర్ణపర్ణకుటి వృ
క్షచ్ఛాయఁ గూర్చున్న వా
నిని, సంతన్ముఖుఁడయ్యె వేనికొఱకో
నిష్టస్పృచిత్తంబుతో
డ పరీక్షించుచున్న వాఁడనుచుఁద
ట్టంజేయు వానిన్, మహ
ర్షినిఁ, బూతాత్ముని రామకృష్ణుని, జగ
చ్ఛ్రేయోభిలాషిం దగన్. ౧౭

గీ. తప్పిపోయియుఁ గాననాంతరమునందుఁ
దన్ను వెదకుచు వచ్చు వత్సమును గాంచు
ధేను వన రామకృష్ణుండు శ్రీనరేంద్రుఁ
దన సమీపాగతునిఁ గాంచి కొనె ముదంబు. ౧౮

గీ. ఆ నరేంద్రుని మొక్కొక్కయడుగు దఱియ
నెక్కు నొక్కొక్కకళ రామకృష్ణు మోము
నట్లు కళలెక్కుకొలఁది నత్యాయుతమగు
నా నరేంద్రుని హృత్తమం బడఁగఁదొడఁగె. ౧౯

గీ. తఱిసి సాష్టాంగ మెరఁగి తత్పాదపద్మ
ములను గన్దోయి కద్ద, సమ్మోదపడుచుఁ
బరమహంస స్పృశించి తచ్ఛిరము లేపి
బాష్పగద్గదకంఠుఁడై పలికె నిట్లు. ౯౦

గీ. "ఎంతకాలాన కిచ్చటి కేఁగుదెంచి?
తింత నైర్ఘృణ్య మేల వహించితోయి!
నీదు సందర్శనమునకై నీవెఱుఁగవు
వాచియున్నవి నాకనుల్ వాస్తవముగ." ౯౧

కం. అని తనదు ప్రాఁతచుట్టం
బనఁగా శ్రీరామకృష్ణుఁ డాడుచు వానిం
గొనిపోయి పర్ణశాలకుఁ
దినిపించెను గొన్ని మధురదివ్యఫలంబుల్. ౯౨

కం. నిలఁబడి బద్ధాంజలియై
పలికెం దగఁ బరమహంస "పరశివుఁడవు; చిం
తిల దీనోద్ధరణార్థం
బిలపై జన్మించినాఁడ వేలా పెక్కుల్?" ౯౩

మ. అనుచుం వాని శరీరమంటుచును గా
ఢాశ్లేషముం జేయు చా
తని నెమ్మోమున మోముఁ గ్రుచ్చుచు విరు
ద్ధంబైన తత్త్రిక్రియల్

కని యున్మత్తుఁడో? యంచు నెంచు; ముఖరే
ఖల్ గాంచి బ్రహ్మజ్ఞుఁడో?
యని శంకించు; నరేంద్రుఁ డయ్యె విచికి
త్సాయత్తచిత్తుం డిటుల్. ౩౪

కం. బాలోన్మత్తపిశాచులఁ
బోలెం గాన్పించు జ్ఞాని; బుధవరు లెఱుఁగం
జాలుదురు దద్విభేదముఁ
బాలను మజ్జిగను దెలియు వడువునఁ బుడమిన్. ౩౫

గీ. అంత శాంతిల్లఁ బారవశ్యంబు రామ
కృష్ణుఁ డాఁదటఁ గోర నరేంద్రుఁ డచట
నమృతమేఘంబువర్షించు నవ్విధమున
నామసంకీర్తనంబు నొనర్పఁ దొడఁగె. ౩౬

కం.* "మనసా! స్వదేశమునకుం
జనుమా! పరదేశమైన సంసారమునం
దనయముఁ బరిభ్రమింతువు
మునుఁగుచుఁ దేలుచును దుఃఖముల నహరహమున్" ౩౭

ఆ. వె. ఇట్లుపాడ, రామకృష్ణుని చిత్తంబు
పోయెనో స్వదేశమున? కతండు
గానవో ? యోగనిద్రఁ; గూర్చున్నవాఁ డట్లె
కదలకుండనుండెఁ గనులు మూసి. ౩౮

* "మన్ చలో నిజనికేతనె,
సంసార విదేశె విదేశిర్ వేషె భ్రమకేనో అకారణె."

గీ. ఎంతకాలంబు పాడెనో యెఱుఁగఁడాన
రేంద్రు; డా రామకృష్ణుండు నెఱుఁగకుండె
నెంతతడ వాసమాధిలో నిట్టులుండెఁ;
జాలతడవున కిర్వురున్ మేలుకొనిరి. ౯౯

కం. పరులనువలెఁ బ్రశ్నించెను
నరేంద్రుఁ డాతని "మహాత్మ! నాకుం జెప్పుఁడా!
దరిసించితిరే మీరలు
పరాత్పరు?" నటన్న లెస్స వదనము విఱిచెయన్. ౧౦౦

కం. "అదిగో నోయీ! కానం
బడు భగవంతుండు నాల్గు పలఁకుల; నినుఁజూ
చెడురీతిఁ జూతు; నీఁక వే
పడుఁగుల విస్పష్టముగను మరియుం జూతున్. ౧౦౧

ఆ. వె. చూడఁగలవు నన్నుఁ జూచిన ట్లీవు; నా
తోడఁబోలె మాటలాడఁగలవు;
పడుగుపేకలుగను వ్యాపించె భగవానుఁ;
డేల కానరాక మూల డాఁగు? ౧౧౨

కం. రవికోటిభాసమానుం
డవలోక్యుఁడు గాక యుండునా? నాతండ్రీ!
అవలంబించు నె మూఁకత?
ప్రవచింపక తా సహస్రవదనుం డయ్యున్. ౧౦౩

కం. నరమాత్రుఁడైన ఱేనిం
దరిసింపంగా, గడింపఁ దదనుగ్రహ మి
ద్దర దుశ్శకంబు ; సులభమె ?
కరణాగోచరునిఁ గాంచఁగా భగవంతున్ ? ౧౦౪

గీ. ఉదధి మథియింప నుబికెఁ బీయూషఘటము ;
జ్వలన మావిర్భవించుఁ గాష్ఠముఁ గలంప;
బహుల తపఃక్లేశములఁగాని భవ్యమైన
బ్రహ్మసాక్షాత్కృతిం బొందరాదు సుమ్ము ! ౧౦౫

ఆ. మబ్బువాయఁ జంద్రమండల మట్టులు,
ముసుఁగుఁదీయఁ బసిఁడిబొమ్మ యట్లుఁ,
బాయఁజేయఁ దనదు ప్రతిబంధకతమంబు
రవిసహస్రకాంతిఁ గ్రాలు నతఁడు. ౧౦౬

గీ. తల్లికై చంటిబిడ్డచందమునఁ, బ్రియుని
ప్రాప్తికయి చూచు ప్రోషితపతిక పగిది,
దేవతాదర్శనమునకై తీండ్రమైన
తహతహవహింప నతఁడు ప్రత్యక్షుఁడగును. ౧౦౭

కం. తనపొక్కిటి కస్తురివల
పును దెలియక నలుఁగడలకుఁ బొరిఁ బఱచు మృగం
బన జనుఁడు లోనివానినిఁ
గనఁజాలక లోకమెల్లఁ గట్టా ! తిరుగున్. ” ౧౦౮

కం. అనవుడు నరేంద్రుఁ డిట్లను
కొనె ; "దేవునిఁ గంటినన్న కోవిదుఁ గనుఁగొం
టిని నైదంప్రాథమ్యము
గ నేఁడు ; నాపంట పండుఁ గాఁబోలు నికన్. ౧౦౯

కం. భగవద్గానము వినఁగనె
యగు మాతృస్వరము విన్న యర్భకునివలెం;
దగులున్ సమాధిని ప
న్నగపడు నిర్నిద్రుఁడుగ నె యాలోకింపన్. ౧౧౦

మ. తొలిచేఁతల్ పలుకుల్ మదిన్ నెసఁగుగాఁ
దోఁపించెఁ గానీ సము
జ్జ్వలతన్నేత్రయుగంబు వెల్వడెడి తే
జోరేఖ లేమందు ? శృం
ఖలలై నన్నుఁ గడింది గట్టివయిచెన్ ;
గ్రమంబు లవ్వాని సూ
క్తులు గాఢానుభవప్రకాశకము లెం
దుం జూడఁబో ! యీదృశుల్. ౧౧౧

కం. వెలి కుబ్బుచుండెనో లో
పలఁగల తచ్ఛుద్ధసత్త్వభాపుంజ మనన్
బలితుండై యాపదశిఖ
మలోకసామాన్యమగు మహత్త్వమునఁ దగెన్. ౧౧౨

ఆ.వె. పరుసవేది సోఁకు నడసిన యినుము బం
గారమయినపగిది ధీరవర్యు
రామకృష్ణుస్పర్శఁ బ్రాపించి క్రొత్త తే
జమున వెలుఁగుచున్న సరణి నుంటి. ౧౧౩

సీ. భవనకోణస్థముగు తేనెపట్టుఁ గనక
కాని కానలఁబడినట్లు కానఁబోక
ప్రక్కనేయున్న బ్రహ్మిష్ఠుఁ వ్యర్థముగను
దేశదేశంబులం జెడఁదిరిగికొంటి." ౧౧౪

కం. అని తాఁ దరించినట్లే
యనుకొని "ప్రొద్దయ్యె నేఁటి ; కానతిఁగొని నేఁ
జని మగిడివత్తు" ననుకొని
పునరాగమమునకు శపథము నొనర్చి చనెన్. ౧౧౫

సీ. పంపెనే కాని "క్రమ్మఱ వచ్చునా ? న
రేంద్రుఁ డని రామకృష్ణుండు, నెపుడు మరల
నాశ్రమంబున కేగుదు ?" నని నరేంద్రుఁ
డును విటీవిటులట్లు కొట్టుకొని రెపఁద. ౧౧౬

సీ. పయనమగు; నేదొ యడ్డంకివచ్చి యాఁగు
సగము దవ్వేఁగి వెనుకకు జను నతండు;
తొందరించినకొలఁదియు దూరదూర
మరుగు వాంఛితమైన లక్ష్యంపుసిద్ధి. ౧౧౭

కం. మఱల నొకానొక దినమున
నరేంద్రుఁడా పూజ్య దర్శనముసేసి యద
శ్చరణాంబురుహద్వయమున
కెరఁగఁగ నాతాఁకుకతన నేమి వచింతున్? ౧౧౮

మ. భ్రమియింపందొడఁగెం జరాచరపదా
ర్థంబుల్, కుటీరంబు నం
దుముహూర్తంబున; నాశ్రమీయతరుసం
దోహం బొగి న్నూర్ధ్వమూ
లమథశ్శాఖముగా గనంబడెఁ; గరా
ళంబైన వాత్యన్ స్వదే
హము గారాకస మింటిపై సుడియుచు
న్నట్లయ్యెఁ జిత్రంబుగన్. ౧౧౯

కం. క్రమముగ నీయావద్వి
శ్వమునుం దానును లయంబుఁ బ్రాపించు విధం
బు మదిం దోఁప నరేంద్రుం
డమాంతముగ నఱచె. గడు భయంబున నిట్టుల్. ౧౨౦

ఆ.వె. "నన్ను మీ రేమిచేయుచున్నారు స్వామి!
ఇల్లువాఁకిలి గలదు నా; కింటియొద్దఁ
దల్లిదండ్రులు గలరు; భ్రాతలును గలరు;
బ్రదుకనీయుండు పదియేండ్లపాటు నన్ను." ౧౨౧

కం. అని విహ్వలగాత్రుండయి
మనంబు ఘూర్ణిల్ల, నోటిమాటలు దడఁబా
టును బొంద, మోడ్చి కన్దో
యిని గలియఁగఁ దెలివిమఱపులిటు బిట్టుఱచెన్. ౧౨౨

కం. శిరమునఁ గరతలమిడ నం
త రామకృష్ణుండు స్వస్థతంగానె నతఁ; డ
త్తఱినిం దుపా నడంగిన
తెఱఁగున దారుణపరిస్థితి ప్రశాంతిల్లెన్. ౧౨౩

కం. నివ్వెఱచు నరేంద్రుఁడెన్నను
సవిస్తరముగా నెఱుంగఁజాలుఁడు వారా
యివి శేషము; లిచ్యాది చా
లు వత్స! నేఁటి కని దయ విలోకించెఁ దగన్. ౧౨౪

కం. మఱియొక్క-దినమునం దా
నరేంద్రు నోడలంటు నాక్షణమున నె బాహ్యా
స్మరణంబుదొలఁగి యాతఁడు
తురీయదశ నందికొన్న శోభఁ గనఁబడెన్. ౧౨౫

ఆ.వె. ఆనరేంద్రు డిట్టు లాయూయి యనుభూతు
లందు "ఇంద్రజాలమా? యథార్థ
మా? యిదెల్ల" నంచు మనసునఁ జింతించు
నమ్ముచుండు; మరల నమ్మకుండు. ౧౨౬

కం. "ఇదమిత్థం" బని వానికిఁ
దదీయమగు తత్త్వ మవగతము గాదయ్యెన్
మది బలవంత మొనర్చను
ఒడింబడిగఁ దన్ను శిష్యభావము నొందన్. ౧౨౭

కం. అలరామకృష్ణుఁ డొకపరి
నలరంగఁ దపస్సమాధి నగపడె సప్త
ర్షులలో నొకరుఁడు వసుధా
తలంబున నరేంద్రుఁడై వతారించి నటుల్. ౧౨౮

కం. మరియొక్క దివసమున గో
చరించెను నరేంద్రు భావిచరితం బెల్లం
గరబదరసమానంబుగ
నిరంతరధ్యానయోగనిష్ఠం జెలఁగన్. ౧౨౯

కం. విడువంజాలక విడుచును
వెడలంగాఁజాల కెట్లొ! వెడలుచునుండున్
ముడివడఁగఁ బ్రీతి భక్తుల
నెడందలుగడు, గురు శిష్యు లేకమయి రటుల్. ౧౩౦

మ. తనకుం దెల్పిన నాఁటి కెవ్విధముచే
తం గాని రాకుండెనే
ని నరేంద్రుం డలరామకృష్ణుఁడు విష
ణ్ణభూతచిత్తంబుతోఁ

జని కాళీచరణారవిందముల ప
జ్జఁ బ్రాలి వేఁడున్ "నరేం
ద్రుని రక్షింపవె ? తల్లి ! వానిముఖచం
ద్రుం జూపవే ?" యంచునున్. ౧౩౧

కం. నలుఁగడల నరేంద్రుండే;
యలస్వప్నసమాధులందు నాతఁడె తోఁచెన్;
బిలుచు 'నరేంద్రా !' యని య
న్యల; బ్రహ్మపదార్థమయ్యె యోగి కతఁ డిటుల్. ౧౩౨

కం. ఒకబాలునికై యిటు వా
ర్ధకనిర్మగ్నుఁడగు తాను దపియించుట యే
టి కటంచు ముడుఁచుఁ దన మో
మొకత్రుటి; ధ్యానించు మరల నొకత్రుటి నతనిన్. ౧౩౩

గీ. రామకృష్ణుండు శిష్యవర్గంబుతోడ
నా నరేంద్రునిఁగూర్చి యాడు నిట్లు
"షోడశదళాబ్జములు మీరు; చూడుఁ డీన
రేంద్రుఁడు సహస్రదళపద్మ; మిది నిజంబు. ౧౩౪

గీ. బురదఁదాఁకని కుమ్మరిపురుగుపగిదిఁ
బద్మినీపత్త్రమంటని వాఃకణ మటు
క్షితిని సంసారయాత్ర సాఁగించుచున్నఁ
గామరాగవిలిప్తుండు గాఁ డతండు. ౧౩౫

గీ. ఆతనిది వేయునేల విహంగయాత్ర;
అరసిచూడఁ బిపీలికాయాత్ర మీది;
హస్తిమశకాంతరంబుండె నాతనికిని
మీకును; జగద్గురుత్వార్హతాకుఁ డతఁడు ౧౩౬

గీ. అతనికథ వే; ఇతండు దైవాంశమందు
సిద్ధుఁడయి పుట్టె; నిఁకఁగాఁకు బద్ధుఁ; డెట్టి
రపతరింతురు లోకకల్యాణమునకుఁ
జాల నరుదుగ జనత(ప్రశ్నీ)ల మహాను. ౧౩౭

మ. తను బంధించిన మేఘమండలముఁ ద
ద్దం జీల్చి చెండాడి తె
స్సు నిజద్యోతుల నల్గడంబఱచు కం
జాతాప్తు చందంబు దోఁ
ప నరేంద్రుండు స్వమాయఁ జీల్చుకొని ది
వ్యజ్యోతిశ్శోఁ లోకమె
ల్లను వెల్గించు దినంబు రాఁగలదు స్వ
ల్పంబైన కాలంబునన్. ౧౩౮

కం. కమలాక్షుండో? కాఁడో?
విమర్శ గావింపుఁ డీరె మీనిని; సంశ్లా
ఘ్యములైన యోగికన్నులు
సుమి! మీనివి; లేదు బయలిచూ పీతనికిన్. ౧౩౯

మ. నను శంకింతురుగదా! నరేంద్రునిపయిన్
నా కింత మోజేల? యం
చును మీరెల్లరు; నిందువల్లనె చుఁడీ!
సూదంటురా యిన్పతు
న్కను పూద్రిన్ దనవంకకున్ జగము నా
కర్షించి శాసింప జా
లు; నరేంద్రాహ్వాయ మర్థవంతమయి పో
ల్చుం గాళికాసత్కృపన్. ౧౮౦

గీ. అతఁడు గోమాంసముం దిన్న నంట దఘము;
కాల్చు జ్ఞానాగ్ని యెట్టి దుష్కలుషమైన;
నిత్యశుద్ధుండు, బుద్ధుండు, నిత్యముక్తుఁ
డతని కాతండె సాటి; లేఁ డన్యుఁ డొకఁడు. ౧౮౧

కం. శివుఁ డాతఁడు; శక్తిని నే;
నివి యుభయము గూడెనేని నేలా పెక్కుల్,
ప్రవచింపఁగఁ? బశ్చిమదిశ
రవిబింబం బుదయమొంది రారాజిల్లున్. ౧౮౨

చ. అని వచియించుచుండ హృద
యంబు ముదుంగఁగ లజ్జ రామకృ
ష్ణునికి నరేంద్రుఁ డిట్లనె; "న
నుం నుతియించి బహూక్తు లిట్టు లా

డిన మిము వెంగళప్పని క
డింది హాసింపరె? ముక్కు-పచ్చలా
అని నను మీర్జగద్గురున
నాదునటందురు; నవ్వటాలకొ? ౧౪౩

గీ. "సకలవిద్యాచయం బపోసానముఁ గాని
గురుతపస్సిద్ధి నార్జించుకొన్న విజ్ఞు
ఁ డే మహాభాగు లేడ? నేనేడ? నిట్లు
పలుకకుం"డన బమలాడెఁ బరమహంస. ౧౪౪

గీ. "ఇవి స్వభావోక్తు లేకాని యెంచఁబోకుఁ
డతిశయోక్తు లటంచు; మాయమ్మ దెలిపె
నీని భూతభవిష్యత్కథానకములు;
నమ్ముడా! నాదు ప్రత్యక్షరమ్ము మీరు." ౧౪౫

కం. అనుచుఁ శిష్యులతోఁ బ
ల్కె- "నరేంద్ర! నినుంగుఱించి లేనివి పలుకం
బనియేమి? నాదు నుడువులు
విను; తూచాతప్పు; దేల వేపలుకు?" లనెన్. ౧౪౬

కం. పరశివునిమూర్తి యంచును
నరేంద్రు శుశ్రూషఁ గైకొనంబోవఁడు; దాఁ
బరశిష్యులతో పాటుగఁ
బరికింపఁడు పరమహంస పావను నతనిన్. ౧౪౭

కం. ఎవరేఁ దెగడ నరేంద్రుని
"శివనిందాపాపమునకు సిద్ధపడితి రో
క్కో ? విమర్శింపకుఁ డాతని
నెవ రర్థముసేసికొందు రిట్టిఁ"డని యనున్. ౧౪౮

కం. గురుదేవుం డివ్విధమున
నరేంద్రుఁ గావించు మన్ననం గనుఁగొని యా
పరశిష్యగణము రెండవ
గురుదేవునిఁగాఁ దలంచుకొనుచుం గొలుచున్. ౧౪౯

గీ. ఆనరేంద్రుండు బ్రాహ్మమతావలంబి
విగ్రహారాధనంబన్న విముఖుఁ డగుటఁ
గాళికాపూజనాదులఁ గాంచి నవ్వు;
మరిమరియు రామకృష్ణుండు మందలించు. ౧౫౦

కం. " ఈ నవ్విననోటనె నీ
వీ నా కాళింగుఱించి యొద్దువు సుమ్మీ !
జ్ఞానలవదుర్విదగ్ధ వి
ధానన్ మాటాడ" కంచు దద్దయుఁ దెగడున్. ౧౫౧

మ. ప్రవరోత్తంసుఁడు రామకృష్ణముని " స
ర్వంఖల్విదం బ్రహ్మ " య
న్న వచోఽర్థంబును దెల్ప మొట్టమొదటన్
"నాబల్ల, నాకఱ్ఱ, నా

యవి సర్వంబగు వస్తువుల్ బళిర ! బ్ర
హ్మంబంట ! సీ ! కాదొకో ?
అవివేకం బిది" యంచు జేయు నపహా
స్యం బా నరేంద్రుం డొగిన్. ౧౫౨

ఆ. "జగము మిథ్యయంట; స్పష్టంబుగా నిట్టు
లలరుచుండ నెట్టులగును మిథ్య ?
వస్తుజాల మింత భాసిల్ల "నేహ నా
నాస్తి కించ" ననఁగ నగునె ?" యనును. ౧౫౩

గీ. మొదట నద్వైతసిద్ధాంత మదుకదయ్యెఁ;
దలకు రోఁకలి చుట్టుచందమున నుండె;
నానరేంద్రుని యూదల హస్తముంచి
చొచ్చెను సమాధి రామకృష్ణుం డొకప్డు. ౧౫౪

ఆ.వె. ఆ నరేంద్రుఁడును సమాధినిష్ఠుం డయ్యెఁ;
దెరను దీసినట్టి కరణి నంత
నద్భుతముగఁ గాంచె నండపిండాత్మక
మయిన జగము బ్రహ్మమయము గాఁగ. ౧౫౫

కం. తన బల్లయుఁ దన కజ్జయు,
దన నానావస్తుతతియుఁ దగ బ్రహ్మంబై
కనఁబడె నరేంద్రునకు; నా
ఘనుని సహస్రార మది వికస్వరమయ్యెన్. ౧౫౬

సీ. అమృతవారాశి నిర్మగ్నుఁ డట్టు లతఁడు
బ్రహ్మమున మున్గి లెస్స దివానిశంబు
పొరి మనశ్శాంతి, నానందమును వహించు
చెల్ల బాహ్యప్రపంచంబు నెఱుఁగకుండె. ౧౫౭

కం. పగలు క్రమేణ గతించిన
పగిదిం దదవస్థ గడవ వచ్చెను నిశతీ
రుగ జాగ్రద్దశ ; యతనికి
నగపడె లోకంబు నీరసాత్మకమగుచుం. ౧౫౮

ఆ.వె. స్వానుభూతి తోడ నద్వైతసిద్ధాంత
మయ్యె నాతనికిఁ గరామలకము
ఇనుమడించె రామకృష్ణునిపై భక్తి ;
నెడఁద శంక లెల్ల నింకిపోయె. ౧౫౯

సీ. ఆమహాత్ముని తాఁకుచే నబ్బెఁ దనకు
నిట్టి దివ్యానుభూతి ; యీ ఋషివిధమున
స్వయముగ సమాధిలోఁ బ్రవేశంబు సేఁత
తనదు గుఱియంచును నరేంద్రుఁ డనుకొనె మది. ౧౬౦

ఆ.వె. "పసిఁడి సానరాయిపైనిఁ గీచినఁగాని
మేలు గీళ్ళు మనకుఁ దేల ; వట్ల
నను బరీక్ష సేసి నామాటలకుఁ గల
విలువఁ దెలియుఁడనుచుఁ బలికె స్వామి.

వివేకానందము

మ. అరిగెఁ బైటికి రామకృష్ణుఁ డొకనాఁ ;
డవ్వేళ కచ్చోటికిం
దరిసింపం జనుదెంచి లేమిఁగని త
ల్పంబులో నొక్క రూ
క రహిం బెట్టె నరేంద్రుఁ; డందుఁ బడుకోఁ
గా రామకృష్ణుండు దు
ర్భరవహ్నిం బొరలించినట్లొడలు త
ప్తంబయ్యె నొందెన్ వ్యథన్. ౧౬౨

కం. కడుఁగడు క్షోభిల్లుచు నా
తఁడు పానుపుడిగ్గె; శిష్యతతి కనుఁగొని "యీ
బెడఁ దేమని పురుగేదే
నడుగునఁ గలదేమొ?" యంచు నది గదిలింపన్. ౧౬౩

ఆ. వె. రూప్య మొకటి పెద్దమ్రోఁగుచు ఖంగున
"నేనె" యంచుఁ బడెను నేలమీఁద
రామకృష్ణుఁ డంతఁ బ్రశ్నింప నద్దాని
కత, నరేంద్రుఁ డరిగెఁ గదలి యచటు. ౧౬౪

కం. నిజగురుని కామకాంచన
విజయంబును గాంచి శిష్యబృందము కడు న
క్కజమొందె; లజ్జితు నరేం
ద్రుఁ జూచి మెచ్చుకొని గురుఁడు దోసముదులిపెన్.

కం. తఱచుగ నిట్లు నరేంద్రుఁడు
పరీక్షగావించి గురుని జ్వాలనంబున బం
గరుపూస నట్లెఱింగెను
బలిష్ఠమై పొల్చు తత్ప్రభావం బెల్లన్. ౧౬౬

కం. కనువిందగు తనప్రియు నినుఁ
గనుఁగొన్న సరోజకోరకము పగిది నరేం
ద్రుని గన్న రామకృష్ణుని
మనంబు సంఫుల్లమగును; మరి యట్లయ్యెన్. ౧౬౭

మ. తనపైనింగల భక్తి చందమును శో
ధన్ జేయఁగాఁ దొంటిరీ
తిని వీక్షింపక రామకృష్ణుఁడు కడున్
ధిక్కారముల్ సేయు; నే
పనిఁ గావించిన నెగ్గులెంచును; బదుల్
పల్కండు వెంటాడుచు
న్న; నరేంద్రుండు యథాపురంబు కొలువన్
వచ్చెన్ దృఢాభక్తియై. ౧౬౮

మ. "చనుదెంతేల? నరేంద్ర! ప్రత్యహము నా
సామీప్య; మే నొక్కమా
టను మాటాడక మోము నెత్తి, యఱకం
టన్నైన వీక్షింపకుం

టినిఁ; జీకొట్టితి బిట్ట"టంచు గురుఁడా
డెన్ "దేవ! మీ రేమి సే
సిన దర్శింపక యుండ లే"నని వచిం
చెన్ శిష్యుఁ డుద్బాష్పుఁడై. ౧౬౯

కం. చనుచుండె నరేంద్రుఁడు దొలి
దినముల నపుడపుడు; పిదప దినదినమును భ
క్తినిబద్ధాంజలి గురుఁగను;
జనకున్నం దలఁచుఁ 'దప్పనలిపితి' ననుచున్. ౧౭౦

కం. గురుదేవుండు నరేంద్రునిఁ
బరికింపఁగ మనసుపుట్టఁ బయనంబై రా
తిరెఁ బెంజీఁకటి నాతని
యిరవున కేతెంచుఁ దిరుగు చీమూసందుల్. ౧౭౧

చ. పితరులు రామకృష్ణుపయిఁ
బెద్దయు బత్తినిఁ జూపుచుండియున్
సుతుఁడు విరాగియై యతని
సూక్తులలోఁబడి సన్న్యసించి సం
సృతిఁ ద్యజియించునో యని వ
హింత్రు భయంబును గోపమాత్మ; స్నే
హితుఁడును శాత్రవుండును న
రేంద్రుని దేశికుఁడయ్యె వారికిన్. ౧౭౨

కం. జననీజనకుల ప్రీతికై
చనుచు నరేంద్రుండు పార్వతీశాలకు సతతం
బును, దనపితౄణ మివ్విధ
మున నిర్యాతన మొనర్పఁబూనెనొ బుద్ధిన్. ౧౭౩

౬. స్త్రీపరాఙ్ముఖత్వము (౧)

కం. కాళీఘట్టంబునఁ బర
బాలురతోఁ గూడియాడి బాడుగ నిడుచున్
'బీతే' వసించుచుండె వి
శాలంబగు నొక్కగదిని సౌధంబుపయిన్. ౧౭౪

సీ. ఏకసంధాగ్రహుండు వీరేశ్వరుండు
చదువఁ డశ్రాంత మన్యుల చందమునను
బరమభాగవతుండనఁ బరవశుఁడయి
ధ్యానమొనరించు భక్తిఁ గీర్తనము సేయు. ౧౭౫

కం. భగవత్సంకీర్తనమున
బగలును రేలును మునుంగఁ బ్రహ్లాదుఁ డనన్
మిగిలిన బాలురు వీనిని
నగుదురు దెగడుదురు చాటునన్ మూర్ఖనుచున్. ౧౭౬

సీ. కంటవత్తిడి తార్పరీక్షకుఁ బఠింత్రు
దెలియ దాతండు పొత్తమ్ముఁ దెఱచిన కత
మగ్రతాంబూల మతనిదే యాపరీక్ష
నక్కజంపడి లజ్జింతు రతనిఁగాంచి. ౧౭౭

గీ. చనక యొక్కొక్కతఱిఁ గళాశాల కతఁడు
మధురముగఁ గీర్తనముసేయు మఱచి తన్ను;
రాళ్లుగరఁగును; మొలకెత్తు మ్రాళ్లు; చూచి
గండుగోయిలపిండు వాకట్టుఁబొందు. ౧౭౮

శా. యాతాయాతజనంబు లాఁగి యదనీ
యంబౌ శ్రవఃపేయసం
గీతంబుల్ వినుచున్ దమున్ మఱచి యా
క్రేవన్ వినోదింత్రహిం
ప్రాతంబట్లు శిరంబులం గదుపుచుం
బల్మాఱు; లాతఁడు ద
ద్గీతిన్ మాసినఁ బాడుచున్నటులె హ్లా
దింత్రాత్మ స్వాదించుచున్. ౧౭౯

కం. ఒకనాఁ డాతని సంగీ
తకముతఱిని వచ్చిసిలిచె ద్వార స్తంభ
ద్వికమునకుఁ జాఁచి కేల్గవ
నొక బాలవితంతు వంగజోన్మాదమునన్. ౧౮౦

కం. ప్రతివేశిని యాసుందరి
యతనిం గ్రేగంట గాంచు; హాసిత మొనర్చున్;
మతిమాలి వానియెదిటికిఁ
బ్రతిగమనముసేసివచ్చు బాటను జనుచోన్. ౧౮౧

గీ. ప్రాహ్ణసాయాహ్నముల వీథి రాకపోక
లాచరించెడి తఱి దీర్ఘమైన వాని
నీడ దనమీఁదఁబడునట్లు నెలఁత నడచు
చతనిఁ గౌఁగిలిగొన్నట్టు లలరుచుండు. ౧౮౨

సీ. అభ్యంజనంబాడి యారఁబెట్టినకురుల్
వింజామరంబయి వీవఁదొడఁగ
శృంగారరసమును జిమ్ము చూడ్కుల కల్వ
విరిదండ లెదయందు వ్రేలఁదొడఁగ
జిలుఁగురైకఁబిగిల్చి వెలికుబ్బు గుబ్బల
జంట గన్పడఁ బైఁట జాఱఁదొడఁగ
నాలింగనస్పృహాయాళువు లంగక
ములు గడుంగడుఁగగుర్పొడువఁదొడఁగ

గీ. అఱముడింగిన కన్నుదామరలతోడ
మోదమున ముక్కులాడు నెమ్మోముతోడ
నలసుధాజలయంత్రితస్వా గళముతోడఁ
బాడుచున్న యువం గన్చి బాల నిలువ. ౧౮౩

గీ. నాగకన్యక చందానఁ దీఁగఁబోఁడి
డాసి యాతనియెదుట నాడందొడంగె;
బాహ్యమెఱుఁగదు వలరాజుపట్టియుంట;
బాహ్యమెఱుఁగం డతండును భక్తిచేత ౧౮౪

కం. తరుణుండు మూని గానముఁ
దెఱచెఁ నయనములు; కాని తెఱవ మొగముచం
దురుఁగాంచి వాని యూతా
మరదోయియుముచ్చముడిగె మరలం ద్రుటిలోఁ. ౧౮౫

గీ. మరల జతనంబుతోఁ గనుల్ దెఱచి దాని
వైఖరి గ్రహించి యూదలవాంచి పలికెఁ;
"చెల్లెలా! నన్నుఁజూడనచ్చితివె? పేర్మి
నేనె రావలె ననుకొందు నిన్నుఁజూడ ౧౮౬

గీ. బావ పోయినదుఃఖంబు పారమొందక
యున్న నినుఁ బరామర్శింపకున్న యన్న
నన్ను మన్నించివచ్చిన నిన్నుఁగాంచ
సిగ్గిలుచునుంటి; వెఱతును శిరసునెత్త. ౧౮౭

కం. పతిశోకముచే హృదయము
కుతకుతలాడంగ శాంతిగూరమి నీదుః
స్థితి కౌషధంబుకై వ
చ్చితివని శంకించుచుంటిఁ జెల్లెల! యదెకా? ౧౮౮

కం. "మరణంబె ప్రకృతి జీవుల
కరయఁగ జీవితమె వికృతి" యని బుధులు వచిం
తురు; విధి గడవఁగరానిది
పరితాప మెడంద ప్రీల్చి ప్రయ్యలొనర్చున్. ౧౮౯

ఉ. నిద్దుర లేచి తొంటికర
ణిం బరిణామిల్లుము! భర్తృచిత్రముం;
బ్రొద్దుట సాయపుందఱినిఁ
బూజలొనర్పుము వానివిగ్రహం;
బద్దము కన్నుదోయికిని
నా భగవానుని విగ్రహంబులో;
సద్దియ నీకుఁగూర్చును మ
హత్తరశాంతిని నమ్మ! సోదరీ! ౧౯౦

కం. పరులను భావింతువు సో
దరులని; వర్తిలుదు దేవతాభక్తిని; నీ
వెఱుఁగుదువు పుణ్యసాధ్వీ
చరితములు; వచింపఁదగ్గ సంగతు లున్నే? ౧౯౧

మ. చెలువా! సోదరి! యింటి; కింకెపుడు నీ
చందాన రాఁబోకు! ని
న్ననుమానింతురు; సాధ్వి మైథిలికె క
ట్టా! యెట్టి నీలాపనిం
దను గల్పించెను; గాకిమూఁక యనుచున్
నమ్మందగున్ లోకమున్;
మనుమీ! సందగపట్టరానిగతి మా
న్యంబైన శీలంబునన్. ౧౯౨

చ. అని వచియించినం జనక
యట్టులె చిత్తరుబొమ్మకై వడిం
గనుచుఁ, దనుం గటాక్షతతిఁ
గట్టుచునున్న లతాంగిఁ బోసి యా
ఘనుఁ డురిత్రాళ్ళు ద్రెంచుకొని
క్రన్నన బైటికిం గాలుదూసి వ
చ్చిన హరిణంబురీతి నిలి
చెం దిగి సౌధమునుండి క్రిందికిన్ ౧౯౩

౬. స్త్రీపరాఙ్ముఖత్వము (౨)

కం. చనె నొకనాఁడు నరేంద్రుఁడు
వనంబునకు స్వీయసఖులప్రార్థనఁ దద్వా
హనముపయిన్ వాహ్యాళికి
వినోదమొప్పార సంజవేళం బ్రియతన్. ౧౯౪

కం. ఫలములతోడ, రసాయన
ములతోడ, మిఠాయితోడఁ బొలుపారఁగ వె
న్నెలవిందు లారగించిరి
యల చెలికాండ్రచటి రమ్యహర్మ్యమునందున్. ౧౯౫

ఆ. పుచ్చపువ్వుచందమునఁ బండువెన్నెల
గనులవిందుగాఁగఁ గాయుచుండె
మలయమారుతములు మలయుచుండెను ; కీర
శారికాళిపాడె శ్రావ్యగీతి. ౧౯౬

కం. ఆటలలోఁ, బాటలలో,
మాటలలో నొకరినొకరు మఱియుఁ గడచి పూఁ
దోఁట విహరించి "మన మీ
పూట వసింతమిటఁ బ్రొద్దుపోయె" నని రోగెన్. ౧౯౭

కం. "అదిపాడుమోయి! బీలే!
ఇది పా"డని తమకుఁ దమకు హితమగు పాటల్
పదుగురుఁ బాడించుచు న
య్యాదన న్నాయాసపఱచి రాతనినిఁ గడున్. ౧౯౮

ఆ.వె. "విశ్రమింపు" మనుచు బీలేకు గదిసూపఁ
బోయి యతఁడు దలుపు మూసి పండె;
వెలిసె నంత గదిని గలగల మంజీర
కంకణారవములఁ గలికి యొకతె. ౧౯౯

కం. తెరచాటున నిలఁబడెనో!
పరికింపఁగ రాక కలదొ? పానుపు క్రిందన్;
అఱబిత్తలయై కన్నులు
మిఱుమిట్లు గొలుపుచున్న మెయిజిగి మెరయన్. ౨౦౦

కం. కొరడాలోవలె జడలో
శరములలోవలెఁ గటాక్షజాలములోఁ దా
గుఱిసేసి గుండ్లలోవలె
నరుదెంచెను బొమ్ములొడ్డి యతనిం దాఁకన్. ౨౦౧

కం. జిలుఁగుల, లలితాంగమ్ముల,
సలరుసరుల, వలపుఁజిమ్ము చది మోహిని నాఁ
దళుకులు బెళుకులు, గులుకులు
నొలికించుచు నడచి పాన్పునొద్దన్ నిలిచెన్. ౨౦౨

చ. తెఱచి యతండు గన్గవను
దివ్యవిలాసినిఁ జెంత నున్న య
త్తెఱఁగునుగాంచి యద్భుతము
తిన్ నడఁ దల్పము డిగ్గి "అమ్మ! యె
వ్వరితవు? మూసినట్టిదగు
ద్వారము మూసినయట్టులుండె; నె
క్కరణిఁ జొచ్చి తీగదిఁ ద
గం బ్రతిబింబకమద్దమం దటుల్. ౨౦౩

కం. పరపురుషుఁడనగు నాద
గ్గఱి కిట్టి నిశీథమం దొకర్తె విటుల్ నీ
వరుదెంచుట గర్హ్యము; నీ
చరిత్రమున మచ్చవుట్టు సాధ్వీ! చను" మనెన్. ౨౦౪

కం. కలకలనవ్వులు దీపపు
వెలుంగుఁ గిడ్పఱచి పండువెన్నెలఁగాయన్
బలుకులఁ గురియుచుఁ దియ్యని
పులకండంబులు వచించెఁ బూఁబోఁడి యిటుల్. ౨౦౫

కం. "ఇది నాగది ; యిది నాపా
న్పిదిగో ! నీసఖులు నాకు హితసఖులు ; భవ
త్సదృశుల కాతిథ్యంబిడు
చుఁ దలంతుఁగా సతత మొందఁ శోభనశతముఁగా. ౨౦౬

కం. పరపురుషులు స్వపురుషులని
పరికింపము మేము భేదభావము ; మాకె
ల్లరును సఖులె ; మాచరితము
సరసస్తుత్యము ; సదా వసంతమె మాకున్. ౨౦౭

కం. "కోను మిదె! పాద్యం"బని యా
తనిపయిఁ బన్నీరు సల్లి తడయక "యిదె! కై
కోను మర్ఘ్య"మంచుఁ దనకర
మునఁ గల మల్లియలు విసరిపుచ్చె నతనిపై. ౨౦౮

ఆ. వె. బెడఁదవచ్చెనంచుఁ వెన్కవెన్కకు రోసి
జరిగె మొగముముడిఁచి ; జాఱఁబైఁట
వాని కేలువట్టఁ బాఱె నాఝంతయు ;
నందకతఁడు సురిగె నందు నిందు. ౨౦౯

కం. దినమును నిశచందంబున
నిను సంధ్యాకాంతవోలె నెన్నో గతులం
గొని, వానిఁబట్టఁ యత్నిం
చిన నాజన్మని కతండు చేపడఁ డయ్యెఁగా. ౨౧౦

కం. గలగలమ్రోయఁగ నూపుర
ములు పరుగిడు చతనిఁ బట్టు పూనికిఁ బడెఁ గా
ఘులకడ్డఁగఁ బావడ కు
చ్చెలు ; కుమతుల తలఁపులెల్ల సిద్ధము లగునే ? ౨౧౧

కం. వలఁజిక్కి చించి యొక్కో
వెలికుఱికిన పులుఁగునోలె "బీలే" వడి నీ
వలఁబడి గ్రహించి యది మి
త్రులకుట్రని వారిఁజూడ దోసి మదిఁ జనెన్. ౨౧౨

కం. ప్రవరాఖ్యుని యవతారమొ ?
నవీన లీలాశుకుండో ? నాకవిముఖుం
డవసని మరొక్కఁ డెవ్వఁడు ?
పువ్వువిల్తుని దాసులయిరి మువ్వురుమూర్తుల్. ౨౧౩

౫ దారిద్ర్యము - దైవప్రార్థన

కం. జనకుండు విశ్వనాథుఁడు
చనస్వర్గంబున కొనర్చె సహగమనం బా
యన వెనుకలిమియు నాతని
వెనువెంట నె పుణ్యసాధ్వి వితమునఁ గట్టా! ౨౧౪

గీ. తల్లి భువనేశ్వరీదేవి తారు దోడఁ
బుట్టువులు నల్వురును బాసిపోవలిబ్బి
నెండబెట్టకు నీరెల్ల నింకిపోవ
బైటఁబడినట్టి చేపలపాటు గొనిరి. ౨౧౫

ఉ. గుండిగలోనికాంపురము
గుప్పిటిలోనికివచ్చెఁ; జుట్టమొ
క్కండును జూడరాఁడు; చెలి
కాఁడొకఁడేనియుఁ బల్కరింప రాఁ
డింతకు; నుత్తమర్ణులు గ
టా! యమకింకరులట్లు చుట్టిరి; రా
లెం; డిల సందుఁజూచి కబ
ళింపఁ బయింబడు నెల్లనర్థముల్.

కం. అఱకసుపుకోడ మాసిన
చిరిగినపుట్టంబుకోడఁ జెప్పాలయిన లే
కరుగుఁ గళాశాలకు నా
నరేంద్రుఁ డోర్పుమెయిఁ గాలినడఁ గడుదవ్వుల్. —౨౧౭

చ. నెలితిపడెందు లేదనుచు;
స్వీయకుటుంబపుఁ గష్టపాటు లె
ట్టులొ? గ్రహియించి యొజ్జలు క
డుం దయనొంది నరేంద్రు విందుకై
పిలుతురు; పస్తుఁబండుకొనఁ
బిన్నలుఁబెద్దలు నింటఁ దాఁ దినం
దలఁచునె? తెల్పి యోనెపమొ!
తప్పుకొనుం బలుమాఱు లొప్పుగన్.

కం. తన బడిజీతముఁ గట్టిరి;
తనయింటికి భోజ్యవస్తుతతియు ధరింపరి
గను నూత్నవస్త్రజాలం
బనిపిరి; యాంతం డెఱుంగఁడయ్యెను వేఱ? ౨౧౯

కం. "పనిచితి వీవే"యని యో
జనములో! తెచ్చిచ్చిరంచు శాలాచార్యుం
డును, జనయిత్రియుఁ దెలిపిరి;
యనేకయత్నము లొనర్చె నాచూకి గొనఁగ. ౨౨౦

కం. ధనయౌవనవరలావ
ణ్యనిధానంబయిన యొక్కయంగన యమ్మో
హనమూర్తికొఱకు డెందం
బున నువ్విళ్లూఱు నింటిముం దరుగుతఱిన్. ౨౨౧

కం. ప్రతిదినముఁ గళాశాలకు
గతాగతంబుల నొనర్చు కాలంబున నా
సతి చక్కఁగ ముస్తాబై
రతివలె సమ్మోదనమూర్తి రహిం నీక్షించున్. ౨౨౨

ఆ. వె. వెడలునపుడు వానివెంబడింజని మళ్లు;
వచ్చునపు డొనర్చు స్వాగతంబు;
మల్లెపూలఁజల్లు; నల్లకల్వలు గప్పు
మగువచూపు వాని మార్గమందు. ౨౨౩

గీ. ముక్కనకుసూటిగ నతండు పోవుఁగాని
శిరముఁ బ్రక్కకుఁద్రిప్పి వీక్షింపఁ డెవరిఁ;
గలికిమొక్కతె తనపైనిఁ గన్ను వేసి
యిట్టులు వ్యయించుచుంట నూహింపఁ డయ్యొ. ౨౨౮

చ: "త్రికరణశుద్ధిగా నిను వ
రించితిఁ; దానవకపాదపద్మసే
వనుఁ దపియించుచుంటి; నెల
ప్రాయము జన్నియనట్టియుంటి; మ
త్సకలముఁ గోడ నాకగుము
స్వామివి; నాదగుకోర్కెఁ గాయ సే
యకు; దయసేసి మామకగృ
హం బొనరింపుము! స్వర్గభూమిగన్.

కం. ఈయానవదాస్తియును నీ
దే; నేఁ బ్రతిసిథిస; విని త్వదీయస్థితి నా
థా! యవ్వ యివ్వ పంచితి
నీయానతి గోనక; సైఁపు నేరను నోసీ." ౨౨౯

కం. అని వ్రాయఁబడిన యొకతే
ఖను గ్రిందటనున్న సంతకముఁగని తన వీ
థినినున్న జమీందారుని
తనయయని గ్రహించి నోసి దాసనఁ జించెన్. ౨౩౦

కం. ఆనాఁటినుండి యూతం
డా నవలాయింటివీథి కడుగునిడక చు
ట్టైనను మఱొక్కమార్గము
లో నిచ్చలు రాకపోకలు పొసర్చుఁ దగన్. ౨౨౮

కం. ఒకదినము తపాలావాఁ
డొక ముడఁచినకమ్మఁదెచ్చె; నోగిఁ దెఱువంగా
నొక పదివేరూకల "చె
క్కు" కానఁబడి యక్కజంబుఁగొలిపె నతనికిన్. ౨౨౯

కం. "కనువిందైతివి; మును నా
పెనిమిటితో నాగృహంబు విజయంచేయన్;
నినుఁజూపి యేఁగుగడగాఁ
జనె నాతఁడు నెలకుముందు స్వర్గంబునకున్. ౨౩౦

కం. వినితివి నాదౌర్భాగ్యము;
వినితి భవద్దుర్గతియును; వెనుకెవ్వరు లే
ర్వీను నాకు; నీవె సర్వం
బనుకొంటిని; భర్తృమిత్రుఁ డాత్మీయుఁడెకా! ౨౩౧

కం. ఈపైకము నీకిమ్మని
నాపతి సెలవిచ్చె; నీవు నాకగుదునటం
చూపిరితో నుంటినిఁ గా
కీపాటికి నతనివెంట నేఁగియు యుందున్. ౨౩౨

గీ. జలధరమునకుఁ జాతకలలనవోలె
జాబిలికి వెన్నెలపులుంగు చందమునను
స్వాతివానకు శుక్తియువలెనె యో న
రేంద్ర! నీరాకకై పెద్ద యెదురుసూతు." ౨౩౩

కం. అని యున్న జాబునుం గని
వనఁబోఁడి తలం పెఱింగి నానాకథలున్
వినియుంట దానిఁగూఱిచి
వెనువెంటనె యతఁడు ద్రిప్పివేసెను "చెక్కున్." ౨౩౪

కం. సిరతము దారిద్ర్యాంబుధిఁ
దరింపఁదరిలేక బిట్టు తప్పుండయ్యున్
సిరిరా మోఁకాలొడ్డిన
నరేంద్రుఁడు యతీంద్రుఁడే యనం జెల్లదొకో? ౨౩౫

కం. ఒకనాఁడు రామకృష్ణుని
నికటమునకుఁ జని స్వకీయనిష్ఠురదారి
ద్ర్యకఠోరయాతనలు విని
చి కరంగఁగఁజేసె నతనిచిత్తంబు గడున్. ౨౩౬

గీ. "మనవియొనరించి లోకైకమాతయైన
కాళికాదేవి నా కనుగ్రహము సూపు
క్రమముఁ జింతింపుఁ; డాతల్లి "కాదు నాడు"
భక్తజనకల్పవల్లి మీ ప్రార్థనంబు." ౨౩౭

గీ. అని నరేంద్రుండు మ్రోల దీనాననమున
నిలువ శ్రీరామకృష్ణుండు పలికె నిట్లు
"వేఁడ నైతిని ము;న్నింక వేఁడఁబోవ
వెడఁగుకోర్కులు నాకేనిఁ బెఱలకేని." ౨౩౮

కం. అని నిర్మొగమోటంబుగఁ
గనికర మది లేనివానిగతి నని "ఓయీ !
చని నీవయి ధ్యానింపుము
మనోరథముఁ దెల్పి లోకమాతను భక్తిన్." ౨౩౯

చ. అనుడు నరేంద్రుఁ డేఁగి విన
యంబున సాఁగిలి దేవిముందటం
దనమదికోరికె మఱచి
"తల్లి! మరల్చి ప్రపంచదృష్టి నా
కనయ మొసంగుమమ్మ! భవ
దంఘ్రిసరోరుహభక్తి, జ్ఞానముం
గనుఁగొని నన్ను సంసరణ
కూపమునుండి సముద్ధరింపుమా! ౨౪౦

మ. అని ప్రార్థించి కడింది వచ్చె; "గురుఁడ
భ్యర్థించితే?" యన్నఁ జే
సినవిజ్ఞాపనఁ దెల్పెఁ; "గ్రమ్మఱను సం
సేవించి యాచింపుమీ!

యనెఁ; నాతండును మోఁకరిల్లి మరలం
బ్రార్థించె మున్నట్లె; "పో
మ్మ"నె నాచార్యుఁడు వెండియు న్నతఁడదే
యర్థించెఁ జిత్రంబుగాన్. ౨౪౧

గీ. కాళికాదేవి సత్కటాక్షంబు; రామ
కృష్ణుని మనోరథంబు; నీ క్షితిపురంధ్రి
దివ్యచిత్తం బదేయేమొ! తెలియు నేర?
కా నరేంద్రుండు ముమ్మాఱు నట్లె కోరె. ౨౪౨

గీ. పేఁడకై కామధేనువు వేఁడు నెవఁడు?
గోచికై చక్రవర్తినిఁ గోరు నేఁడు?
అర్థి చింతామణిని దేవి నాశ్రయించి
పామరుఁడుదక్క గోరఁ డప్పగిది నెవఁడు? ౨౪౩

గీ. దేవి దర్శింప డెందంబు దిరిగిపోయెఁ
బ్రాక్తనంబైన పుణ్యంబుపండి యప్పు;
డైహికకలాపమందు నిరీహుఁడయ్యెఁ;
నక్కజంపడెఁ దవస్థ కతఁడె కడిఁది. ౨౪౪

కం. పలికెనిటు రామకృష్ణుఁడు;
"బలవత్తర మీశ్వరేచ్ఛ; ప్రాపింతువు ని
ర్మలభక్తిజ్ఞానంబులె;
యలకాళీమాతహృదయ మార్ద్రము నీపై." ౨౪౫

౯. ఉపదేశము

గీ. తదుపదేశంబు శ్రుతిసమ్మితంబ యయ్యు
గాదు ప్రభుసమ్మితం; బింకఁ గమ్మనిదయి
మిత్రసమ్మితమై సమున్మేష మొసఁగి
హృదికి నానందసందోహ మిచ్చుచుండు. -౨౮౬

కం. ఒకనాఁడు నరేంద్రాదులు
ఒకచోఁ గూర్చుండి "దేవుఁడున్నాఁడె? త్రయీ
ప్రకరం బపౌరుషేయమె?
సకలంబగు శాస్త్రచయము సత్యమె"! యనుచున్. -౨౮౭

గీ. కడచి యొండొరులను దర్క కౌశలంబు
వెలయ వాదోపవాదముల్ సలుపుచుండి;
రద్ది యాలించి నగుచు నేమనక గురుఁడు
వెడలె నదివైపు వారును వెంబడింప. -౨౮౮

మ. కనుఁగొం చాతటమందు నొండొరులతోఁ
గాట్లాడుచుం, జించుకొం
చునుగొంతుల్, బహుభంగులన్ మొఱుఁగుకొం
చుం, బైకి దూఁకాడుచుం
డిసకొన్నింటిని, మెల్లఁగా మొదలకా
టెంకిం గనంబడ్డ పీ
న్గును భక్షించెడి శ్వానరాహకములం
గొన్నింటెనిన్, నవ్వుచున్. -౨౮౯

కం. కనుఁగొనుఁడని శిష్యాళికిఁ
గనంబఱచె ; వారు దాని గ్రహియించి నతా
సను లై స్వశుష్కతర్కము
లను రేపక ధ్యానయోగలగ్నులయిరికన్. ౨౫౦

కం. "తనుఁదాను దెలిసికొను టే
సనాతనం బైన ధర్మసారము ; షడ్ద
ర్శనములు వేదంబులు నా
ల్గును జదివినఁ దల్లక్రిందులుగ వృథయ సుఁడీ! ౨౫౧

కం. తనుఁదా జయించు నాతని
కనులకు సాక్షాత్కరించుఁ; గా కవ్విధిఁ జే
సిన సేంద్లుఁ బూంజ్లుఁ దపముల
సఖమాత్రం బేసి దేవుఁ డగపడఁడు సుఁడీ! ౨౫౨

గీ. ఏడ్చిననె పిల్లనుం దల్లి యెత్తికొనును ;
గ్రాఁగిననె తెప్ప పాలు మీఁగడ లభించు
గాఢసంతాపమునఁ జేసి కలుగుఁగాని
దైవసందర్శనము; గా దయత్నముగ మీకు. ౨౫౩

కం. ప్రతిమానవుఁడును మాధవు
ప్రతిబింబ మటంచు మీరు భావించుచు సం
తతమును సేవింపుఁడు ; వ
ర్ణతారతమ్యంబు క్షాళనము సేయుఁ డెదన్. ౨౫౪

గీ. మీరు త్రికరణశుద్ధులై మెలఁగికొండు !
సరకు సేయకుఁ డన్యదూషణము లెపుడు;
కుక్క మొఱుఁగుల జీకికింగొనునె యేన్గు ?”
లనుచుఁ బ్రత్యుత్తరించు శిష్యాళి కతఁడు. ౨౫౫

కం గురుదేవునోటి ప్రత్య
క్షుర మసిధారావ్రతంబు చందంబున నా
చరణ మొనర్చి నరేంద్రుఁడు
పరశిష్యగణంబునందుఁ బ్రముఖుం డయ్యెన్. ౨౫౬

కం. అరిషడ్వర్గముఁ ద్రుంచెను
విరాగదివ్యాస్త్రమూని వీరేశ్వరతన్ ;
ధరణి సనాతనధర్మో
ద్ధరణ మొనర్పన్ నరేంద్రతన్ మది నూనెన్. ౨౫౭

మ. తన శిష్యావళిలో నరేంద్రుఁడొకఁడే
తారాగణంబందుఁ జం
ద్రునిచందంబున వెల్గుటంగని తదిం
దుం డెప్పుడున్ వృద్ధిఁబొం
ద, నమావాస్యలుఁ, గృష్ణపక్షములు క్షీ
ణత్వంబు గల్పింపకుం
డను, బ్రార్థించును రామకృష్ణుఁడు జగ
న్మాతన్ మహాకాళినిన్. ౨౫౮

గీ. రామకృష్ణుని వదనచంద్రామృతంబు
నానరేంద్రచకోరకం బానుచుండుఁ;
దరుగ దొకబిందు వేని సుధారసమునఁ;
దనియదు చకోర మెన్నాళ్లు ద్రావుచున్న. ౨౫౯

కం. "తన యాధ్యాత్మిక సంపద
కనంతరీయుఁడు నరేంద్రుఁ డభయమిడి మిముం
గని పెట్టు నాతఁ"డని ప
ల్కెను శిష్యులతోడ రామకృష్ణుఁ డొకతఱిన్. ౨౬౦

మ. దినముల్ రాత్రులు నిర్వికల్పకసమా
ధిన్ మున్గి బ్రహ్మైకని
ష్ఠ వినోదించెడి భాగ్యలబ్ధి కభిలా
షం దెల్ప శిష్యం ' డెఱుం
గవు కాఁబోలును దానికంటె శతధా
గా శ్రేయమైనట్టి భా
గ్యవిశేషంబును నున్నదోయి!" యని య
య్యాచార్యుఁ డున్నేత్రుఁడై. ౨౬౧

గీ. నిర్గుణబ్రహ్మ మొండె ధ్యానించుకొనుచుఁ
సకలకర్మోపరతుఁడౌ టసాంప్రతంబు;
స్వయముగాఁ దీర్ణుఁడగువాఁడు సలుపవలయుఁ
బరుల నుత్తీర్ణులుగఁ; గాకేవండు సలుపు? ౨౬౨

ఆ.వె. ఒక్క దివ్వె వెలిఁగి పెక్కింటి దూదివ
త్తులను దివ్వియలుగ సలుపుపగిదిఁ
దీర్ణుఁడైనవాఁడు దీనుల లాఁతులఁ
దగవుసుమ్ము! తీర్ణులుగ నొనర్ప. ౨౬౩

క. అరయఁగ సగుణబ్రహ్మము
చరాచరంబైన జగము; జగతీరూపుఁ
బరమాత్మను సేవించుటె
పరులఁ దరింపించుటనఁగ భావింపు మెదన్. ౨౬౪

సీ. కడుపుఁజిచ్చార్పఁ గ్రుక్కెఁడు గంజి దొరకక
మలమల పలుమంది మాఁడుచుండ్రు
మానసంరక్షకై మేనిపై జింకిపాఁ
తయు లేక పెక్కండ్రు తలఁకుచుండ్రు
తగు మందుమాఁకులొప్పఁగు పథ్యపానముల్
పడయక కొందఱు మడియుచుండ్రు
కడు మూర్ఖులై నిరక్షరకుక్షులై యథః
పతితులై యెందఱో బ్రతుకుచుండ్రు.

గీ. మనలలోపల నున్నట్టి తనరుఁగాదె?
భగవదంశంబు పేరి లోపల నరేంద్ర!
ఇట్టి దీనులసేవయు నేల పెక్కు?
భగవదారాధనంబని వలయుఁదలఁప. ౨౬౫

కం. కనులర్ధ్వంచేను గ్రుడ్డికిఁ;
దినఁగా బెబ్బులికొసంగె దేహంబు నహో!
ఘనుఁడుగద! బోధసత్త్వుఁడు;
మనఁడాత్త్వికుఁడయ్యు విడక మానవసేవల్. ౨౬౬

కం. వెలుపల, లోపల, సమగతి
వలయును బ్రహ్మానుభూతి వడయుంగా, భా
సిలు పంచదారగోళీ
వెలుపల లోపలను నేకవిధి రుచిఁగొనమే! ౨౬౭

కం. పరికింపరాక పరులకు
ధరణీగర్భంబునందుఁ దాఁగిన గని నా
నరుఁ డే గిరిగుహాయందో
నిరతంబు సమాధిలో మునింగిన ఫలమే? ౨౬౮

గీ. పడయుదువు లెమ్ము! నిర్వికల్పకసమాధి
నలఁతితడవుల; నదియె లక్ష్యంబుగాదు;
సగుణనిర్గుణముల నిట్లు సమరసముగ
జీవి యనుభూతినందుటే శ్రేష్ఠతరము.” ౨౬౯

కం. అని తగ నుపదేశింపం
గ నరేంద్రుం డట్లు నిర్వికల్పసమాధిన్
మునుఁగం దలంచె నొకపరి;
ననయము గాలంబు వుచ్చె ధ్యానైకరతిన్. ౨౭౦

కం. ఒక దివసంబున నాక
స్మికంబుగా ధ్యాననిష్ఠ మెలఁగ నరేంద్రుం
డు కనంబడెఁ దలవెనుకల
నొకానొకటి దివ్యమైన జ్యోతి ఘనంబై. ౨౭౧

కం. క్రమముగఁ బెదపెద్దై యా
క్రమించె నాసాంద్రకాంతిరాశి; నరేంద్రుం
డమనస్కుండై యద్దా
న మజ్జనోన్మజ్జనము లొనర్చుచు నుండెన్ ౨౭౨

ఆ.వె. ఒక్కతూరి నఱచు; నొకతూరి నవ్వు; వే
ఱొక్కతూరి వెక్కి వెక్కి యేడ్చు;
ఆ నరేంద్రుఁ, డిట్లు లాఁగూడదశాంతర
ములను బొందెఁ బెద్ద ప్రొద్దుదాఁక. ౨౭౩

కం. అతఁ డొకదినమున "ధ్యాన
స్థితుండనైయున్న నన్ను స్పృశియింపు" మనన్
గుతుకమునఁ దోడిశిష్యుఁడు
కృతతత్కార్యుండుగాఁగ నేమందునికన్. ౨౭౪

మ. వడఁకెన్ వైద్యుతయంత్రమున్ గరమునన్
స్పర్శించినట్టుల్ గడు
న్గడు నాపాదశిఖంబుగా నొడలు; క
న్దమ్ముల్ పడెన్ మూఁత; ల

ప్పుడు బాహ్యస్మరణంబు మెల్ల మెలఁగాఁ
బోయెన్; సహాధ్యాయ శి
ష్యుఁడు ప్రాపించి సమాధినిష్ఠను సము
ద్ద్యోతిల్లెఁ దత్తుల్యుఁడై. ౨౭౫

౧౦. రామకృష్ణ నిర్యాణము

కం. మొలకెత్తి రామకృష్ణుని
గళంబున వ్రణంబొకండు క్రమముగ గడ్డై
బలపడి, వాచి, కడుంగడు
నలోకసామాన్యమైన వ్యథ నిడుచుండెన్. ౨౭౬

ఆ. వె. తెఱువరాక నోరు, తినరాక యన్నంబు,
గుటకపడక కొలఁది క్రోలు నీరు
నిద్రలేక తండు నీరసించియు మానఁ
బోక శిష్యతతికి బోధసేయు. ౨౭౭

ఆ. వె. పలుకఁబోయి యాఁగుఁ; బలుకుచు సగములో
మ్రింగిమ్రింగి బాధమీఱ మానుఁ;
గఱపవలయు దానిఁ గనుదోయితోఁ, బెద్ద
మూల్గుతోడఁ, గఱపఁబూనెఁ దుదికి. ౨౭౮

మ. కనుసన్నంగొని రామకృష్ణుఁ డటియుం
గై మోడ్పుతో భక్తిమూ
ర్తి నరేంద్రుండు; దదేకదృష్టిఁ గని నా
దివ్యర్షి చంద్రుండు; ఛా

త్రునిగాత్రంబున సూక్ష్మసూక్ష్మమగు నే
దోశక్తి యామాటకం
దని దూకుచుండెఁ జొచ్చె; వీడె నతఁడ
ద్దానన్ స్వబాహ్యస్మృతిన్. ౨౭౯

కం. ఆతఁడు దలఁతితడవులకుఁ బ్రా
క్స్మృతిగాంచె; దివ్యామృతంబు సేవించిన యు
ల్లతిమాత్రదర్శనీయ
ద్యుతితతిఁదోడం దదాస్యతోయజ మలరెన్. ౨౮౦

మ. భగవానుండగు రామకృష్ణుఁ డతనిన్
బాష్పోదకపూర్ణాక్షుఁడై
తగ వీక్షించుచు నిట్లు పల్కెను; "నరేం
ద్రా! అమ్మ నాసంచితం
బగు నాధ్యాత్మికశక్తు లన్నిటిని నీ
కై ధారవోయించి రి
క్తుఁగఁ జేసె న్నను; యావదాస్తియును నీ
కున్ సంక్రమించెం జుమీ! ౨౮౧

కం. విను! విశ్వశ్రేయోర్థము
వినియోగింపంగవలయు వీనినని జగ
జ్జననీచిత్తము; తుదిదీ
వన యిదె"యని యుంచెఁ గేలు వానితలపయిన్. ౨౮౨

కం. కనుచున్న యానరేంద్రుని
కనులఁ నీర్దిరిగెఁ; బలుకఁగా మాటయు నో
టను రాదయ్యెను; ముడిఁగెను;
వినయంబున శిరసువాంచి విరచించె నతుల్. ౨౮౩

గీ. రెండునాళ్ళకు రామకృష్ణుఁడు దనదు
నాత్మశోఁ బంచభూతంబు లానరేంద్రు
నాత్మమునఁ బంచభూతంబులందుఁ జేర్చె
నట్లు నెల్లరుగన నదృశ్యత్వ మొందె. ౨౮౪

కం. గురుదేవు నస్థిపాత్రను;
గురుదేవుసమూర్తి నట్లు గొనివచ్చి గుణో
త్తరుఁడు నరేంద్రుం డౌదల
ధరించి 'బేలూరు'నందు స్థాపనసేసెన్. ౨౮౫

కం. "గురుదేవుం డేగెను సూ
క్ష్మరూపమున లోకమెల్లఁ జరియింప జనో
ద్ధరణార్థం; బాతని స్థూ
లరూప మీయస్థిపాత్రలక్షణ మయ్యెన్." ౨౮౬

కం. అని సోదరశిష్యులఁ గని
"మనకిది పుణ్యస్థలంబు; మహీమండలికిన్
ఘనమైనసజ్ఞానకేంద్రము;
జనింత్రు కోటానకోట్లు జగదాప్తు లిటన్." ౨౮౭

గీ. అనిపలికి తోడిశిష్యాళి యనుసరింపఁ
బూని సన్న్యాసమును మంత్రపూర్వకముగ
నామఠమునందు జపతపోధ్యాననిష్ఠ
లాచరించుచునుండె నత్యంతదీక్ష. ౨౮౮

కం. అది లేదని యిది లేదని
మదిసం జింతిలక యాసమయమునఁ దమకే
య్యదిదొరకిన నదికుడుచుచు
సుదీర్ఘకాలము తపస్సుఁ జొక్కిరి వారల్. ౨౮౯

చ. అనయముఁ గోడికూఁతసమ
యంబున మేల్కని దివ్యనామకీ
ర్తన మొనరించి స్నాతులయి
ప్రాహ్ణమునందుఁ దపంబునందు వా
ర్మునిఁగెడివారు; ప్రొద్దుపొడు
పు న్నొకనాఁడును బ్రొద్దుగ్రుంకుట
న్నరయ; రొక్కప్పు డశ
నస్మృతి లేకయునుండె రక్తిచేన్. ౨౯౦

చ. అలఁదవిభూతి నాముఖప
దాంతము గాత్రమునందుఁ గావిచీ
రలుధరియించి కేల రుద
ఘాకలతావళముల్ వహించి మో

మూలఁ దగ బ్రహ్మతేజము స
ముజ్జ్వలతఁ దపమాచరించు వా
రలలశివానతారముల
రమ్యతఁబొల్చిరికన్నువిందులై. ౨౯-౧

౧౧. పుణ్యక్షేత్ర సందర్శనము.

కం. క్షితి నాసేతుహిమాచల
గతపుణ్యక్షేత్రములను గనుఁగొని తత్ర
స్థితదివ్యర్షుల దర్శిం
చ తదనుగ్రహమునొంద స్థిరచిత్తుండై ౨౯-౨

గీ. తొడరి గోధేనువును లేఁగదూడలట్లు
దన్ను వెంటాడు తన సహాధ్యాయగణము
నెట్టులెట్టులో! విడి యానరేంద్రుఁ డచట
భిక్షువృత్తినిఁగొని యాదిభిక్షువనఁగ. ౨౯-౩

గీ. పృథివి సంసారసాగరద్వీపమైన
వారణాసినిఁగాంచి ప్రప్రథమమందు
మోక్షకాంక్షుల ముంగొంగు ముత్యమైన
విశ్వనాథునిఁ బెద్ద సేవించె భక్తి. ౨౯-౪

సీ. రామరాజ్య "మయోధ్యఁ" బ్రాపించె ; దివ్యంబు
"బృందావనంబు" దర్శించుకొనియె
వలఁగొనెఁ బుణ్య" గోవర్ధనశైలంబు ;
జనియె "రాధాకుండమునకు"ఁ బ్రీతిఁ

ప్రఖ్యాతముగు "హరిద్వారంబు"నకుఁ బోయె;
నిలఁ గీర్త్యముగు "హృషీకేశ"మరిగెఁ
బరమపావనమైన "వైద్యనాథము"ఁ జేరె;
"బదరికావన"మందు బసనొనర్చె
గీ. రహిని "గర్ణప్రయాగ" "రుద్రప్రయాగ"
"శ్రీనగర"మన్న క్షేత్ర మీక్షించుకొనుచు
'వివిదిషానంద' నామంబుఁ బేర్కొఁ దాల్చి
యానరేంద్రుండు 'హస్తిన' కరుగుదెంచె. ౨౯౫

మ. భగవద్దర్శన మాచరించుకొనుచున్
భక్త్యున్నతిన్ బుణ్యని
మ్నగలన్ స్నానమొనర్చుచున్ సలుపుచున్
నానాతపశ్చర్యలన్
దగ దివ్యానుభవంబుఁ బొందుకొను చా
ర్తప్రాణి సంసేవయే
భగవత్సేవయటం మదిందలఁచుచుం
బైనించె దేశంబులన్. ౨౯౬

కం. నడచుచు నడచుచు నొకచో
బడలి తరుచ్ఛాయ నతఁడు పండెం జని యొ
క్కఁడు పీల్చుచున్న చిలుమును
నడిగెన్ ; వాఁడిక జరిగి యవ్వల కనియెన్. ౨౯౭

ఆ.వె. స్వామి! అంటరానివాఁడను ; మీరలు
పుణ్యమూర్తులయిన భూసురులరు ;
కలుషమంటు నాదు చిలుముగొట్టము ముట్టఁ;
గడఁగిరేని నద్ది కడుగరాదు." ౨౯౮

చ. అని పలుకన్ గ్రహింపకది
యాతఁడు గొంచెముదవ్వుపోయి నె
మ్మనమున "నీచరాచర స
మస్తమునన్ భగవత్స్వరూప మం
చనుకొని జాతిభేదముల
నంతముసేసియు సన్న్యసించియుం
గొన వెనుకాడితిం జిలుము
గొట్టమిసీ! యతినన్న సిగ్గుగన్. ౨౯౯

గీ. తరతరంబులనుండి చిత్తమునయందుఁ
బాఁతుకొని వేఱుదన్నెను వాసనాళి;
ఏతదున్మూలనంబు నెన్నెన్నొతూర్లు
సలిపినను జాక వెండియు మొలకలెత్తె." ౩౦౦

కం. అనితన్నుఁ దెగడికొంచును
వెనుకకు విచ్చేసి యీయవెనుకాడెడు మా
లని వేఁడి చిలుముగొట్టం
బును గైకొని కూరుచుండి పొగఁబీల్చి చనెన్. ౩౦౧

కం. చనుచుం జనుచు న్నొకపరిఁ
"దనకెది యీనాఁడయాచితముగ లభించుం
దినుదును దానిన"యని దీ
క్షనుగొని చనుచుండె నతఁడు గారడవిఁబడిన్. ౩౦౨

ఆ. వె. పెనముగాలె నేల బిట్టుఁగాలుచునుండె;
నిప్పుఁ జెఱుగుచుండె నిగిడి గాలి;
దారిడొంక లేని తావున నెట్టటో
దారిఁ జేసికొను చతండు నడచు. ౩౦౩

ఆ. వె. మండుచుండెఁ గడుపు; నెండుచుండెను గొంతు;
బొబ్బలెక్కె కాళ్లు పుండువాఱె;
నడుగుదీసి యడుగునిడఁజాలఁడయ్యెను;
నీడయేనిఁ దనకుఁ దోడు లేద. ౩౦౪

ఉ. అత్తఱి నాయతీశ్వరుఁడు
హత్తినబత్తిని రామకృష్ణునిం
జిత్తమునన్ స్మరించుచుఁ గృ
శించిన నాఁగకసాఁగె; వృద్ధుఁడై
లెత్తి యెవండొ? "ఆఁగుము న
రేంద్ర! నరేంద్ర!"యటంచుఁ బిల్చుచున్
నెత్తినిమూటఁతోడ నత
నిం దఱియంజని పల్కె నివ్విధిన్. ౩౦౫.

కం. "ఆఁకొన్నాఁడవు పాపము!
ఈకూటినిఁ గుడిచి, క్రోలి యీచన్నీటిన్,
జేకొనితగు విశ్రాంతిని
నేకడకేనియును బిదపనేఁగుము తండ్రీ!" ౩౦౬

కం. అని మాటనొసఁగి "నాకత
వినుతును బిమ్మటను; ముందు వేగఁగొనుము! భో
జన;మింతలోనవచ్చెద"
నని క్రమ్మఱ రాకయేఁగె నాతం డెటకో! ౩౦౭

కం. అమృతంబు నారగించిన
క్రమంబున నరేంద్రుఁ డపుడు గజబలుఁడై చి
త్తమునందు రామకృష్ణు మ
హిమంబుఁ గొండాడుకొంచు నేఁగెను బైకిన్. ౩౦౮

ఆ.వె. ఆఱవయిచి తీరమందుఁ గౌపీనంబు
స్నానమాడ నొకట నది మునింగె;
లేచిచూచుసరికి లేదయ్యెనయ్యది;
యపహరించె దానిఁ గపియొకండు. ౩౦౯

కం. తలపాగా రచియించును;
వలెవాటుగఁదాల్చు బుజముపైకి; మెడను దా
వళమట్లు వ్రేల్చుఁ; జుట్టును
మొల; కీయక యాతఁ డెంత మ్రొక్కుచునున్నన్. ౩౧౦

కం. కడ కతఁడు విసివి కానలఁ
బడి నిరశనవ్రతిఁబూని పయనమయి చనఁగా
నడిబాట నతనికంటం
బడె నాకౌపీన; మెట్లువచ్చెనో? యటకున్. ౩౧౧

గీ. ఆతఁ డుత్తరదిశ నమ్మహాహిమాద్రి
యాత్రలుముగించి పొంది దివ్యానుభూతిఁ ;
బూర్ణయాత్రనుగావింప బుద్ధిపొడమి
పయనమయ్యెను దక్షిణాపథమునకును. ౩౧౨

విగ్రహారాధనము (౧

ఆ.వె. నిగురుగప్పినట్టి నిప్పుచందంబునఁ,
బడగముడిఁచికొన్న పామువోలెఁ,
గావిపుట్టములను గట్టి క్రుమ్మఱ గుప్త
తేజుఁడతఁడు దేశదేశములను. ౩౧౩

గీ. సురఝురము పిచ్చిగుంటను దరిసినట్లు
జంగమంబైన తీర్థ మాస్వామి పూజ్య
పాదుఁడు నరేంద్రుఁ డరిగెఁ దత్ప్రభునిపుణ్య
భూతి నాళ్వారుసంస్థానమునకు నంత. ౩౧౪

గీ. ఆపురీవీథి విచ్చేయు నతనిఁ గాంచి
బింబిసారుని పురరథ్య వెడలుచున్న
బుద్ధదేవుని స్మరియించి పూర్ణభక్తిఁ
బూజసేసిరి కరపద్మములను బ్రజలు. ౩౧౫

కం. కనుఁగొని మఠమొక్కం డం
దుసికిసిఁగొనియుండ నొక్కరొక్కరె తద్ద
ర్శనమునఁ గృతార్థతంగొన
ననిశం బరుదెంచుచుండి రా యతికడకున్. ౩౧౬

సీ. వ్యాఖ్యాన మొనరించు నరఁటిపండొల్చిన
ట్లాపనిషదరహస్యములు విప్పి;
పరవశుండయి చేయు భజనలు పాడుచుఁ
జైతన్యముఖభక్తజనుల పాట;
లతిలోకగతి నుపన్యసియించుఁ దా శ్రుతి
స్మృతిపురాణైకవాక్యతఘటించి;
గాలించి పైకెత్తుఁ గ్రైస్తవ మ్లేచ్ఛుల
సిద్ధాంతములలోని చేవయెల్ల;
గీ. రామకృష్ణుని మహిమను వర్ణనము సేయు;
సకలమతముల సామరస్యమును జాటు;
స్వానుభూతి నివేదించు నా యతీంద్రుఁ
డెల్లజను లుల్లమందు సముల్లసిల్ల. ౩౧౭

కం. ఒకఁడే దైవము ప్రాప్యం;
బొకటే వర్ణంబు; జాతియొకటే; సర్వం
బొకటె; యని "నేహ నానా
స్తి కించన" యటన్న శ్రుతి నదికె నతఁ డెదకున్. ౩౧౮

శా. ఆకారంబున మీనకేతనుఁడు, వి
ద్యారాశి వాగ్దేవి, ప్ర
జ్ఞాకౌశల్యమునందు గీష్పతి, సమం
చద్గీతరాగంబునన్
బైకాగ్రేసరుఁ; డాంగ్లవాక్ప్రణులలోఁ
బ్రాచార్యవర్యుం; డెవం
డాకర్షింపఁబడండు వాని సదుప
న్యాసంబు నాలించినన్ ? ౩౧౯

సీ. మురళీధరుని గానమును విని ముగ్ధలై
వివశలై పఱతెంచు వ్రేతలట్లు
వత్సభూపతి ఘోషవతిహృద్యగీతికిఁ
జెవులూఁచు మదగజశ్రేణులట్లు
అలమహాశ్వేత వీణారావ మాలించి
క్రేళ్ళుదాఁటుచుఁ బోవు లేళ్ళులట్లు
అహితుండికుని శ్రావ్యమైనట్టి నాగస్వ
రమునఁ బైకుఱుకు సర్పంబులట్లు

గీ. నరనరేంద్రుని ధార్మికప్రవచనంపు
వార్త నాత్మక్రియాకలాపములు మఱచి
జనులు తండోపతండముల్ వెనుదిరుగక
యెండనక వాననాక, వత్తెల్లితఱుల ౩౨౦

గీ. ఇక్షుఖండంబు మిసిరెడు నీఁగలట్లు
సురభికుసుమంబు మూఁగు బంభరములట్లు
ఆ మహాత్మునిఁ జుట్టి యహర్నిశంబుఁ
గ్రోలుచుండిరి వాని వాక్సుధలు జనులు. 3_౧౧

శా. ఆయూళ్వారు ధరాధినాథుని యమా
త్యాగ్య్రుండు దివ్యశ్రీ దే
శీయుఁ డ్స్వామిని విన్న స్వప్రభుని నా
స్తిక్యంబు నిర్మూలమై
శ్రేయంబొందునటంచు నెంచి, కొని తె
చ్చెఁ డ్స్వామి దర్శింపఁగా
నా యుర్వీపతి వచ్చి జోతలిడి
మర్యాదఁ డ విందించుచుఁడ. 3_౨౨

కం. "మీరలు లెస్సగఁ జదివిన
వారఁట; మీ చేయరాని పనియుండదఁ; యీ
తీరునను నీచమూచనఁ
బ్రారంభించితిరి గౌరవంబడుగంటఁడ 3_౨3

గీ. కావు గృహస్థవి; కుంటివిగావు నీవు;
మల్లమర్త్యండనట్లుండి మాన ముజ్జ
గించి క్షుమ్మ్యుఁడని యేవగించుకొనరె ?
కాయకష్టంబుచే బ్రదుకంగ రాదె ? 3_౨౪

గీ. ఈయమమాయికలోకంబు నిట్లుగాని
మోసపుచ్చంగరాదంచుఁ బూనుచుండ్రు
పలువు రాషాఢభూతులు; వారివంటి
వార లోకవేళఁ గాకపోవచ్చు మీరు." 3. ౧౫

ఆ.వె. అనుచుఁ గరుడువాఱినట్టి నిర్లక్ష్యభా
వమునఁ దన్ను దిర్చి పలుక నెవఁడు
సాహసించునంచు సరవి దేవానాంప్రి
యుండు వలికెఁ గొదుకకుండ లవము. 3_౧౬

మ. యతి యాలించి తదీయవాక్యమనె "రా
జా! ముందువాక్రువ్వు; మా
తతమోహంబున రాజ్యనిర్వహణతం
ద్రాళుండవై భోగినీ
తతితోఁ ద్రాగుచు నాడు చెందుకుఁ బ్రజా
ద్రవ్యంబు వెచ్చింతువా ?
మతిమంతుండవు; కాయకష్టమున సం
పాదించితే యీసిరిన్ ? 3_౧౭

కం. అని వెనుకాడక పలుకఁగఁ
జనులందఱు చూచి స్వామిసాహసమును ద
మ్మును గోపగించునో ఱేఁ
డనుకొని చేష్టుడిగియుండ యతి కాతఁ డనెన్. 3_౧౮

కం. "నాయిష్టంబది; పరులు మ
దీయచరిత్రంబుఁగార్చి యేలతడవ? నా
శ్రేయస్కరమేదో! యెఱుఁగుదు"
నా యతియని నాజవాబు నదియే నీకున్. 3౨౯

మ. నినుయాచింపఁగ రాను; నీవలనఁ గా
నిన్నేనిఁ గైకోను బో!
తృణముల్ మేరునగంబు నాకు నౌకరీ
తిందోఁచు; సన్న్యాసి; ధా
త్రి నినుంబోలిన మత్తచిత్తులకు బో
ధింపంగ గుర్వాజ్ఞఁ గై
కొని సంచారమొనర్తుఁ; గాయసుఖముల్
కోరంజుమీ! నీవలెన్. 330

ఆ.వె. అత్తచేయుదాని కారళ్లు లేవు; పా
తకము లేదు పెద్దతలలకంద్రు;
నిన్నెదర్చి పలుకనేరమి నీప్రజ
సాఁగుచుండె నీదు నాగడంబు. 33౧

కం. ఓయీ! రంధ్రాన్వేషము
సేయకు; మేపుట్ట నెట్టిచిలువగలదో? క
ట్టా! యదిబుస్సని లేచిన
దూయంగావలయుఁ గాలు దుందుడుకు మెయిన్." 33౨

కం. అని కోపంబును హాస్యం
బును సమముగ నేళవించి బుధవరుఁ డాడన్
జనపతి ముడింగి తెలివిగ
క్షణమూరకయుండి తత్ప్రసంగము మార్చెన్. 333

సీ. "స్వామిజీ! కాదె మౌర్ఖ్యంబు? ప్రాణశూన్య
విగ్రహంబులఁ బూజఁ గావించు క్రమము;
క్రైస్తవమహమ్మదీయు లీకరణి విగ్ర
హప్రతిష్ఠార్చనములు సేయర నిజంబు. 33౪

శా. ఓతప్రోతముగా జగంబలమి తా
నొప్పార నీశుండిలన్
రాతిన్ రప్పను గట్టెఁ గఱ్ఱను సమా
రాధించు నేలా? జన
వ్రాతం బెట్టులు? మ్రొక్కుఁ బుణ్యసతి వి
శ్వస్తం, దనుం బోలుచుం
బ్రాఁతిన్ వర్ధిల్లుమన్న రీతి ఫలలా
భంబౌఁగదా! వారికిన్. 33౫

సీ. అనవుడు నరేంద్రుఁ "డితనికి నాణెఁ దాకు
బోధఁ గావింతు" ననుకొని ముందుసూచి
గోడపయిఁ వ్రేలుచున్న యాక్షోణినాథు
చిత్రపటమును దెప్పించి చేతఁ దాల్చె. 33౬

సీ. సేవకులఁబిల్చి "మీరు నిష్ఠీవనంబు
సేయుఁడీ కాగితపుబొమ్మఁ; జేయు కిట్టు
లొండొరులమోములను జూచుచుంటి రేల?
కొదుకుకొంద్రేల? మదినేల గొణుగుకొంద్రు? ౩౩౮

గీ. దీనునన్నాఁడు మీధరాధీశ్వరుఁడని
తటపటాయించుచుంటి; రాధరణివిభుని
స్వస్వరూపంబుగాదిది; ప్రాణహీన;
మిందు నుమియంగఁ బిర్వీకదేల మీకు? ౩౩౯

చ. అనవెఱఁగంది పెగ్గడ "మ
హాత్మ నరేంద్రునిఁ దన్ను ఱేఁడు ము
న్వెనుకలుసూడ కల్కమొయి
బెట్టిదముల్ పలుకాడునేమొ! దు
ర్వినయమొనర్చునేమొ!" యని
భీతివడంకు "చిదేమి! స్వామి! మా
జనపతిపూజ్యచిత్రమును
జన్నెపొనర్పగదూష్య మీక్రియన్?

కం. "నావిష్ణుః పృథివీపతి"
నా వినుచున్నాము; భూమినాథుని చిత్రం
బావిష్ణుచిత్రమేకద!
దేవర! పాపక్రియోపదేశ ముచితమే?" ౩౪౦

మ. పలుకంగానిటు లాయమీంద్రుఁ డసియెన్
"త్వద్రాజచిత్రం బిటన్
మలినీభూతమొనర్ప మైలవడునే
క్ష్మాజాని? దూషించు మి
మ్మలుకంజూచునె? చంపవచ్చునె? త్వదీ
యస్తోత్రముల్ కాని పూ
జలుగానీ కొని సంతసంపడిన యా
చందంబు మున్గంటిరే ? ౩౮౧

ఆ.వె. రాతివిగ్రహమునఁ బ్రాణంబు లేనట్లు
చిత్రమునకు లేదు జీవితంబు;
అయిన మీరు దానినర్చింత్రు భక్తిప్ర
పత్తులలర" నంచుఁ బ్రభువుఁగాంచి. ౩౮౨

శా. "రాజా ! చూడుము ! నీదుసేవకులు చి
త్రంబున్ విలోకించి నిన్
బూజల్ సేసినయట్లుచేయుదు; రొక
ప్డున్ దానినిర్జీవపున్
నైజంబెన్నరు; దానికెట్టియవమా
నంబున్ సహింపంగఁబో;
ర్వ్యాజైనంబడనీక కాతు రనయం
బుం త్వత్పరోక్షంబునన్. ౩౮౩

గీ. విగ్రహంబులఁ బూజఁగావించువార
లీశ్వరుప్రతీకమని దాని నెంచుకొంద్రు
దానికర్పించునర్చలు "దైవతంబు
స్వీకరించున"యని విశ్వసించుచుంద్రు ౩౮౪

కం. ఓతప్రోతముగ సమా
మ్నాతుండగు నీశ్వరుండు నానాప్రతిమా
వ్రాతమున నేలయుండం?
డాతనియర్చనమె విగ్రహారాధనన్. ౩౮౫

కం. ఏరూపముతోడ నలం
కారంబులుగానఁబడ్డఁ గాంచన మొకటే!
ఏరూపునఁదోఁచిన వే
ర్వేఱయి యీశ్వరుండొకండె విగ్రహములలోన్. ౩౮౬

కం. "ఎవరేగతి భావించిన
నవుదును గ్రాహ్యముగ వారికారూపముతో
భువి"నంచును భగవంతుం
డు వచించెను గీత నర్జునున కిదివినరో! ౩౮౭

కం. ప్రవచింపఁగ నిర్విఘ్నమున
నవనీనాథుఁడు గరద్వయము మోడిచి "నా
యవివేకము మన్నింపుము!
తవిలితిఁ బాశ్చాత్యమోహతంతువులందున్. ౩౮౮

కం. జనుషాంధుఁడనగు నాదగు
కనుఁగవఁదెఱచితివి; స్వామి ! కాకుండిన నే
మునిఁగెడివాఁడను బాపా
బ్ధిని; నీ యీ ఋణము నెట్లుదీర్చఁగల నిఁకన్ ? ౩౪౯

కం. అని చరణంబుల వ్రాలఁగఁ
దనదర్పముకరఁగి, యతియుఁ దలఁగేలిడి యా
జనపతితో " మన్నించును
నిను భగవంతుం డాతనిం గొలువు"మనెన్. ౩౫౦

టూరీఘాట్ స్టేషను ౨.

కం. కానీ లేకయుఁ గరమున
నానాయాత్రలనతం డొనర్చు చొకతఱిన్
బూనికిని రాజపుత్ర
స్థానమునఁ బ్రయాణకంబు సలుపుచునుండెన్. ౩౫౧

కం. మలమలమాడ్చుచుఁ బెనుమం
టలముకరణి నేలనెల్లఁ, గడు వేఁచుచుఁ బ్రా
ణులఁ బేలగంజలను వలెఁ
జెలరేఁగె నిదాఘమంతఁ జెరగుచు నిప్పుల్. ౩౫౨

కం. వడఁదాకి యెండిగొంతులు
పుడమింబడెఁ బెక్కుజంతువులు గనుఁగొని న
ల్లడల మరీచికలను జల
తడాగములటంచు బ్రమసి తఱియఁబఱచుచున్. ౩౫౩

కం. సురగాలి దుమారంబును
గరమరుదుగ రేఁపి నాసికాకర్ణములం
జొరఁగా నుక్కిరి బిక్కిరి
పఱచుచుఁ గలఁచెం బ్రయాణపరులను రథ్యన్. ౩౯౪

గీ. అట్టి వేసంగి మట్టమధ్యాహ్నమందు
స్వామి పయనించు చోకనాఁడు ధూమశకటి
'టూరిఘాట్టున'డిగి నిరాహారుఁడగుట
డీలువడియుండెఁ గాల్దియఁజాలకుండె. ౩౯౫

గీ. పంచపాత్రెఁడునీ ర్విక్రయించుచుండి
రొకయణా వెల; కాస్వామినికటమందు
నెజ్జనేగాని లేద; నోరెండుచుండె
నుస్సురనుకొంచు నందాతఁ డొరిగె నేల. ౩౯౬

గీ. వచ్చి యమకింకరుసఁబోని భటుఁ డొకండు
'వలదుపండంగసీటు' నంచు వెలలవడఁచె
సదనముంగాచు నీచంపు శ్వాన మదియె
దొరనటంచును దర్పంబుతో మొఱుంగు. ౩౯౭

గీ. విస్ఫులింగంబులట్టులు బెట్టిదముగ
మండుచుండినరాళ్లతో నిండియున్న
బయలునం గూరుచుండె నాభవ్యతముఁడు
పండునిప్పులకొలిమిఁ గూర్చుండినట్లు ౩౯౮

గీ. స్వామిసామీప్యమునఁ దరుచ్ఛాయయందుఁ
బురుషుఁ డొకరుండుగూర్చుండి మూటవిప్పి
భోజ్యములనారగించు చంబువులఁ గ్రోలి
త్రేన్చుకొంచును స్వామిజీదెసకుఁ జూచి. ౩౫౯

గీ. "తిండియుం దీర్థమును లేక యెండియెండి
యుగిరిచచ్చెదు కాఁబోలు! నీయతులకుఁ
బ్రాప్యమగుమోక్షమం"చు నప్రాజ్ఞతముఁడు
కృపణుఁ డొనరించె బిట్టవహేళనంబు. ౩౬౦

గీ. క్షుత్పిపాసార్తికిందోడు క్షుద్రభటుని
ధూర్తవర్తన, దానికితోడు మెండు
మందుభువి, వీని లెక్కింపకుండు నాతఁ
డీ యధమువహేళనంబు లక్ష్యించునొకొ! ౩౬౧

ఆ.వె. "సదుమువంటి కష్టపడి కూలిసేసినఁ
గడుపునిండఁగూడదుఁ గుడుతువుగద!
జోగివేసమూని సోమరిపోతవై
తిండిలేక చచ్చుచుండె దేల?" ౩౬౨

కం. అని మరియుఁ దెగడఁగా దూ
షణభూషణధిక్క్రియావిజయిగావుట నా
ఘనుఁడు మారకుండె వినుచుఁ;
శునకము మొఱుఁగంగ నేన్గు క్షోభిల్లు నొకో! ౩౬౩

మ. అలభక్ష్యంబులు, భోజ్యచోష్యములు, లే
హ్యంబుల్ కడుం బేయముల్
గలపళ్యంబు శిరంబునందునిచి యొ
క్కండెవ్వఁడో? యెల్లది
క్కులు వీక్షించుచు వచ్చి స్వామికడకున్
గుర్తించి పెన్బత్తి సాఁ
గిలి చిత్రాసనమున్ భువింబఱచి ని
క్షేపించి యాపళ్లెమున్. ౩౬౮

ఉ. "స్వామి యనుగ్రహించి నను,
సాపడుఁ"డంచును దోసిలొగ్గఁగా
నామహనీయుఁ డద్భుతము
నందుచు "భద్ర! యెవండవీవు? ని
న్నే మునుజూచియుండ; నను
నెవ్వరిగా భ్రమియించినావొ? యీ
గ్రామము కేను గ్రొత్తసుమి!
కావునఁ బొ"మ్మన నాతఁ డిట్లనెన్.

శా. "దేవా! నేను మిఠాయివర్తకుఁడ; రా
త్రిన్ నాకుస్వప్నంబులో
దేవోత్తంసుఁడు రామచంద్రుఁడు దయో
త్సేకుండు ప్రత్యక్షుఁడై

ఏవంరూపుని నిన్నుఁగన్పఱచి "నా
యీభక్తునిఁ దృప్తిపా
సానైవేద్య భుజింపఁజేయు"మని యా
జ్ఞాపించిపోయెన్ నన్ ౩౬౬.

కం. కల కల్లగదా! యనుకొని
చలింపక శయింప మరల స్వప్నమువచ్చెన్
దొలివలెనె; బద్ధకించితి
మెలఁకువగొని; యెవఁడో? కేల మెయిఁదట్టెన్ నన్ ౩౬౭

గీ. భగవదాదేశమియ్యది వాస్తవముగ
దాఁటరాదంచుఁ గైమోడ్చి తానమాడి
దాల్చిధౌతంబు వండి పదార్థములను
దెచ్చితి; భుజించి ననుఁబ్రసాదింపుఁడయ్య! ౩౬౮

గీ. అనుచు బ్రతిమాలఁగా స్వామి యాలకించి
రామచంద్రుని దివ్యదర్శనముకలిమి
ధన్యుఁడగు వానినిం దాఁకి తలఁచి తన్ను
ధన్యునిగ నారగించెఁ బదార్థమెల్ల. ౩౬౯

ఆ.వె. అవిరతంబుఁ దన్ననన్యభక్తినిఁ గొల్చు
భక్తకోటి కొంగుఁబసిఁడియగుచు
నేడుగడయునగుచు నెపుడు యోగక్షేమ
మరయుచుండు దైవ మనఁగవినమె? ౩౭౦

కం. ఈదృశ్యంబును గాంచుచు
నాదిక్కున నిలిచియున్న యామూర్తిఁ జెదం
బ్రాదుర్భూతవివేకుం
హై "దోసముసైఁపు"మని తదంఘ్రులవ్రాలెన్. ౩౨౧

క్షేత్రీనగరము. ౩

ఆ. వె. యాత్రసేయుచాతఁ డాదేశమందున్న
క్షేత్రినగరమున వసించెఁ; బ్రజలు
దినదినంబుఁ దదుపదేశార్థమరుదెంత్రు
పండ్లగంపకడకుఁ బఱచునట్లు ౩౨౨

గీ. కంచుగీసినగతి వానిగళము మ్రోఁగు;
నన్ని వేళల శ్రోత్రపేయముగఁ బాడు
చిలను బుంభావభారతి యాతఁ డనఁగ
సంతతము ధర్మబోధలు సలుపుచుండు. ౩౨౩

ఆ. వె. మంత్రబద్ధులట్లు మాటాడ రెవ్వరుఁ
గదలిపోరు; వానికడనెయుండు;
రిద్ది నిద్రవేళ, యిద్ది భోజనవేళ,
యిద్ది స్నానవేళయని ననక. ౩౨౪

ఆ. వె. అరుగుదెంచువారియం దొక్కరుండేని
స్వామిభిక్షఁగూర్చి పలుకఁడయ్యెఁ;
జద్దితిన్నపడఁతి స్వపతియాఁకలిగూర్చి
తెలుఁగఁదన్నమాట సరిపడంగ. ౩౨౫

గీ. చర్మకరుఁడొక్కఁ డీరహస్యం బెఱింగి
స్వామిదర్శించి తనజాతి స్పష్టపఱచి
"వంటఁ జేయింతు బ్రాహ్మణప్రవరుచేత
భిక్షఁ గైకొండు! నాకుఁ దృప్తిగ" నటంచు ౨౧

మ. ప్రతిపూలంగ యతీశ్వరుండనియె "స
ర్వంఖల్విదంబ్రహ్మ" యన్
శ్రుతి బోధించు "చితండు పంచముఁడు; వి
ప్రుండితఁ" డన్ భేదమున్
మతిఁ బాటింతునె? నీవ వండికొని తె
మ్మా! శంకలందక్క" యం
చతఁ డొప్పించిన మైలకూడు దినె, బ్ర
హ్మజ్ఞుం డమూఢృక్షుఁడే! ౩౨౨

కం. ఎఱుఁగంగవచ్చు క్షేత్రీ
పురపతి కా స్వామిఁ గూర్చి; పోయియతని నా
దరపూర్వంబుగ వేలుపుఁ
గరణిం దోడ్తెచ్చి పూజఁ గావించెఁ గడున్. ౩౨౩

ఆ.వె. అడుగులొత్తె; నుదికియూఱువైచెను శాటి;
స్వయము మోసి తెచ్చి పఱచెఁ బాన్పు;
మహితభక్తిఁ దత్కమండలువుం దోమెఁ;
దొడిగెఁ బాదుకలను బుడమిఱేఁడు. ౩౨౪

ఆ.వె. భర్తమించిభార్య; భార్యను దా మించి
భర్త స్వామిఁ గట్టి భక్తితోడ
సహరహంబుగొలుచు చాతని యుపదేశ
మమృతరసమునట్టు లానుకొనిరి. ౩౮౦

ఆ.వె. స్వామి మెచ్చి వారిభక్తికి నారాజు
వాంఛితంబెఱింగి పాణిపద్మ
మతనిశిరసుపైని నాన్చి "పుత్రోదయ
ప్రాప్తిర" స్తటంచు వరమొసంగె. ౩౮౧

గీ. "వివిదిషానందుఁ"డా మహీంవిభునిప్రార్థ
నముసఁ దా 'వివేకానంద"నామమొందె;
నామరూపంబులప్రధానంబులైనఁ
గోవిదులు భక్తహృత్ప్రీతిఁ గూర్తురిట్లు. ౩౮౨

కం. చనుచుండ నొక్కపరిఁ గా
ననమునఁ బులియొక్కఁ డాపునకు నెదురయ్యెన్
అనుకొననో? "వచ్చెఁబులి"ని
చనియెం బెడదారి నతసుచక్కం గనుచున్. ౩౮౩

ఆ.వె. "శివునియాజ్ఞ లేక చీమేనిఁగుట్టద"
టన్నసూక్తి సత్య మక్షరాల;
నరునిఁగాంచి మీఁది కుఱుకక వ్యాఘ్రంబు
పరుగువాఱెనన్న నరిదియొక్కొ? ౩౮౪

ఆ. వె. జయపురంబు, నాబుశైల, లీమ్డి, భూజ
నగరపుణ్యపత్తన, మహిసూర,
కొచ్చిదేశములను గోర్కెమైఁగనుచు రా
మేశ్వరమున కాతఁ డేఁగెఁ బిదప. ౩౮౫

దక్షిణయాత్రలు ౪.

మ. తొలిజన్మంబులపాపముల్ కడుగు సే
తుస్నానముం జేసి, బి
ట్టైలమిన్ సైకతలింగదైవతము, రా
మేశాఖ్యు, మాజానకీ
లలనాప్రాణపతిప్రతిష్ఠిత, మన
ల్పంబైనభక్తిన్ సమ
ర్చలుగావించి యతీశ్వరోత్తముఁ డెదం
బ్రాపించెఁ బెన్హర్షమున్ ౩౮౬

ఆ. వె. కడలికరుడులీఁది 'కన్యాకుమార్యగ'
మునకు నచటు గడలిపోయె నతఁడు;
సరవి దుస్తరంపు సంసారసాగరం
బీఁదినట్టిఁ డేది యీఁదలేఁడు ? ౩౮౭

ఆ. వె. అతఁ డమ్మవారి నర్చించి యచ్చటి
జలధితీరగండశిల వసించి
తనకు దారినడుమ ననుభూతమగు లోక
వృత్తమును స్మరించి యిట్లనుకొనె. ౩౮౮

చ. చిలుకలవోలె శాస్త్రము వ
చించినపల్కులె యెల్లకాలముం
బలుకుచు స్వానుభూతి యణు
మాత్రముఁగానక తారు పట్టుకుం
దెలుసకు మూఁడుకాళ్ళని ప
దిం బదిగాః బిడివాదమాడు మూ
ర్ఖులగు మతాధికారులఁట!
రోఁతగదా! మతధర్మరక్షకుల్. ౩౮౯

మ. అడుగంటెన్ మనభారతీయమగు వి
ద్యల్; పుచ్చిపోయెన్ గడు
స్వధర్మంబును; వేషభాషణములున్
బాశ్చాత్యలోకంపుఁ బో
కడలన్ మైలపడెన్; సమస్తజనల
క్ష్యం బర్థకామంబులై
పెడదారింబడె; బూతిగంధియయి యీ
విశ్వం బిసీ! కన్పడున్. ౩౯౦

మ. తినఁగామూఁగుచు నెంగిలాకులపయిన్,
దీర్ఘంగఁ బెన్దప్పినిం
జనుచున్ సీ! గవులూఁబుగుంటలకు, వృ
క్షచ్ఛాయలంబండు చెం

డను వానన్, మెయిఁజింకిపాఁతలను పూని
నంబెట్లొ! రక్షించుకొం
చును జీవించెడి పేదలం గనఁగఁ జిం
చుం దుఃఖ మీందమున్. ౩౯౧

గీ. సప్తభూమికమైన ప్రాసాదములును,
బంచభక్ష్యాన్నములు, జిల్గువలువపిండుఁ,
గడిఁదిసిరిసంపదలుగల్గి యడరువార
లెఱుఁగఁబోవర వీరు సోదరులటంచు. ౩౯౨

సీ. ముక్కారుఁబండుభూములు పచ్చగడ్డియు
మొలవని చవిటిపఱ్ఱలుగ మాఱెఁ;
ప్రాణికోటులకు జీవనములిచ్చుచునుండు
వారిదశ్రేణులు వట్టిపోయె;
బండ్లకొలంది సెప్పట్లఁబండులనీను
చెట్లమొత్తంబుల చేవదగ్గెఁ;
బిదికినఁగడవల పెచ్చుగాఁబాలిచ్చు
నెల్లయాలపొదుంగు లెండిపోయె;

గీ. నోషధులశక్తియుడుగంబె నూచముట్టు;
దీసె విజ్ఞానవాహిని తేమమమిగుల;
నానవాలునుగాన్పింప కాఱిపోయె
బొత్తిగా దేహాబలరేఖ భూజనులకు ౩౯౩

గీ. అక్షరాస్యులు నూట దశాంశముండి;
రుండె వేయింట మెఱియ యొక్కఁడుమాత్ర;
గలఁడు గండరగండఁ డొకండు కోటి;
భరతఖండంబు క్షయరోగిపగిది నుండె. ౩౯౪

మ. ఘనశిల్పంబుల,ఁ దత్త్వశాస్త్రమున, సం
ఖ్యాశాస్త్రమందున్, రసా
యనతంత్రంబున భూఖగోళముల, వై
ద్యంబందు, నిట్లన్నిటన్
గనె లోకోన్నతి భారతంబు మును; లో
కాలోకముల్ దాటిపో
యెను దత్కీర్తి; యదృష్టరేఖ యిపు డీ
స్సీ! మాసిపోయెం గదా! ౩౯౫

గీ. తమకు సేవకు వలసినంతగనె యలఁతి
యలఁతివిద్యల నేర్పింతు రాంగ్లవిభులు;
"మాటలకుఁగన్నతల్లియు మాఱుదల్లి
పెట్టున" కటన్నగతిఁ గానిపింత్రు వారు. ౩౯౬

శా. చాలున్ మూలయు లేని
సాంఘికదురాచారంబులే యయ్యోఁబో
మేలుంబంతులు జాతిక భగతభూ
మిం ; దత్పరోవృద్ధికిన్

ఆలోచింపఁగ వేరుపుర్వులు మతా
ధ్యక్షుల్ ; పురోభాగణం
బేలా ! పెద్దలు ? దయ్యముల్ కరణి నెం
తేఁ బట్టి పల్లార్చెడిన్. ౩౯౭

సీ. నఖశిఖాంతంబు మార్చె హైందవు నెల్లఁ
బ్రాఁకి పాశ్చాత్యసభ్యత వ్యాధివోలెఁ ;
ఐహికార్థికదృష్టి కోల్పడెను ; దానఁ
స్వార్థచింత విశేషించె నవధిఁగడచి ౩౯౮

గీ. స్వస్వరూపంబు మఱచిరి భారతీయు
లకట ! స్వాత్మస్వరూప మనర్ఘమంచుఁ
దృష్టులంటిరి పాశ్చాత్యు లీయువురికని
గనులు దెఱపింపవలెఁ గలికమును వేసి ౩౯౯

కం. అన్నట్లు స్మృతికివచ్చెను ;
మొన్న "అమెరికా"ఖ్య దేశమునను "షికాగో"
యను నగరిఁ బ్రపంచమతస
భ నడిపింతురని వింటిఁ బత్రికవల్లన్. ౪౦౦

మ. అదిగో ! సాగరుఁ డూర్మిహస్తముల
నాహ్వానించుచుండెం బ్రతీ
చ్యదిశాయాత్రకు నన్ను ; విశ్వమతస
భ్యశ్రేణిలో రామకృ

ష్ణుదయుఁ డ భారతధర్మదుందుభి నభి
ష్టుత్యంబు మ్రోగించి త్రి
ప్పుడు నానాఁటికి నాస్తిసంస్కృతికిఁ ను
ద్బోధించి పాహంగుల్ఁడ. ౪౦౧

సీ. చిల్లిగవ్వేనియును నాదు చెంత లేద ;
అమెరికాదేశమున కెట్టు లరుగఁగలను ?
బిలిచె రత్నాకరుఁడు నన్ను వెఱపదేల ?
కలదు నా తల్లియగు రత్నగర్భ మరియు." ౪౦౨

సీ. అనుకొని ముగించుకొని తీర్థయాత్ర నంతఁ
జెన్నపత్తనమునకుఁ విచ్చేసె నతఁడు ;
తరణి దర్శనమునకయి తమ్ములట్లు
తనుఁ బ్రతీక్షించు ప్రజల సంతసము పఱుప. ౪౦౩

సీ. అపరశంకరుఁడని పండితాళి పలికెఁ ;
బామరగణంబు "పైల్వానుస్వామి" యనియె ;
యూవతము "మన్మథస్వామి' యనుచుఁ బొగడె;
వాని విద్యాబలాంగసంపదలు గాంచి. ౪౦౪

కం. అమృతంపుజల్లు పగిదిని,
హిమాంబుపూరంబు కరణి, నేతదుపన్యా
సము కంఠమాధురియు, వా
క్చమత్కృతియుఁ గలిగి తద్ద శ్లాఘ్యంబయ్యెఁ. ౪౦౫

కం. "తెలిసియుఁ దెలియ కహర్నిశ
ముల సలుపు సమస్తపాపములఁ దొలఁగింపన్
దలఁపుము! రేపును మాపును
నలసతఁ గ్రమముం ద్యజింప కాపరమేశున్. ౪౦౬

కం. కొనిపోవుఁ బ్రాచ్యసభ్యత;
జనుధర్మాశ్రయత నీశసన్నిధి; కనుపున్
వెనుకకుఁ బ్రతీచ్యసభ్యత
ఘనార్థకామైకబద్ధ గావుట సతమున్. ౪౦౭

గీ. శ్రీపరాత్పరుసాక్షాత్కరించుకొనఁగఁ
దివిరి దగ్గఱిదారినిఁ దెలుపునట్టి
మతమె యత్యుత్తమంబైనమతము సుమ్ము!
అనుసరింపుము! తద్ధర్మమును గ్రహించి. ౪౦౮

గీ. కడుపుఁ జంకకుఁ దగిలించి పుడమినాల్గు
చెఱఁగులందు యథేచ్ఛఁ గ్రుమ్మఱుము; కాని
వేషభాషాప్రవర్తనల్ వీడకోయి!
వీడెదే మానవత్వంబె వీడు నిన్ను. ౪౦౯

గీ. జ్ఞానముంబట్టి యుచ్చనీచతలు గలుగుఁ
గాని కేవలజాతిచేఁ గాదు! కాదు!
కాన గర్వోన్నతంబు నీదైన చూపుఁ
గ్రిందికిం దింపి సామాన్యవృత్తి మనుము! ౪౧౦

కం. "చిలుకుఁడు సంస్కృతవిద్యా
జలధి; నసర్ఘ్యమగురత్నజాలము దానం
గలదుచుఁడి! దేవభాషను
వెలివెట్ట దరిద్రుఁడగును విజ్ఞానమునన్. ౪౧౧

ఆ.వె. ప్రకృతిశాస్త్రములను బఠియించి నాస్తిక
వాదులై మెలంగవలదు! వలదు!
ప్రకృతిశాస్త్రములను భారతీయులతత్త్వ
శాస్త్రములను జతగఁజదువ మేలు! ౪౧౨

కం. నిరతంబు సాము సేయుఁడు!
శరీర మాద్యముగుధర్మసాధనముగదా!
మెఱుఁగిడుకొను నన్యోన్యము
శరీరబలమును ధరిత్రి జ్ఞానబలంబున్. ౪౧౩

కం. పరదేశ్యులు వ్రాసిన మన
చరితలు కల్లలకరుళ్లు; స్వామహింపత, స్వే
తరుల లఘిష్ఠత వారికి
గుఱి; భారతబుధులె వ్రాసికొనవలె నింకన్. ౪౧౪

కం. తొలి గూఁడుగుడ్లిడి బీ
దల పాదుల మనుపవలయుఁ; దదుపరిఁ గఱపన్
వలె విద్యయు; మానవసే
వలె మాధవసేవలంచు భావింపుఁ డెదన్. ౪౧౫

గీ. “భూతదయ” “భూతదయ” యంచుఁ భ్రాంతిఁ బలుకఁ
బోవకుఁడు! భూతదయగాదు భూతసేవ
సకలభూతంబు లీశ్వరాంశములుగాన;
భూతదయ నా నహంయుతాస్ఫూర్తి దోఁచు.” ౮-౬

గీ. అనుచుఁ బ్రత్యుత్తరించె నామెయు ప్రాజ్ఞ
సంచయప్రశ్నములకెల్ల స్వామి సభల
విచ్చె సంశయములు మంచువిచ్చినట్లు;
తేజరిల్లెను జిత్తముల్ దెసలువోల. ౮౧౭

గీ. స్వామిసంకల్పముఁ గ్రహించి సభ్యులెల్ల
నాయసప్రపంచమతసభాయాత్రకైన
వ్యయమునకు నైదునూర్లరూప్యంబులొసఁగఁ
గైకొనండయ్యె గుర్వాజ్ఞ స్వామి నపుడు ౮౧౮

గీ. పశ్చిమాద్రికేఁజను నాత్మబాంధవుఁగని
ముదుఁగుత్తమ్ములచందాన మోడ్పుఁగేలు
పరఁగఁ బౌరులు హైదరాబాదుకరుగు
స్వామివరు సాఁగనంపిరి భక్తిమెరయ. ౮౧౯

గీ. హైదరాబాద్ నవాబు నాస్వామిసమంది
పోయి దర్శించి యాతని ముగ్ధుఁ జేసె;
జదువులసరస్వతియెకదా! సందియంబె?
అతనిప్రాగల్భ్యముంగాంచి యబ్రపడఁగ. ౮.౨౦

గీ. వ్యాసుఁడో! వసిష్ఠుఁడో? యీమహామహుండు
ఆంగ్లవిద్యాచణుండయి యవతరించె
'శకపురుషుఁ'డన్నఁ జెల్లు నీస్వామి యంచుఁ
దదుపదేశంబులవిని ప్రజల్ తలఁచుకొనిరి. ౮-౨౧

ఉ. కానుకలిచ్చి ధన్యతను
గాంచ నవాబుదలంచి పంపినా
హ్వానము నిస్పృహుండగుటఁ
నాయన వానిఁ దిరస్కరించె; నా
పైని 'నిజా'మిఁకెట్లని
"పశ్చిమఖండపుయాత్రకై వ్యయం
బేని భరింతు" నన్న సద
నియ్యదిగాదని యిచ్చె దీవనల్. ౮-౨౨

కం. 'ఇస్లాము' మతముఁగూర్చి
ససిగ ముసల్మానుబుధుల సంప్రశ్నింపన్
అసమర్థులయిరి వారలు
సుసంగతంబగుజవాబుఁ జూచి వచింపన్. ౮-౨౩

గీ. తనదు పశ్చిమఖండయాత్రనుగుఱించి
యెదను దలపోసికొంచు వహింప నిద్ర
స్వామి గలఁగాంచెనొకనాఁడు రామకృష్ణుఁ
డుదధిఁజొచ్చుచుఁ దనుఁబిల్చుచున్నయట్లు ౮-౨౪

గీ. అంత మేల్కాంచి స్వామి సాష్టాంగనతులు
సేసి యనె "దేవ! యిగో! ప్రతీక్షించుచుంటిఁ
దావకాజ్ఞకు; నేఁటికి సేవకుఁడగు
నాపయి న్నీకు దయగల్గెనా?" యటంచు ౮_౨౫

గీ. హైదరాబాదునుండి ప్రయాణమయ్యె
స్వామి యాచార్యదేవుని రామకృష్ణు
పత్నియగు శారదాదేవి పాదపద్మ
దర్శనమొనర్చ దీవనల్ తగ గ్రహింప. ౮_౨౬

కం. గురుపత్నినాఁగ రెండవ
గురుదేవతయంచు నెంచుకొందురు శిష్యుల్;
గురువుకడకఱచువిద్యకు
గురుపత్నిశుభాశిషములగుఁ దోహదముల్. ౮_౨౭

గీ. శారదామాత దివ్యాశిషంబులంది
స్వామి చింతించుచుండఁగ వ్యయముఁగూర్చి
సిద్ధసంకల్పుఁడగుట విచ్చేసె నొక్క
కమ్మఁగొని లెంకయొకఁ; డిట్లుగలదు దాన. ౮_౨౮

గీ. "పూజ్యులగు వివేకానంద బుధతిలకుల
పాదపంకజసంచరద్వృంభరంబు;
క్షేత్రిపురరాజు, పెద్దలసేవకుండు
వినతిపూర్వకముగ వ్రాయువిన్నపంబు. ౮.౨౯

మ. భవదాశీర్వచనప్రభావమున నా
భాగ్యంబుపైకుబ్బె; మ
ద్భవనంబం దుదయించెఁ జంద్రుఁడు; మదు
ద్యానంబుపుష్పించె; నా
భువియందున్ లభియించె రత్నఖని; యీ
పుత్రోదయానంద మే
భవదీయంబగు దివ్యదర్శనముచే
వాంఛింతుఁ బూరింపఁగన్. ౪౩౦

గీ. తమరు పశ్చిమఖండయాత్రనుగుఱించి
ముచ్చటించుచునుంటిరి యచ్చటచట
నా వ్యయంబును భరియించునట్టిభాగ్య
మొదవునే? నాకటంచుఁబొందుదును జింత” ౪౩౧

కం. అని యున్న జాబుఁగని యా
క్షణమున “సంపన్నమయ్యె సర్వంబును నా
కనఘుఁడు గురుదేవునిదయ”
ననుచున్ క్షేత్రీపురప్రయాణ మొనర్చెన్. ౪౩౨

ఉ. పొచ్చెములేనిభక్తిమెయి
భూపవరేణ్యుఁడుఁ దల్లతాంగియున్
వచ్చినస్వామిదివ్యపద
పద్మయుగంబును సమ్మదాశ్రులం

గ్రచ్చుఱఁగడ్డి స్వీయకర
కంజములన్ వరివస్య సేసి తా
రిచ్చిరి వానిచేతి కతఁ
డిచ్చిన యాం పసిముద్దుపాపనిన్ ౪౩౩

గీ. శిరసు సంజేయు నిడి 'చిరంజీవ' యంచు
నతఁడు "స్వస్తి స్వస్తి"టంచు 'శ్రీర' స్తటంచు
బిడ్డనాశీర్వదించి, దీవించి వారిఁ
బ్రణతశిరసుల సంతోషపఱచెఁ గరము. ౪౩౪

౧౨ మొదటి అమెరికా ప్రయాణము.

గీ. సర్వసన్నాహములొనర్చి స్వామి యాత్ర
కార్యుఁడగు క్షేత్రిపతి యాత్మకార్యదర్శిఁ
బంప వెంబడిఁ, జేరి ముంబాపురంబు
నెక్కె నోడను వీడ్కోలు నీయఁ బ్రజలు. ౪౩౫

శా. చీనాలో దిగి బౌద్ధమందిరము లీ
క్షించెన్; జపాన్ దేశ్యముల్
నానాయంత్రపరిశ్రమాలయములం
దర్శించెఁ; దద్వర్గ్యవి
జ్ఞానాభ్యున్నతి, దేశభక్తియును, ద
జ్జాత్యోర్వ్యనిద్రాణ ని
ర్మాణప్రౌఢిని మెచ్చుకొం చమెరికా
రాష్ట్రంబుఁ జేరెం దుదిన్. ౪౩౬

కం. అతఁడు "షికాగో"నడుగిడ
"మతసభ జరుగు నిఁక రెండుమాసములకు ; ద
త్ప్రతినిధులును నిర్ణీతుల";
యితి విని తనరాకయె వ్యర్థయని వగచెన్. ౪౩౭

సీ. స్వామి క్షణమూరకుండి "శ్రీరామకృష్ణు
నాజ్ఞ, శారదాదేవిదివ్యాశిషములు
గావు నిష్ఫలములుగ; మార్గంబు నాకు
దొరకకుండద"యని ధైర్యమఱకయుండె. ౪౩౮

కం. ప్రతిభాసమన్వితుండగు
నతండు పెదవింగదల్ప నచ్చటి ప్రజ యు
ద్భుతపడెఁ; గర్ణాకర్ణిగ
శ్రుతమయ్యెను వానిలోఁతు సూరివరులకున్. ౪౩౯

కం. మతపరిషత్ప్రేషిత పం
డితులనె ప్రతినిధులగాఁగ నియమించెడి ప
ద్ధతి నుల్లంఘించు సభా
పతి స్వామిని నర్హతమునిఁ బ్రతినిధిగఁ గొనెన్. ౪౪౦

మ. నియతంబైన దినంబునందు సభ సం
ధింపంబడెన్; దిగ్విశా
లయశోధుర్యులు వేలమంది విబుధుల్
పాండిత్యనిష్ణాతు ల

య్యాయి దేశార్హములైన వేషములతో
నాసనులై రందు ది
వ్యాయ లాస్యంబులయొద్ద నిష్ప్రభములై
పెంపేది కానంబడెన్. ౨౨౧

౧౩ విశ్వమత సభారంగము.

ఆ.వె. కావిశాటితోడఁ, గావిలుంగీతోడఁ
బసిఁడివన్నెలీను పాగతోడ
బ్రహ్మతేజముట్టిపడు నాననముతోడ
నచట దర్శనీయుఁ డయ్యె స్వామి. ౨౨౨

కం. "ఎవరీతం ? డెవరీతం ?
డెవరీతం ?" డంచు మోములెత్తికనిరి స
భ్యవరులు; వైలక్షణ్యము
ప్రవచింపఁగరాని దెదియొ? వారి కగపడెన్. ౨౨౩

చ. ప్రతినిధు లొక్కరొక్కరె స
భాపతి వేదిక నెక్కి తీసి కా
గితములు ముక్కుటద్దము లో
గిన్ సవరించుచు మధ్యమధ్య దృ
క్తతి సభపై నిగుడ్చుచును,
దాండవమాడుచు, బల్లగుద్దుచున్
క్షితి స్వమతంబె మోక్షమును జేర్చునటంచు
నహంకరించుచున్. ౨౨౪

కం. పులుముడు పులిమిరి యా యా
పలుకుల, నాపాతమధురభావంబుల, వా
రలు; 'బఁపటబటారము లో
పలను లొటార' మనుగతి నుపన్యాసములన్ ౧౧౫

కం. ప్రతిప్రతినిధియును దనకా
గితమె మహత్తమమటంచుఁ గీర్తించుకొనెన్
బ్రతివాఁ డద్దమున ముఖ
ప్రతిబింబముఁగాంచి సుందర మ్మనుకొనఁడే! ౧౧౬

కం. తరువాతి వంతువచ్చెను
నరేంద్రునికి; మొదటఁ గంపనమునొంది యతం
డఱముడిఁగి రామకృష్ణుని
స్మరించి యుత్సాహమొంది చనివేదికకున్. ౧౧౭

గీ. మొగిచి కేలు "సభాయై నమో" యటంచు
హైందవాచారముంబట్టి "అమెరికా స
హోదరీ సహోదరులార!"నాఁ దదీయ
నవ్యసంబుద్ధిఁ గరతాళనాద ముబ్బె. ౧౧౮

కం. అడఁగఁగ సముద్రఘోషము
వడువునఁ గొండొక్కవడి కుపన్యసియింపన్
గడఁగె నతఁ డాశుఫక్కినిఁ
జిడిముడిగొనకుండఁ బలుకుచేడియపగిదిన్. ౧౧౯

గీ. "కలఁడు భగవంతుఁ డొక్కఁడని యిలఁ గలట్టి
యెల్లరు మతస్థులొప్పిరిం; కేమి భేద ?
మనఁగ నదనియమందిరంబునకుఁ బోవు
మార్గములె భిన్నభిన్నముల్; మతము లివియె ! ౪౫౦

గీ. వంకలెల్లయుఁ గడలి కేపాఱునట్లు
వివిధమతసంప్రదాయముల్ వేయునేల ?
ఋజువులైనను, గుటిలంబులేని నిజము
సాఁగు నాపరమేశ్వరు సన్నిధికినె. ౪౫౧

కం. "ఎవరేగతి భావించిన
నవుదును బ్రాప్యముగ వారి కారూపముతో
భువి" నంచును భగవంతుం
డు వచించెను గీత నర్జునునకుం బ్రీతిన్. ౪౫౨

గీ. శ్రీపరాత్పరు సాక్షాత్కరించుకొనఁగఁ
దివిరి సామీప్యమార్గంబుఁ దెలుపునట్టి
మతమె యత్యుత్తమంబైన మతము సుండు !
కాదు నిర్ణాయకంబు సంఖ్యాబలంబు. ౪౫౩

గీ. మానసం బద్దమట్లు నిర్మలినమైనఁ
బ్రతిఫలించును దానఁ బరాత్పరుండు ;
జీవి యంతర్ముఖమున నీక్షించెనేని
నతఁడు సాక్షాత్కరించు; దివ్యత్వ మొదవు. ౪౫౪

కం. భగవత్సాక్షాత్కార మ
నగ నపరోక్షానుభూతినా, మోక్షమునా
భగవత్సాయుజ్యమునా,
భగవత్ప్రాప్తియన నొక్కభావమె చుండీ! ౨౫౫

గీ. పుణ్యఫలముగ స్వర్గంబుఁబొంది జీవి
యది సమాప్తంబుగా భూమియందుఁబుట్టుఁ;
గర్మనాశంబువలన మోక్షము లభింప
మరలఁబుట్టక కలియు బ్రహ్మంబునందు. ౨౫౬

గీ. జనుఁడు సేవింపవలయు నౌషధము విడక
దీర్ఘరోగంబు నశియింప దీర్ఘకాల;
మట్ల మనపూర్వపూర్వజన్మాఘ మడఁగఁ
బెద్దవడి దైవతంబు సేవింపవలయు. ౨౫౭

గీ. విరియఁగ మొగిళ్లు పిండు వేవెలుఁగులడర
నంబుజాప్తుండు ప్రత్యక్షుఁ డగునుగాదె ?
సంచితంబగుకర్మ నాశమునుబొంద
సరగఁ బరమేశ్వరుండు సాక్షాత్కరించు. ౨౫౮

మ. చెఱసాలంద్రుబుధుల్ ప్రపంచము సిసీ !
జీవుల్ పురాజన్మలం
బొరిఁగావించిన పాపకర్మలఫలం
బుం బొంద నేతెంచుచుం

దురు; తత్తద్దురితంబుఁబట్టి కలుగుక
న్యాయనాధికంబైన శి
క్ష రుజాదుఃఖముఁ దొట్టి; శాశ్వతిక సౌ
ఖ్యంబబ్బు మోక్షంబునన్. ౪౫౯

ఆ.వె. మరలమరల జననమరణముల్ లేకుండ
భగవదైక్యమగుట ప్రాణికిగుఱి;
కర్మఁజిత్తశుద్ధి; జ్ఞానమద్ధానఁ, ద
ద్భగవదైక్యమొదవు దానఁదుదికి. ౪౬౦

గీ. అన్యులెల్లరు దలఁచి సుధాబ్ధియంచుఁ
జిత్తగింపంగ సంసారజీవనంబు
భారతీయులు ముఱికికూపంబటంచు
నూబినేలంచుఁ గడు నేవగించినారు. ౪౬౧

సీ. పసిఁడిదువ్వలువలు విసిరిపాఱఁగవైచి
కావిపుట్టంబులఁ గట్టినారు
రమణీయరత్న సౌధము లలక్ష్యమొనర్చి
చీఁకటిగుహాల వసించినారు
రసరసాన్నములు నీరసమంచుఁ బోఁద్రోసి
ప్రేళ్లు వెల్లఁకుల సేవించినారు
పువ్వులసెజ్జలు దవ్వుదవ్వుల రోసి
పఱపురానేలలఁ బండినారు.

గీ. ఆత్మభోగార్థము విచిత్రయంత్రములను
బరులు గనిపెట్టుచుండంగ భారతర్షు
లాత్మమోక్షార్థము తపంబు నాచరించి
యాపరాత్పరుఁగాంచి రత్యద్భుతముగ ౪౬౨

గీ. అన్యదేశ్యుల గమ్యలక్ష్యంబు చూడ
నాకలోకంబ; ప్రాచ్యదేశర్షి "అదియు
నశ్వరంబిస్సి" యని రోసి శాశ్వతంబు
నపునరావృత్తియగులోక మభిలషించె ౪౬౩

గీ. అన్యదేశ్యులసంస్కృతి యాశ్రయించి
పత్తనపురంగములఁ దాండవంబునాడ
భరతదేశ్యులసంస్కృతి వాసముండె
శైలగుహాలందు వనతరుచ్ఛాయలందు ౪౬౪

కం. పరతత్త్వంబును సాక్షా
త్కరించుకొన్నట్టి ఋషులు ద్రష్టలు గల రెం
దఱో! హిందుదేశమందుం;
బరదేశములం దోకండు పరగెనె! చెప్పుడా! ౪౬౫

మ. తనచుట్టుం బెనుగూఁటి నల్లుకొని త
ద్గర్భంబునంజిక్కి పె
ల్చన రాఁజాలక పైకి నందె మడియుఁ
సాలెం; డ్లటుల్ భోగ్యవ

స్తునికాయంబును సృష్టిసేసికొని హా
ద్దుల్ మీఱి నందుండి మో
క్షణమునంబొందఁగ జాలిఁగన్గొనరు పా
శ్చాత్యుల్ శతాబ్దాలకున్ ౪౬౬

గీ. ఇదె సనాతనమతతత్త్వ; మీమతంబె
హైందవీయంబు, వైదికం, బౌపనిషద,
మార్షము, నటంచు భిన్నభిన్నాహ్వయముల
వ్యవహరింతురు; వీని సిద్ధాంత మొకటె ! ౪౬౭

గీ. విశ్వభాషలఁగల గ్రంథబృందమందు
నాద్యములు వేదములు; వాని నాది దెలియ;
దట్లగుట వేదమతమును వ్యవహరింతు
విబుధులు సనాతనంబని పేరుపెట్టి ౪౬౮

గీ. అవనిఁ గ్రీస్తుమహమ్మదీయాదిమతము
లయ్యయి ప్రవర్తకులంబట్టి యాధునికము ;
లీసనాతనమతము గాకివ్విధంబు
ఉన్న దజ్ఞేయకాలంబునుండి కనుఁడు. ౪౬౯

గీ. కావున సనాతనమతంబె కన్నతల్లి
యఖిలమతములు; కిందు లేనట్టి వితర
మతములం గానరావు ధర్మములు; దీన
నున్న వేకొన్నియో యొప్పుచుండు నందు." ౪౭౦

ఆ.వె. ఇట్లు సజలజలదమట్లు గంభీరరా
వంబుతోడ సభ నుపన్యసించు
చాఁగి నిముస, మడిగె హైందవమతతత్త్వ
మెఱిఁగియున్నవార లెందఱ? అంచు ౪౭౧

చ. అనవుడుఁ జేతులెత్తి గట
నైదుగు రాద్గురె వేలమందిలో
ననె నపు డావివేకుఁ డిటు;
"లక్కట! మామతబాలశిక్షలుం
గనుఁగొనఁబట్టి పండిత శి
ఖామణు లెందఱో! వెల్తిగా విమ
ర్శన మొనరింత్రు; లాఁతు లిటు
సల్పిన మీరలు సైఁచియుందురే! ౪౭౨

గీ. స్వమతపరమతధర్మతత్త్వము లెఱింగి
పరమతవిమర్శనము సేఁత పాఁడియగును;
జ్ఞానలవదుర్విదగ్ధులఁ గాంచి వీరి
బాలకు లటంచు క్షమియింత్రు ప్రాజ్ఞవరులు." ౪౭౩

ఆ.వె. అని యుపన్యసించి హస్తాబ్జములు మోడ్చి
వినయమునఁ గృతజ్ఞతను వచించి
యాసనంబుడిగ్గ సత్యద్భుతముగఁ జ
ప్పట్లవాన గురిసి పెద్దవఱదవాఱె. ౪౭౪

కం. ప్రతివిషయము గ్రొంగ్రొత్తై
ప్రతిశబ్దము నూతనార్థబంధురమగుచున్
అతితమముగ నాశ్చర్యచ
కితులం గావించె నతనికృతభాషణలోన్. ౪౭౫

కం. దివిటీకడ దివ్వెలవలె
'వివేకు'కడఁ గానఁబడిరి పెఱప్రతినిధు; ల
ప్పవలోకించిరి సభ్యులు
భువికి దిగిన దేవదూతపోలికి నతనిన్. ౪౭౬

కం. కరచాలసంబొనర్చిరి
తఱిసి మహామహులు పండితశిరోమణు ల
త్తఱి; స్వామిఁ బ్రశంసించిరి
పరస్పరముఁ ద్రోసికొంచువచ్చి సభికుల్. ౪౭౭

చ. మతసభయందుఁ బాల్గొనిన
మాన్యులలో శశివోలెఁ దారకా
వితతినిఁ దేజరిల్లెను వి
వేకుఁడె సర్వకళాప్రపూర్ణుఁడై
కుతుకమెలర్ప సభ్యులు చ
కోరములట్టులు ప్రీతిఁ దద్వచో
మృతమునుఁ గ్రోలి; రివ్విధము
నెవ్వరుఁ గాంచరు పూర్వమెన్నఁడున్

సీ. పులకండములు మొత్తమును బైకిదొరలించు
మాద్రి నింపారెను మధురకంఠ;
మతిలోకమైన పూజ్యతకు సాక్ష్యంబిచ్చు
తెగనుండె వినయపువిధేయవృత్తి;
లమరగంగాప్రవాహమునకు సైదోడు
రహినొప్పె నాశుధారాక్రమంబు;
విజ్ఞానరాశిని వెసఁ జేటలంజెర్వు
నట్టులం దగె నుపన్యాససరణి;

గీ. నేరమీతని ప్రతిభ, మైసా, రివెల్ల
మించి యొకదానినొకటి యూహించరాని
పసిది లోకోత్తరత్వంబుఁ బగటు; నిట్టి
విబుధమణి "నభూతో నభవిష్యతి" క్షితి ౪౭౯

కం. అతని ముఖనిస్సృతంబగు
ప్రతిశబ్దము వదల కక్షరము నాత్రముకోఁ
బ్రతివారు వినిరి; నిశ్చే
ష్టితులయి వీక్షించి; రుగ్గడించిరి వానిన్. ౪౮౦

శా. వార్తాపత్రికలెల్ల స్వామిమహితో
పన్యాసముం, జాండితీ
స్ఫూర్తిం, గీర్తినిఁ, బూర్తినిం బొగడుచున్
ముద్రించె వ్యాసంబులన్;

హత్తింబట్టి 'షికాగో' పత్రసజనం
బాపూరాజ్యుఁ డూరేఁగుచోఁ;
నత్రించెం బురకుడ్యపంక్తిని నగ
ణ్యంబైన తచ్చిత్రముల్. ౪౮౧

కం. అహమహమిక నప్పౌరులు
మహామహునికి నతనికి సమర్పించిరి తా
రహరహ మాతిథ్యంబులు;
విహాయసంబంటె యతఁడు వెలిఁగె నవినతిన్. ౪౮౨

కం. అలక్రైస్తవపాషండుల
కులపత్రిక వ్రాసె; "నట్టికోవిదులకుఁ దా
వలము భరతదేశము; వా
రలకే మతబోధకులు గఁజపువారలిసీ? ౪౮౩

కం. రతనంబు శ్రీవివేకుం
డితరబుధులు గులకరాలిసీ! మతసభలోఁ;
రతనము లితరులునగుచోఁ
నతఁడు * "కొహీనర్" రతనమయగు సక్రముగన్. ౪౮౪

* ప్రపంచమందలి రత్నములన్నిటిలోఁ బెద్దది 'కొహినూర్' రత్నము. ఇది ౩౦౧౯ కేరట్లతూకము గలది.

గీ. వేయునేఁటికిఁ? బాశ్చాత్యవిజ్ఞకోటి
వారి శుశ్రూషఁగావించి వ్రాల్చి శిరసు
వారివిద్యలుగఱచుటే వాంఛనీయము;
మందుకై బోధకులఁబంపు టర్హ" మనుచు. ౪౧౯

చ. "నలువదియేండ్లనాఁడు మత
నాయకులైన భవాదృశార్య లీ
స్థలమున నిల్లు క్రైస్తవ మ
తంబు విమర్శ మొనర్చియున్న చో
శిలలను రువ్విరో? శిరసు
ఛిన్న మొనర్చిరొ? కాల్చివేసిరో!
నిలువునఁ జంపియుండ్రని య
నెన్ బుధుఁడొక్కఁడు డాసి స్వామితోన్

కం. "స్వమతాహంకారోన్మా
దము నరనరముల జితించి తప్పితిరుగు ప
శ్చిమసీమఁ జికిత్సింపఁగ
నమోఘ వైద్యుండవీవె!" యని యొక్కఁడనెన్. ౪౨౧

గీ. సభ్యరంజన మొనరింపఁజాలనట్టి
వక్తృపన్యాసమును వీడి బయలికేగు
పారిషద్యులఁగని సభాపతి వచించు
"వేచుఁడీ! యుపన్యసించు వివేకుఁ"డంచు. ౪౨౨

గీ. "అయిదునిమిషాల తడవె మాటాడు"నని న
గొణుఁగుకొంచేదొ ? వక్తపై సణుఁగుకొంచుఁ
నయిదుగంటలు వేచియుం ద్రతనికొఱకు
విసరుకొంచును నా మందు వేసఁగితతి. ౪౮౯

౧౪ అమెరికాదేశ పర్యటనము

కం. మతసభలోఁ బ్రాపించిన
ప్రతీతినింగాంచి స్వామ్యుపన్యాసములన్
ఇతరత్ర రోఁజుపరచిరి
మతిమంతులు గొంద ఱొక సమాజము పేరన్. ౪౯౦

చ. అనుకొనె స్వామి" యయ్యమెరి
కాదిక పశ్చిమసీమలన్ సనా
తనమతధర్మతత్త్వమును
దానఁ బ్రచారము సేయవచ్చు" నం;
చనుకొని రాసమాజగతు
లా మిష చే ధనముంగడింప వ
చ్చుననుచు ; స్వార్థబుద్ధు లవి
శుద్ధులు పశ్చిమఖండమానవుల్. ౪౯౧

గీ. అమెరికా దేశమందు ముఖ్యాతిముఖ్య
పట్టణంబుల నన్నింటి స్వామి దిరిగి
వరసనాతనధర్మ ముపన్యసించి
మోహముం ద్రుంచి వారి యపోహ లడఁచె. ౪౯౨

కం. పలువురు క్రైస్తవ గురువులు
గల యొక సభయందు నమెరికాఖండమునన్
బిలువఁబడి స్వామి చని యటు
దులిపివయిచె హైందవమతదూషకుల నిటుల్. ౪౯౩

శా. "మీరల్ క్రీస్తుమహాత్ము శిష్యులరు మే
ల్మేల్ ; మీ మతాచారముల్
చారిత్ర్యంబులు రోఁచ్చుగుంటల పరీ
క్షం జేయు ; మా భారత
క్ష్మారంగంబు మరమ్మతుం జలుపు సా
క్షా ద్దేవదూతల్వలెన్
నోరున్ వాయియు లేని జానపదులన్
మోసించి లోఁగొం ద్రిసీ ! ౪౯౪

చ. గుడికడనిల్చి మీదుమత
కోవిదు లచ్చటి కేఁగుదెంచుచుం
జెడి జనసంఘమూఁపి "గమ
నింపుఁడు ! విగ్రహపూజసేసి మీ
ర్చెడుదురు ; నారకంబునకుఁ
జేరుదురందురు ; మూడు వేల్పులన్
గుడులను , వేదశాస్త్రముల
గుక్కను ద్రిప్పక తిట్టుచుం ద్రొగిన్.

కం. పరనిందయు, నాత్మస్తుతి,
యరయఁగఁ గులవిద్యమీకు ; నా శాస్త్రమునన్
బిరుదులుగాంచినవా రమిత
గురువులు ; లోకోద్ధరణమె గుఱికాఁబోలున్. ౪౯౬

గీ. ఏల? ప్రేలె క్రైస్తవుఁడా! యెవ్వఁడేని
హైందవుండొక్కఁ డీగడ్డ కరుగుదెంచి
మిమ్ము విమృశించినాఁడె? నమ్మెదము మేము
కృష్ణోక్తి "శ్రేయాన్ స్వధర్మో విగుణ" యటంచు ౪౯౭

ఆ. వె. కత్తిదూసి నెత్రుకాల్వలు గట్టించి
కాదె? మీరు ఖండఖండములను
ప్రాఁకఁ జేసితిరి; భవన్మతంబునఁ బ్రేమ
సహనములకుఁ గలదె స్థలము నిలువ ? ౪౯౮

మ. పతితోద్ధారము పేరు పెట్టుకొని సం
పాదించి యీసను ప్ర
వ్రతతిం గ్రీస్తుమతప్రచారమునకై
యద్దాని వెచ్చించి భా
రతదేశంబునఁ "జీల్చియేలుఁ"డను మీ
రా ధర్మముం గార్యరూ
పత నొందించుచునుంటిరి; రా జనులు చూ
పన్ మాపయిన్ ద్వేషమున్. ౪౯౯

ఆ.వె. ఓనమాలురాసి, యోబయ్యలకు నెర
గొలిపినాఁడె? మీరు గలుపుకొంద్రు;
పలుకులును మీదు వంశస్థులగుటచే
సాఁగివచ్చె మీదు నాగడంబు. ౫౦౦

కం. శ్రుతియుక్త్యనుభవములచే
మతపేరుల బోడఁబోరి మార్చెను దొలిఁ ద
న్మతమును శంకరుఁ; డీరలు
వెతకి నిరక్షరుల మార్చివేతురు సరియే! ౫౦౧

కం. హిందూమహాసముద్రము
సందుంగల యడుసుఁదీసి యీ మీపై నే
మందఱము వేసినను మా
యందలి మీచేయుద్రోహ మడఁగదు చుండీ! ౫౦౨

గీ. ఎంతవిద్వాంసులైన మీ రిక్కతమునఁ
గారు నిజమైనక్రైస్తవుల్ కారు! కారు!
పరమతద్వేషమును క్రీస్తు గఱపినాఁడె?
అతఁడు జీవించియున్న నేమనితలంచు? ౫౦౩

కం. నిజముగ మీయాచార్యత
"సజీవమయి యుండవలయు" నవిఁదలఁచితి రే
ఋజుగతి మతప్రచారముఁ
బ్రజలకుఁ జేయుండు! సత్యపథమున మనుఁడా!" ౫౦౪

మ. అనుచుం గ్రైస్తవదేశమధ్యమునఁ గ్రై
స్తాచార్యసంసత్స్థలిం
జెనుభూతం" బదినాఁగ నిర్భయముగా
నిశ్శంకగాఁ బల్కె యి
ట్లనె; "నే నిచ్చకమాడ; నున్నయది యు
న్నట్లందు మోమోట లే
కను; దప్పించినవానినిన్ సఖునిఁగాఁ
గైకొంద్రు మా హైందవుల్" ౫౧౫

కం. సుడిగాలి ధూళి రేఁపిన
వడువునను వివేకుఁడిడు నుపన్యాసమునన్
గడుఁగడు నుక్కిరిబిక్కిరి
పడిరి మతాచార్యు లా సభారంగమునన్ ౫౧౬

కం. విని దీనిఁ గొంద ఱుత్తమ
జను లెద సిగ్గిలిరి; పరు లశక్తతయును దు
ర్జనతయుఁ గలవారగుటను
ఘను నాతని బ్రువ్వఁ దిట్టగాఁ గడఁగిరి సీ! ౫౧౭

కం. అతనిపయి వేయఁ బూనిరి
మతకరిపూఁబోండ్ల వాని మనికి కనిపి కు
త్సితమతులగు నామతగురు
హాతకులు నీలాపనింద లనవధికముగాన్. ౫౧౮

కం. కుక్కలు మొఱిగిన నేనుఁగు
లెక్కింపనిచంద మెద నిలిపి దూషణముల్,
ధిక్కారములు, గణింపక
ముక్కుకుసూటిగ నతండు పోవుచునుండెన్ ౫౦౯

గీ. ఆ యుపన్యాససంస్థకు నధికధనము
స్వామ్యుపన్యాసములచేత వచ్చుచున్న
దొంగ లెక్కలు సూపి యాదొర లొసంగి
రందు నాలవవంతె యాయతివరునకు. ౫౧౦

కం. తెలిసికొని వారియనృజుతఁ
దొలంగి యాసంస్థనుండి దూరంబుగ, న
ర్మిలి నుచిత మొసఁగుచుండెను
వలసిన వారలకుఁ దా నుపన్యాసములన్. ౫౧౧

కం. ఎచ్చటవిన్న వివేకుని
ముచ్చటె! యెచ్చోటఁగన్న బూజ్యతముని భా
స్వచ్చిత్రము లే గోడల ;
మెచ్చెడిపత్రికలె నాఁ 'డమెరికా' యందున్. ౫౧౨

చ. పలువురు శిష్యులై యతని
వద్దను బాసికపట్టువైచి భూ
తలమునఁగూరుచుండి యని
తంబగుభక్తియు శ్రద్ధయుం దగన్

గొలుచుచుఁ బారముల్ చదువు
కొనఁగఁదొడంగిరి యాత్మవిద్యలోఁ;
సలలితతర్క సుశిక్షితుల
నాతఁడొనర్పఁగ నైరి పండితుల్. ౫౧౩

గీ. ఆబుధుఁడు గుడజహ్వాకాన్స్యాయమునను
దెలుపు దుర్గ్రహవిషయముల్ తేటపెల్ల
హాస్యమధురోక్తులనుముంచి హర్షపఱచు;
చతసిబోధన మద్వితీయం బటంద్రు. ౫౧౪

గీ. అమెరికాలోని స్వామి జయారవంబు
పిక్కటిలె మాఱుమ్రోఁగుచు దిక్కులెల్ల
స్వసుతు వైభవముంగాంచి భరతమాత
విడిచె నానందబాష్పంబు లెడఁదగరఁగ. ౫౧౫

కం. మదరాసుపత్తనంబునఁ
బెదపెద్దలు గూర్చిసభ వివేకానందుం
బదిఁబదిగఁ బ్రశంసించిరి
తదీయమతసేవకొసఁగి తగ జోహారుల్. ౫౧౬

కం. కలకత్తానగరంబునఁ
బలువురుపండితులు ప్రాడ్వివాకులు, నుద్యో
గులుఁ, బత్రికాధిపతులును
నలంకరించి రొకసభఁ దదర్చార్థముగాఁ. ౫౧౭

కం. "భూనుతయశస్వికి, వివే
కానందస్వామికిన్, మహాపూజ్యునికిన్
మానితసనాతనమతా
ఖ్యానకదుందుభికి నివియె ! సాష్టాంగంబుల్. ౫౧౮

శా. స్వామీ ! క్రైస్తవలోకమధ్యమున నా
స్మాకీనహిందూమత
ప్రాముఖ్యంబు సహస్రకంఠములతో
వ్యాఖ్యానముం జేసి త
ద్ధీమత్సంఘము బుద్ధిమార్చిన భవ
త్కీర్తుల్ శ్రవణపేయముల్;
సామోదం బభినందనంబులను మీ
కర్పించుచున్నా మిగో ! ౫౧౯

మ. మనకున్ సభ్యతలే; దధఃపతిత మా
స్మాకంబు సంఘంబటం
చు నవాచ్యంబులు పెద్దవారెఱుఁ ప్రతీ
చ్యుల్ వ్రాసి దృగ్దోష మా
ననముల్ వ్రాల్చిరి నీప్రబోధమున; ధ
న్యత్వంబుఁ గాంచెన్ నినుం
గని శ్రీభారతమాత; నీయనుజులై
గర్వింతు మేమున్ సుధీ ! ౫౨౦

కం. తనుఁగనఁజాలక విశ్వం
బునుగనఁగయతించు నద్వైమూఁకకు దయతో
ననఘమగుదృష్టి నొసఁగిన
మనీషిచంద్రా! యివే! నమస్కారంబుల్. ౫-౨౧

గీ. ఆర్షమతధర్మసంప్రదాయములఁ బెరిగి
తదవలంబంబు విడిన హైందవుల కీవు
నాయకతఁబూని యార్షఋణంబుఁదీర్ప
జాగరూకులఁజేసితి స్వామి! జేజె. ౫-౨౨

గీ. అర్థకామైకతత్పరం, బాత్మమాని
యయిన పాశ్చాత్యఖండమిం కనవరతముఁ
బ్రాచ్యఖండంబునొద్ద, ఛాత్రక మొనర్ప
సాఁగు; నీయధమర్ణు లీజాతివారు. ౫-౨౩

గీ. మీసదుద్యమ మెల్లభూమీతలంబుఁ
బ్రాఁకి శాఖోపశాఖలై వర్ధిలంగ
స్వామి! దీర్ఘాయురారోగ్యభాగ్యము లిడి
చెలఁగి విశ్వేశ్వరుండు రక్షించు మిమ్ము." ౫-౨౪

కం. అనుచు నభినందనలే
ఖ నైకకంఠ్యముగ వ్రాసి కడుబత్తిని పా
రనిపి రమెరికాఖండ
స్థ నభోమణియైవెలుంగు స్వామివరునకున్. ౫-౨౫

కం. పలువురు హిందూదేశపు
నలుమూలలనుండి సదభినందనశత మి
ట్టులె పంపిరి ; పత్రికలుం
దొలిపుట నింపెను జొహార్లతోడనె ప్రీతిన్. ౨౬

మ. పోరి నాపశ్చిమఖండదేశ విబుధుల్
పుంఖానుపుంఖంబు పం
పిరి యాహ్వానము లామహామహుని వా
క్పీయూషముం గ్రోల నా
తురులై ; స్వామియు నుద్దిధీర్షువయి యు
ద్యోగించి తద్యాత్రకై
చరియించె న్నగరంబులుం, బురము, ల
శ్రాంతంబుగాఁ బల్లెలున్. ౨౭

గీ. ఇసుక వేసిన రాలక యెల్లవేళఁ
జుట్టుకొనుచుండ్రు చుబ్బనచూఱఁ గ్రోల
స్వామియుపదేశదివ్యవాచామృతంబు
వీర వారన; కాతండు విసువుగొనఁడు. ౨౮

మ. ఒకరా ? యిద్దఱ ? ముగ్గురా ? నలువురా ?
యూరూర వేవేలు స్వా
మికృపం గ్రైస్తవధర్మముఁ బదలి సా
మీచీన్యసంపాదికై

దికధర్మంబును బూని తత్పదయుగాం
తేవాసు లైరన్న, బం
ధకమౌ లాఁతిమతంబు; హిందుమత మే
తన్మోక్షకంబై తగున్. ౨౨౯

గీ. మతమునేకాదు; వారు నామములు, వేష
ములును మాఱిచికొనిరి సమూలముగ నె;
మాఱ హృదయంబె యెయ్యది మాఱిపోదు?
అదియు మాఱుట కష్టసాధ్యంబుగాని. ౨౩౦

గీ. నాస్తికులుఁ, గ్రైస్తవులును, మానసికశాస్త్ర
వేత్త, లజ్ఞేయవాదులు, భిన్నభిన్న
ప్రకృతిశాస్త్రజ్ఞు లాతనివాదమునకు
నంజలిఘటించి యయిపోయి రాస్తికులుగ. ౨౩౧

కం. వాదింపవచ్చి యయి త
త్పాదాక్రాంతుండు క్రైస్తవమతాచార్యుం
డాదినమునుండి శుశ్రూ
షాదులఁగావించె శిష్యుఁడై స్వామి కొగిన్. ౨౩౨

ఆ.వె. స్వామితో నొకండు చర్చింపఁగావచ్చి
చదురులేమిఁ ద్రూటెనిఁ జదికిలఁబడి
గుండెజాఱ, నాలుకెండ, మంచముఁబట్టి
బ్రదికెఁ జావుదప్పి తుదికి నెట్లొ! ౨౩౩

గీ. స్వామిసందేశమాలించి వానిఁగొలిచి
యాత్మవిద్యోపదేశంబునంది తుదికి
సన్న్యసించిరి స్త్రీపుంసజనులుగొంద;
అమృతములభించెనేని స్పృహ్యంబుగలదె? ౫౩౪

కం. తదుపన్యాసశ్రవణముఁ,
దదీయసాన్నిధ్యవృత్తి, దచ్ఛిష్యత్వం
బొదవుటయుఁ బ్రజలు దలఁచిరి
యదృష్టఫలమేయటంచు నా ఖండమునన్. ౫౩౫

గీ. అతని సన్నిధియందున్న నతని దివ్య
బోధ లాలించుచున్న, స్త్రీపుంసగణము
దివ్యలోకంబునందువర్తిలుచు గొందు
రద్భుతంబు నతీంద్రియంబగు సుఖంబు. ౫౩౬

కం. ఎక్కడిపశ్చిమఖండం?
బెక్కడిప్రాక్కాలికంబు హిందూమత? మె
ట్లెక్కెనో? గిరిశృంగముపై
కెక్కెనచదంబునఁ గ్రిందిగోజ్రబముగన్. ౫౩౭

మ. తమ ప్రాబల్యము నాఁడునాఁటికిని
విద్వన్మండలంబందు క్షీ
ణముకాఁజొచ్చె; మహోద్యమార్థము వదా
న్యత్వంబు లోపించె లో

కమునన్; రాబడిదగ్గఁ; గ్రైస్తవగురుల్
గగ్గోలుపాటొందె స్వా
మి మహత్త్వంబున మచ్చుఁదేఁ దెగిరిసీ!
మిథ్యాప్రవాదంబులన్. ౫౩౮

ఆ. వె. లోకబాంధవుని విలోకింపఁజాలక
గుహల నణఁగియుండు గూబలనఁగఁ
గట్ట! యెదురుపడక క్రైస్తవాచార్యులు
చాటుమాటులందు సణుఁగుచుండ్రు. ౫౩౯

ఆ. వె. మాటలాడకుంటె మందని స్వామి ప్ర
త్యుత్తరింపఁబోఁడు దూషకులకు
నంతరరుల గెలిచినట్టివాఁ డెవ్వండు
సరకుసేయు బాహ్యశత్రువులను? ౫౪౦

౧౫. లండన్ సమాగమము

గీ. అమెరికాలోని స్వామి డిండిమమ్ముమ్రోఁత
వినికి "లండన్" మహాపురీ విజ్ఞగణము
అతని దరిసింపఁ, దదోర్బ్ధ లాలకింప,
నజ్జులను సాఁచియుండి రాహ్వానమంపి. ౫౪౧

సీ. "ఈ దివ్యపూరుషుండే? షికాగోపురీ
మతసభానాయకమణి యనఁబడె;"
"ఈ జగాజెట్టియే? యీ మన క్రైస్తవా
చార్యులపాలి చిచ్చుఱపిడుగఁట"

"ఈ మహాభాగుఁడే? యెలప్రాయమందు న
స్ఖలితవృత్తబ్రహ్మచారి యనిరి"
"ఈ పుణ్యమూర్తియే? యిల నరాకృతిఁగొన్న
చదువులవేలుపుఁజాన యంట"

ఆ.వె. "ఈ మహాత్మకుండె హిందూమతాచార్యుఁ?"
"డీ ఘనుండొకో? యమోఘవక్త"
యనుచు నోడదిగిన యా వివేకానందుఁ
గనులపండువుగను గనిరి ప్రజలు. ౫౪౨

కం. అతనికిఁ దత్పౌరులు స్వా
గతంబు నర్పించి పూజఁగావించి సుసే
వితునిం జేసిరి ; "అభ్యా
గత స్స్వయంవిష్ణు" వన్న కథ సరిదాఁకన్. ౫౪౩

శా. మాయావాదముఁగూర్చి, ముక్తైజుఁగు క
ర్మంగూర్చి, యోగంబునుం
బ్రేయశ్శ్రేయములం గుఱించియు సగం
భీరంబు పాశ్చాత్యదే
శీయుల్ మున్ విననట్టి యంశములు భా
షించె న్నుపన్యాసమం
దాయా క్రైస్తవ హైందవీయమత
సిద్ధాంతంబులన్ విప్పుచున్. ౫౪౪

కం. అడిగినప్రశ్నలకిడు నా
తఁడు ప్రత్యుత్పన్నబుద్ధిఁ దగిన సమాధిన్ ;
బిడివాదమునకు దిగెనా ?
పడుపాటులు బ్రహ్మకెఱుక ; పలుకం దరమే ? ౫౮౫

కం. ద్యుతి నలుగడఁజిమ్మెడు నై
ద్యుతదీపసహస్రకంబు ప్రోవ వెలుంగన్
యతిచంద్రుండు సభాంతః
స్థితుఁడయి సభ్యుల కుపన్యసించుచునుండెన్. ౫౮౯

కం. తదుపన్యాసపరంపర
పదింబదిగ సాఁగఁదొడఁగెఁ ; బామరులును స
మ్మదితాంతఃకరణుల ; త
ద్వాదానదుని కౌశలం బవర్ణ్యంబుగదా ! ౮౫౭

కం. దొలుతటి గురుకులమందుం
బలె నాండ్రురు, మగలు, నేలఁ బద్మాసనులై
కొలువందొడఁగిరి ; పాశ్చా
త్యలోకమును స్వామి సలిపె నధరోత్తరమున్. ౫౮౬

కం. జనసంఖ్య పెరగఁదొడఁగెను
దినదినమును స్వామిసభలఁ ఉప్పలఁ దేలన్ ;
వినఁబడియె నతనినామమె
వనముల, వీధులను, విడిదిపట్టుల, నిండ్లన్. ౫౮౯

కం. ప్రకటించెను వార్తాప
త్రికలాతనియమ్మతోపదేశములను, ద
త్సకలోదంతములను, విడు
వక నొకటియుఁ బూసగ్రుచ్చువదిగిఁ బొగడుచున్. ౫౫౦

మ. యతిసందేశముఁ బ్రత్యహంబు విను చా
స్వాదించి "మిస్ మార్గరెట్"
సతి విద్యాధనశీలసంపదల కా
స్థానం; బుపాధ్యాయి; యు
న్నతముం జేసి సనాతనార్య మత సం
వృద్ధ్యర్థమై స్వామికిన్
సతృణంబాత్మధనంబు, శిష్యయయి దీ
క్షం బొందె మోక్షేచ్ఛతోన్. ౫౫౧

కం. నామకరణంబొనర్చెను
స్వామి 'నివేదిత'యటంచుఁ బ్రస్తుతయగు సా
ధ్వీమణికి; నామె భగవ
త్స్వామినియై తను నివేదితం జేసి కొనెన్. ౫౫౨

ఆ.వె. విడువలేక తన్ను విడువ లండన్ పౌరు
లమెరికాకుఁ దిరిగి యరిగె స్వామి
ఆత్మదర్శనంబు నర్థించు 'హరిదాసి'
ముఖ్యశిష్యతతి సముద్ధరింప ౫౫౩

గీ. అమెరికా దేశ విశ్వవిద్యాలయముల
స్వామి యాహూతుఁడయ్యె నుపన్యసింప;
విని యుపన్యాస మాతని వేఁడికొనిరి
ప్రాచ్యతత్త్వోపదేశకపదవిఁ గొనఁగ ౫౫౪

కం. పిలువఁబడి మరల మరల
నొప్పలికించెను రాజ, భక్తియోగంబుల ని
ట్టలముగ బోధాసవమును
బలుసంస్థల; స్వామిఁ దేనెపట్టనిరి జనుల్. ౫౫౫

కం. మొదలిడి కఱపం దొడఁగెను
వదలినపుటనుండి శ్రోత్రపారంబుల నొ
ప్పిదముగ శిష్యావళికిం;
దదభ్యుదయకాంక్షఁ బ్రార్థనము సేయు గురున్. ౫౫౬

కం. కనుచుం గ్రమ్మఱఁ గ్రమ్మఱఁ,
బునఃపునము వినుచు నతనిబోధలు, ఛాత్రుల్
తనిసియుఁ దనివురు మది ధా
త్రిని శ్రేయసి కేనతృప్యతే?” యండ్రు గదా! ౫౫౭

కం. గేహేశూరులు బళిరా!
గేహేనర్దులును నయిరి క్రీస్తుమతగురుల్
బాహాబాహి నెదుర్కొన
సాహసమొదజాలి స్వామిసాన్నిధ్యమునన్. ౫౫౮

కం. " అనుభూతాత్మ్యచరణంబులు
వినా కఱపుచున్న క్రైస్తవీయగురుల క
న్నను లెస్స యువ్విగల యీ
ఘనుండు శ్రేష్ఠుఁ"డని పత్రికలు స్తుతియించెన్. ౫౫౯

౧౫. కేంబ్రిడ్జి (అమెరికా) మహిళాసంఘాభినందనము.

గీ. అమెరికాఖండ " కేంబ్రిడ్జి "యందు స్వామి
చని యుపన్యాసమొసఁగె స్త్రీసమితియందుఁ
దమిని హిందూపురంధ్రి యాదర్శములను
వారలాలించి యద్భుతంపడి స్తవింప ౫౬౦

కం. మఱునాఁడు సభ్యురాండ్రం
దఱు స్వామిని గౌరవించి తసియుక దానన్
బరిపూర్ణభక్తి 'భువనే
శ్వరీ'మహామాత కిట్లువ్రాసిరి లేఖన్. ౫౬౧

శా. " మేరీమాత కుమారరత్నమును స్వా
మిన్ లోకకల్యాణకా
ర్యారంభార్థము క్రీస్తునింగనినయ
ట్లత్యంతపుణ్యాన దే
వేరీ! కాంచితి దివ్యమూర్తియయి పృ
థ్వీరత్నమై, సర్వలో
కారాధ్యుండయి శ్లాఘ్యుఁడై తగు వివే
కానందునిం బుత్రునిన్ ౫౬౨

కం. దరిసించి, యా మహామహు
కఱపులు విని, దేవదూతగా ననుకొని, శి
ష్యఱికంబు సేయుచుంటిమి
తరింప ; నీకతన మేము ధన్యుల మంబా ! ౧౬౩

కం. తావకసుతుమూలంబునఁ
గావించెడు లోకసేవఁగని భగవతి ! నీ
పావనపదపద్మములకు
మావిధి యందుము నమస్సమర్పణ మిదిగో ! ౧౬౪

గీ. తల్లి ! "హిందూపురంధ్రి యాదర్శము"లను
స్వామ్యుపన్యాస మాలించి సత్యముగను
నీచరిత్రంబె యంచుఁ జింతించినాము
స్వామి రోమాంచహర్షబాష్పములఁబట్టి. ౧౬౫

ఆ.వె. పుత్రవతివి నీవ భువి వివేకానందు
కతన ; మాతృమంతుఁ డతఁడ జనని !
వేల్పుటావునోలె విబుధార్చ్యవైన నీ
కతన ; మిమ్ముఁబట్టి క్షితియు ధన్య. ౧౬౬

కం. నీపెంపకము మహత్త్వమొ ?
నీ పుణ్యాశీఃఫలంబొ ? నీ దివ్యతయో ?
నీ పుత్త్రుఁడు నీరాజన
దీపంబై వెలిఁగె భూమిదేవి కరమునన్. ౧౬౭

ఆ.వె. అందుకొనుము ! మాత ! అస్మదర్పితము కృ
తజ్ఞతాపురస్కృతంబునైన
వందనాళి ; మాకు నందింపుమీ ! దివ్య
జీవనంబు గలుగ దీవనంబు." ౫౬౮

గీ. అమెరికాయందు స్వామియుద్యమము సాఁగె
మూఁడుపూఁడాలుకాయుల పొలుపుకోడ;
సరవిఁ జదలంటె నా ర్షవిజ్ఞానమందు,
హైందవులయందు బూజ్యత్వ మద్భుతముగ. ౫౬౯

గీ. స్థాపనముసేసి "న్యూయార్కు" పట్టణమున
స్వామివర్యుండు వేదాంతసంఘ మొండు
అచట వేదాంతపాఠ, ప్రవచన, మోక్ష
పథగ వేషణ, మతసహాత్వము లమర్చె. ౫౭౦

కం. దరిసింప మరల "లండన్"
పురజను లాహ్వానమంపఁ బోయెను ; శిష్యో
ద్ధరణంబు, జగత్క్షేమం
కరకార్యారంభ మివియె కద ! లక్ష్యంబుల్. ౫౭౧

శా. ఆరంభించెను స్వామి పాఠములు వే
దాంతంబునన్ ; మెల్లఁగా
వారిం గన్గొని వీరు, వీరిఁగని వా
ర్వార్వచ్చి భూమిష్ఠులై

తారబ్రంబుగఁ దాల్చి చుక్కల నమూం
తం బభ్రమార్గంబునన్
సౌరావాసము కేగుచున్నటులె చిం
తం జేయుచుం ద్రదత్తతన్. ౫౭౨

గీ. కర్మయోగంబు, జ్ఞానయోగంబు, రాజ
యోగహఠయోగములు, భక్తియోగకథలుఁ,
బాటఁబాడిన యట్లు యుపన్యసించె
విజ్ఞుఁ డాతండు ; కొట్టినపిండి దెల్ల. ౫౭౩

గీ. వివిధ పాశ్చాత్యతత్త్వశాస్త్రీయము, హిందు
తత్త్వశాస్త్రీయవిషయ సిద్ధాంతములను
త్రాసునం దూఁచి తత్తారతమ్యములను
స్వామి సభ్యుల నిర్ణయింపంగ నడుగు. ౫౭౪

గీ. స్వామ్యుపన్యాసములు పెద్దవరదల వలె
ముంచివేసెను లండనుపురజనంబు;
నలజడి జనించె వారి హృదంతరముల ;
విపరిణామంబు గలిగె జీవితమునందు. ౫౭౫

కం. ఆతని సందర్శనమును,
నాతనితో ముచ్చటించు, టాతనితో సం
గాతమొనర్చుటయుఁ, బ్రజా
వ్రాతంబు విశిష్టపుణ్యఫలమని తలఁచెన్. ౫౭౬

చ. వదలిరి చేరసారములు
వర్తకు ; లిండ్లకుఁ బెట్టి తాళముల్
కదలిరి పిల్లజెల్లగొని
కాంతలు ; బాలురు వీడి రాటలన్
ఉదయమునందు సాయమున
యోగివివేకుని బోధలన్ వినన్ ;
దదమృతపానలాలసము
నన్యుల కన్య మిలన్ రుచించునే ? ౫౭౭

కం. శతవృద్ధగు 'మాక్స్ముల్లరు'
యతి నామంత్రింపఁ బోయి యాంగ్లంబునకున్
శ్రుతు లనువదించిన మహా
మతి యాతనిచేతఁ బెద్దమన్నన లందెన్. ౫౭౮

కం. ఇరువురును జ్ఞానవృద్ధులె;
యిరువురుఁ దాత్త్వికులె; వారి యాకూటమి సుం
దరమయ్యెను రత్నములో
ధర రత్నముగూడుకొను విధంబున బళిరా ! ౫౭౯

కం. చనె నంత స్వామి * 'ప్యారి'కి
'జినివా'కు న్నచటుగదలి "స్విజర్లాండుం"
గని పిమ్మటఁ జేరెను "జ
ర్మని"కిన్ "డోయిసను" బుధుని మన్నన లందన్. ౫౮౦

*"ప్యారిస్" లోని 'స' కారము మూకాక్షరము (Silent letter)

మ. తను స్తోత్రించు యతీంద్రుఁడో బలికె నం
తఁ “డ్యోయిసన్”పండితుం
“డనఘా! హైందవు లౌరసుల్ నిగమవి
ద్యారాశి; కస్మాదృశుల్
వినుమీ! దత్తులు; పంచమాంశకము ప్రా
ప్తించుంగదా! మాకు; నో
య్యన వేయేండ్లు తపంబొనర్చినఁ జతు
ర్థాంశంబునున్ రాదుగా!” ౫౮-౧

ఆ.వె. బ్రహ్మరథముఁ దనకుఁబట్టినయట్టి “డ్యో
యిసను”పండితునకు నొసఁగి ముదము
విడువలే కతండు వెంబడింపఁగ స్వామి
మరల లండనునకు నరుగుదెంచె. ౫౮-౨

ఆ.వె. అతఁడువచ్చినట్టి యానాఁడు ‘లండను’
పౌరజనము దలఁచెఁ బండువుగను
దప్పిగొన్నయట్లు దద్బోధనములకుఁ
బరుగువారుఁ దొంటికరణి బత్తి. ౫౮-3

కం. మరల నుపన్యాసంబులు,
మరలం బోధనలు, మరల మరలం బ్రశ్నో
త్తరములుఁ స్వామిప్రయత్నం
బరయఁగఁ బ్రతివాని మోక్షమందించుటయే. ౫౮-౪

కం. కని తనయుద్యమ మెంతేఁ
గొనసాఁగుచు వేరుదన్నుకొనఁ బశ్చిమ భూ
మిని, స్వామి పయనమయ్యెను
దన మాతను మాతృభూమి దరిసింపంగన్. ౫౮౫

మ. తనవేదాంతమహోపదేశములచే
తన్ లోకముల్బ్రాఁత లూఁ
పి నివర్తించి తదీయదృక్పథముఁ దె
ల్విం దత్త్వజిజ్ఞాస నా
త్మను బుట్టించె; విచిత్రవృత్తమిది; ప్ర
త్యగ్దిక్ప్రవాహంబుఁ దూ
ర్పునకుం ద్రిప్పిన ప్రాజ్ఞచంద్రుఁడు నరేం
ద్రుం డర్చనీయుం డిలన్. ౫౮౬

గీ. తెలిపి తనయాశయంబు శిష్యుల కతండు
పయనమునకు ముహూర్తనిర్ణయ మొనర్చి
వదలి వ్రేపల్లె మధురకుఁ బయనమైన
శౌరినింబోలెఁ గాంచిరి పౌరులెల్ల. ౫౮౭

౧౭. లండను వీడ్కోలు

ఆ.వె. ఛాత్రపుంగవుండు 'స్టర్డి' మహాశయు
యాజమాన్యమునను యతివరునకు
వీడుకోలొసంగ విపులసన్నాహంబు
నాగరాళి యొక్కనాఁడొనర్చె. ౫౮౮

మ. కమనీయంబు వితానమంటప మలం
కారంబుఁ గావించి, ధూ
పములన్, దీపములన్, మనోహరముగా
భాసించి, పూఁదోరణాల్
ప్రముఖద్వారములందుఁగట్టి గొనక సౌ
వర్ణాసనంబందు స్వా
మి మహోత్సాహతఁ గూరుచుండ నిడి సు
స్మిలింప హస్తధ్వనుల్. ౫౭౯

కం. విభవోపేతము, దివ్యం
బభూతపూర్వమగు నా సభాంతరమందున్
అభినందనపత్రింబును
సభాపతి పఠించె నిలిచి ‘స్పీచి’ బుధుఁ డిటుల్. ౫౮౦

కం. “శ్రీమహనీయగుణా! ఉ
ర్వీమండలమండనా! వివేకానంద
స్వామీ! సర్వప్రేమీ!
గోమీ! గ్రహియింపుమీ!యిగో!మాప్రణతుల్. ౫౮౧

చ. దినదినవర్ధమానమయి
దిక్కుల శాఖలు విస్తరిల్లఁగా
ఘనముగ నేలవేరులు ది
గన్ ప్రబలంబగు మాదు సభ్యతం.

గొని తగ నాత్మవిద్యయను
గొడ్డలిపెట్టులు వేసి చేసిఛే
దనమును, దివ్యజీవనర
థంబున కడ్డడలించి గో యతీ! ప్రా — ౨

గీ. యుగయుగంబులనాఁటి; దనూహ్యమైన
యాదిగల దార్శ సంస్కృతి యార్యమిశ్ర!
'ప్రాఁతది పసిండి 'యను మేలిపలుకు మాకు
ననుభవమునకువచ్చె నీద్దైన దయను. ప్రా — ౩

గీ. బుద్ధభగవాను నెల్లరు పూజసేతు
"రాసియా జ్యోతి" యంచు ; మహాత్మ! నీవు
శోభమానుండ వల'జగజ్జ్యోతి'నాఁగ
నగు స్వభావోక్తియిది; కాద యతిశయోక్తి ప్రా — ౪

ఆ.వె. నేలవిడిచి సాము నెఱపుచు గడపైని
నెక్కి తాండవించు నీప్రజలకు
నీవు "బ్రహ్మవిద్య యిదిగాద" "యిది"యంచుఁ
దెలిపి గర్వముడిపితివి మహర్షి ! ప్రా — ౫

కం. వడఁగొన్నయట్టి వారల
కెడనీరస జీవయాత్ర నెంతయుఁదాపం
పడు మాదృశులకు దేవా!
ఇడెఁ గడునూఱటఁ ద్వదీయహితబోధనముల్ ప్రా — ౬

కం. నీమేలు మఱువఁజాలము
స్వామీ! కైకొంటి మమ్ము ఛాత్రులఁగా; మీ
భూమికి మాభూమికినిఁ
క్షేమంకర! కట్టినావు సేతువు నడుమన్ ౫౯

గీ. లోకబాంధవు భాతి సుశ్లోక ! నీవు
పూర్వపశ్చార్ధగోళముల్ పొందఁబెంపు
నిలిచి పర్యాయమున వాని వెలుఁగఁజేసి
తమముఁబాఁపుము దివ్యబోధమున సతము." ౬౦

మ. పెరలుం బల్కు రోకళ్లోకళ్లుగ సభా
వేదీతటి న్నిల్చి "స్వా
మిరుణం బెట్టులుఁదీర్పఁజాల"మనుచున్
"మేమింక నేరీతిఁ దం
డిరినిం బాసినయట్టి యర్భకుల మా
డిక్కెన్నఁడు?" మం "చెల్లరుం
బరిదేవించుచు స్వామి నాఁపుఁ"డనుచున్
భాషించి రుద్బాష్పులై ౬౧

చ. పలుకుచుఁ బల్కు చొక్కుఁడు స
భాస్థలి నిల్చి యెలుంగు రాల్పడన్
బలుకఁగ రాక పైపలుకు
మానె సగంబున; నాఁచి యూఁచి యె

ట్టులో! యొకరుండు, వాక్కులఁగ
డుం దడఁబాటువహించు చోండు, మా
టలఁడునియించుకోం చోకఁడ
టన్ స్వకృతజ్ఞతఁ దెల్పిర త్తఱిన్ ౭౦౦

కం. ఒక కన్నానందాశ్రువు,
లోకకను దుఃఖాశ్రుకణము, లోలికింపంగా
సకలజనంబులు స్వామికిఁ
బ్రకటించిరి తమజోహార్లపారపుభక్తిన్ ౭౦౧

గీ. తదభినందనపత్రి మాతఁడు గ్రహించి
సభ్యకరతాళనాదముల్ చదలుముట్ట
శాంతరసమొల్కుచున్న యాస్యమున నిలిచి
శిష్యవత్సలుఁడై వచించెను సమాధి. ౭౦౨

కం. అనుకోన్న ముహూర్తంబున
జనవంద్యుం డాంగ్లశిష్య సహితుండై త
న్ననుపఁగ వేవేల్పద్దలు
వనధితటిన్నిలిచి నావపయిఁ బయనించేన్. ౫౧౩

గీ. పత్రికావార్తలం బట్టి స్వామిరాక
నెఱిఁగి యాసేతుహిమశైల భరతదేశ
మార్షధర్మసముద్ధర్తయైన యతని
కర్పణమొనర్పనుండె సుస్వాగతంబు. ౭౦౪

౧౫. సింహళస్వాగతము

ఆ. వె. విజయభేరి యోడ వేంచేయు యతి కర్ఘ్య
పాద్యముల నొసంగఁ బరమభక్తి
నోడరేవునొద్దఁ గూడిరి సింహళ
ద్వీపగతులు పెక్కువేలమంది. ౬౦౫

మ. మినుముట్టంగను హర్షనాదములు స్వా
మిం దింపి; కైసేసి యా
యన కంఠంబును బూలమాలికలతో,
నర్పించి నీరాజనల్,
పెనువాద్యంబులు మ్రోఁగ బుష్పరథసం
విష్టుఁ యతిం బుష్పతో
రణమార్గంబున వారు సేర్చిరి సభా
రంగోల్ల సద్వేదికఁ. ౬౦౬

కం. అనఘుం డలంకరింపఁగ
గనకమయాసనముఁ గురిసెఁ గల్పితసుమవృ
ష్టి నభంబునుండి వింతగ ;
జనకౌతూహలము పెరిగెఁ జాలక యెల్లల్. ౬౦౭

గీ. దివ్యలోకంబునుండి ధాత్రికిని దిగిన
దేవఋషి కట్లు ప్రజలు జేజే వఠింప
శాంతరసమును, బ్రహ్మతేజంబు మెరయ
వేయిసూర్యులపెట్టయి వెలిఁగె గద్దె. ౬౦౮

కం. హిందూప్రతినిధి యగు " ఆ
నందకుమారుండు " ముందునన్ నిలఁబడి యా
నందాశ్రువుల వివేకా
నందస్వామ్యంఘ్రులకుఁ బ్రణామ మొనర్చెన్. ౬౦౯

ఆ. వె. " స్వాగతంబు ! స్వామివర ! వివేకానంద !
స్వాగతంబు! నీకు జ్ఞానరాశి !
స్వాగతంబు! నీకు సర్వలోకారాధ్య !
స్వాగతంబు ! నీకుఁ బారికాంక్షి ! ౬౧౦

కం. స్వామీ ! విశ్వమతసభా
ధామము శృంగమున నార్షధర్మపతాకన్
స్థేమమున నిలిపి పశ్చిమ
సీమ తలను వ్రాల్చు నీకు జేజేలయ్యా ! ౬౧౧

గీ. ఓ మహామతి ! యయ్యగస్త్యోదయమున
బురదవిఱిగినయట్లు నీపోకకతన
విఱిగె పాశ్చాత్యపాషండ వివిధమతము
లాసభం దేఱె జలమట్లు లార్షమతము. ౬౧. ౨

కం. మనలను బానిసలనుకొను
జనులను మనబానిసలుగఁ జలిపితి స్వామీ !
నిను గౌరవించుటనఁ జం
ద్రునకున్ నూల్పోగొసంగు త్రోవ యగుఁగదా! ౬౧౩

ఉ. ముప్పదిమూఁడుకోట్ల జన
ముల్ తలయెత్తి మనంగఁజేసి నా ;
వెప్పుడు నీదు పేరు స్మరి
యించుకొనంగను జేసినావు ; క
న్విప్పొనరించి మోక్షపద
విన్ నడిపించితి వన్యధర్మ్ములన్ ;
ఇప్పుడమిన్ భవాదృశుల
నెయ్యెడలం గనమైతి మోబుధీ! ౬౧౪

గీ. మన సనాతన మత ధర్మమునకు స్వామి !
నీవొనర్చిన మహనీయ సేవఁ దలఁప
బదములు సమర్థములుగావు పలుకుటకును
వ్రాయుటకు ; మౌనమే సమర్థకము నిజము. ౬౧౫

కం. ఏతఁడు జననంబందుట
జాతిసమున్నతి వహింపఁజాలును భువి యం
దాతని జన్మమె సఫలము;
లాఁతులుగారే ? యజాగళ స్తనసదృశుల్. " ౬౧౬

చ. అనిపఠియింపఁగాఁబడిన
స్వాగతపత్రిక స్వీకరించి యా
యన కరతాళనాదనిన
హంబులు నింగినిముట్ట నిల్చి వం

ధనములచేత వారికిఁ గృ
తజ్ఞతఁదెల్పి వచించెఁ దా "సనా
తనమత ధర్మదేవతదె
త్వత్కృతసత్కృతి"యంచు నమ్రుఁడై.

మ. మరియుం బల్కెను స్వామి "ఆర్యమతధ
ర్మంబుం గ్రియాశూరులై
చరియింపుండు ! గ్రహించి సాంఘికదురా
చారంబులం ద్రోలుఁడీ !
పరిరక్షింపుఁ డనాథలోకముఁ గృపా
వచ్చిత్తులై నిచ్చ; లి
ద్ధరణిన్ మాధవసేనగాఁదలఁపుఁడీ !
తత్సేవ మోక్షార్థులై." ౬౧౮

కం. అతఁ డంతటఁ "భారతవ
ర్షము"గుఱించి కనులు రహింవిప్పి కనన్
శ్రుతపూర్వముగాని కథా
తతితోడ నుపన్యసించెఁ దత్రత్యులకున్. ౬౧౯

గీ. ఆ'కొలంబో'పురమునుండి యతఁడు గదలి
"కాండి" 'జాఫ్న'దులందు స్వాగతముఁగొంచు
దివ్యసందేశ మిడుచుండెఁ దీర్ఘసేవ
కట్లు తనుఁజూడవచ్చినయట్టి ప్రజకు. ౬౨౦

౧౬. భాస్కరసేతుపతి స్వాగతము

కం. అటనుండి స్వామి 'పాంబన్'
పుటభేదనమునకుఁ జనియె; భూనాథుం డా
దట "భాస్కరసేతుపతి" యను
చటఁ బ్రతిపాలించుచుండె సందర్శింపన్. ౬౨౧

మ. అతఁ డాస్వామిపదాంబుజంబులకు సా
ష్టాంగప్రణామంబు లా
యతభక్తిన్ సవరించి యిచ్చియును బా
ద్యార్ఘ్యంబు, లర్పించి హా
రతి, నాసీనునొనర్చి యాత్మశకటీ
రాజంబుపై, లాఁగె నూ
డ్చి తురంగంబుల రాజవీథిఁబడి "జే
జే స్వామి"కం చాడుచున్. ౬౨౨

గీ. రామలింగేశ్వరస్వామి స్వామివరుఁడు
దర్శనమొనర్చి యాత్మసందర్శనమున
కరుగుదెంచిన భక్తసంప్రార్థితుఁడయి
భక్తియోగంబుగూర్చి యుపన్యసించె. ౬౨౩

గీ. "తీర్థమందురు తత్త్వోపదేశనమును,
దదుపదేష్టను; నిలను దత్ప్రాప్తి పొందె
దేశదేశంబులందు యాత్రింపవలయు;
నతఁడు హిమమును రవివోలె నఘము లడఁచు. ౬౨౪

ఆ.వె. భక్తిలేనిపూజ పత్రిచేటందురు;
పత్రిపూజ సలుపవలయు భక్తి;
హృదయసరసిజమున నీశ్వరార్చనసేత
యుత్తమోత్తమంపు బత్తి సుండు. ౬-౨౫

కం. గుడిలోపలివిగ్రహమే
యెవఁడను భ్రమియింపవలవ దీశ్వరుఁడని; యీ
తఁడు పడుగుపేకలై యొ
ప్పెడుఁ దరతమభావముడిగి విశ్వమునందున్. ౬-౨౬

కం. విరిదండ బొందువలె నీ
శ్వరుఁడు భాసిల్లు జీవజాలమునఁ, దదీ
శ్వరు సేవింపుఁడు దీనో
ద్ధరణద్వారమునఁ జూపి త్యాగము సతమున్. ౬-౨౭

గీ. సకలకాలంబెవో ! దురాచారములనె
సలుపుచు జనుండు దీర్థయాత్రలకు వెడలుఁ;
గడుగఁజాలవు జలములక్కల్మషములఁ
గాలు నను తాపతప్తుండు గా నతండు." ౬-౨౮

ఆ.వె. ఇట్లు బోధసేసి యెలమిఁగొల్చిన స్వామి
బ్రీతిగొలుప నాఁడు సేతుపతియు
నన్నవస్త్రదాన మాచరించెను; బీద
సాదు లెదిగినట్లు మోదపడిరి. ౬-౨౯

సీ. సేతుపతిరాజు శ్రీస్వామి మాతృభూమి
నడుగుపెట్టిననాఁటి చిహ్నముగఁ బెద్ద
ప్రస్తర స్తంభ మొండు నిర్మాణపఱచి
యందుఁ జెక్కించె నీ క్రింది యక్షరములు. ౬౩౦

మ. " అనవద్యుండు ప్రతీచ్యఖండము వివే
కానందుఁ డుద్బోధఁ బా
వనముం జేసి సనాతనార్య మతముం
స్థాపించి సౌభ్రాత్రముం
జనుపొందించి, సశిష్యుఁడై భరత భూ
మిం డిగ్గి మున్ముందుగాఁ
దనపాదార్పణముం బొనర్చిన పవి
త్రక్షేత్ర మీసీమయే. " ౬౩౧

ఆ.వె. రామనాథనగరరాజు భాస్కరసేతు
పతిని ననుగమించి స్వామి సభను
స్వాగతము గ్రహించి స్తవియించె 'రాజర్షి'
యంచు ధర్మరతుని నతనిఁ బెద్ద. ౬౩౨

ఆ.వె. మహితుఁ డతఁడు వెడలి మధురను, తిరుచ్చినా
పల్లి, కుంభఘోణపత్తనములఁ
గనుచు, స్వాగతములు గొనుచుఁ జెన్నపురంబుఁ
జనుచునుండె ధూమశకటిపైని. ౬౩౩

ఉ. స్వామిదిదృక్షమాణజన సంఘ
మొకానొకస్ట్రేషనోద్దఁ ద
త్స్వామిని రైలునాఁపుమని
ప్రార్థనఁజేసి, పృథాశులై క్షణం
బేమియుఁదోఁచకుండి దుది
నెల్లరు నిన్నుపటాలబద్దెలం
'దేమయినన్ సరే' యని శ
యించిరి పెద్దశరించి యుత్తతిన్. ౬౩౪

ఆ.వె. దూరదర్శియైన ఘూామశకటయంత
బండినాఁపఁ, గనులపండువుగను
దర్శనంబొనర్చి తండోపతండముల్
ప్రజలు గొనిరి స్వామిపాదధూళి ౬౩౫

కం. ఆశీర్వదించి, ధర్మ
ప్రాశస్త్యము, దుర్గతోద్ధరణమును దగ ను
ద్దేశించి కఱచె స్వామి ; హృ
దాశ ఫలించుటను వారలరిగిరి ప్రీతిన్. ౬౩౬

మ॥ భగవానుండగుస్వామి రైలు నట "నాఁ
పంజాల"నం చెంతయుం
బొగరుంబోతయిపల్కు 'మాస్టరు' మహో
మూఘుండు దర్శించి కే

లోఁగి చేరఁ స్వామికిఁ ; నాప్రజంబలికె
"మీ పుణ్యాన నేఁగంటి శ్రీ
భగవత్పాదుని ; దోషి నైతి మొదటం ;
బ్రార్థింతు" నంచుఁ దగఁ. ౬౩౭

౨౦. చెన్నపుర స్వాగతము.

సీ. స్వర్గపురలక్ష్మి ధర్మదేవతకుఁ బోలెఁ
చెన్నపురలక్ష్మి యాగాగ్నిసన్నిభుఁడగు
స్వామి కాతిథ్యమర్పింప సజ్జితయయి
చెలువుమెయినిల్చె "ఎగ్మూరుస్టేష"నందు ౬౩౮

కం. పురజనులెల్లరుఁ దమ హ
త్తురంగమంబులనుగట్టి తోడ్కొని వెసఁదె
చ్చిరి తద్వాళంబమోర్వక ;
యరుదెంచెను నైలు జయజయధ్వని చెలఁగన్ ౬౩౯

ఆ.వె. త్రొక్కుకొంచు నొండొరులఁ ద్రోసికొంచును
స్వామిగూరుచున్న బండి డాసి
ప్రజలు గర్భగుడినిఁ బరిఢవిల్లెడు వేల్పు
భాతి మెరయుచున్నవానిఁ గనిరి. ౬౪౦

కం. తోమాలెఁబోని చక్కని
పూమాలను జారుకంఠమునఁ దొడుగంగా
దామోదరుఁడై మెరసిన
స్వామికిఁ బాద్యార్ఘ్యములను సలిపిరి పూజల్ ౬౪౧

సీ. 'జయ! వివేకానంద! జయ! రామకృష్ణ శి
ష్యాగ్రగణ్యా! స్వామి! స్వాగతంబు"
"జయ! సనాతన ధర్మ సంస్థాపనాచార్య!
జయ! విద్వదగ్రణీ! స్వాగతంబు"
"జయ! విశ్వమతసభాజయపట్టభూషణ!
జయ! పుణ్యపూరుషా! స్వాగతంబు"
"జయ! భారతీయ యశశ్చంద్రికా చంద్ర!
జయ! దీనసేవకా! స్వాగతంబు"

గీ. స్వస్తి! భువనేశ్వరీ పుణ్యభాగ్యమూర్తి!
"స్వస్తి! శ్రీ విశ్వనాథార్య వంశరత్న!"
అని పతాకితమగు తోరణాధ్వమందుఁ
బ్రజలు మెరవళ్లు నడిపింప స్వామివెడలె. ౬౪౧

కం. పునరుక్తపదాభాసము
లనఁదగె జయజయరవంబు, లాయతివర ద
ర్శనములును, వానిమృదుభా
షణసంశ్రవణములు, నాప్రజాస్తోమములోన్. ౬౪౪

కం. స్వకళాశాలసమీపము
నకు రాఁగ మహోత్సవము ప్రణతులిడి విడి త
చ్ఛకటాశ్వంబుల లాగిరి
స్వకరంబుల 'జే'యటంచు బాలురు స్వామిన్. ౬౪౪

ఆ. వె. అడుగులంటి, కావిమడుఁగుఁ గండ్లకుసద్ది;
తోడనడచి, పాదధూళిఁ దాల్చి,
గాలిదాఁకుఁగోరి, కడిఁది సేవించిరి
చిన్న పెద్దలెల్లఁ జెన్నపురిని. ౬౮౫

మ. నవరాత్రంబులు చెన్నపత్తనమునన్
వాసించి కావించె శి
ష్యవరప్రార్థితుఁడై యహర్దివ ముప
న్యాసంబులన్ స్వామి " హైం
దవవేదాంతులు"; "భారతర్షితతిఁ"; ప్ర
త్యక్షమ నాయుద్యమ
పువిధానంబు"ల "భావిభారతపథం
బుం"గూర్చి రుచ్యంబుగన్ ౬౮౬

గీ. చెన్నపురమందు స్వామి యున్నన్ని నాళ్ళు
ప్రజకుఁ దిరునాళ్ళయయ్యెను; స్వామికథయు
రామకథయయ్యె నదసీయరమ్యమూర్తి
శ్రీసదాశివమూర్తియై చిత్తమెక్కె. ౬౮౭

గీ. ధర్మశాస్త్రోక్తసన్న్యాసిధర్మముల న
తండు పాటింపఁడఁట; నిషిద్ధము సముద్ర
యాన మొనరించెనంట; యయ్యఘము మోఁచి
తెగడికొనుచుండి రచటి శ్రోత్రియులు వాని. ౬౮౮

మ. తిలకోపాహ్వ్యుఁడు, లోకమాన్యుఁడు, మహా
ధీ బాలగంగాధరుం
డలస్వామిం దనపుణ్యపత్తనమునం
దర్శించి సందేశవా
క్కుల నాలింపఁగఁజేయ రాష్ట్రియులకు
త్కుండయ్యె; నాకోర్కి ని
ష్ఫలమయ్యెన్ససిలేమి స్వామికిఁ దదా
హ్వానంబు సెల్లింపఁగన్. ౬౭౯

ఆ.వె. లోకమాన్యుఁడతఁడు; లోకమాన్యుఁడితండు;
నొండొరువుల కెడఁదనుండెఁ బ్రీతి;
కర్మయోగి యతఁడు; జ్ఞానయోగి యితండు;
క్షేమకరులె జగతికిని నిరువురు. ౬౮౦

ఆ.వె. పలవరించుచుండె స్వసుతరత్నము, లోక
రత్నమైన స్వామి రాకకొఱకు
వంగదేశమాత పవలును రేయియుఁ
గనుచునుండె దారి దినదినంబు. ౬౮౧

ఆ.వె. చెన్నపురికి స్వామి చేరిన ట్లాలింప
నారటంబు హెచ్చె నతనిఁ గాంచఁ;
బ్రియజనంబు దగ్గఱించినకొలఁది సం
బంధిహృదయ మక్షమత్వ మొందు. ౬౮౨

ద్రదినికాయంబు గరుత్పరంపర సము
త్కృత్తంబుఁ గావించి వ
చ్చిన వాస్తోష్పతినిం దలంపునకుఁ దె
చ్చెం దద్విజాగ్రేశికిన్. ౬౬౦

కం. జనులెవ్వరుఁ గనివిని యెఱుఁ
గని స్వాగత సభను స్వామిఁ గాంచనపీఠం
బున నునిచి పుష్పవృష్టి న
తనిపైఁ గురియించి స్వాగతముఁ జదివిరిటుల్. ౬౬౧

గీ. "స్వాగతము! రామకృష్ణ శిష్యాగ్రగణ్య!
వంగ జననీ శిరోరత్న! స్వాగతంబు!
భారతజ్యోతి! శైవమ్ము స్వాగతంబు!
వైదికమతోద్ధరణ! యోగీ! స్వాగతంబు! ౬౬౨

గీ. "ఇది మహోదయంబ" "యిద్ది బ్రహ్మోత్సవం"
"బిదియె విజయదశమి యిలకు" ననిరి;
సర్వపర్వములును స్వామి మొత్తంబయిఁ
గూడినట్లు మాకు నేఁడు దోఁచె. ౬౬౩

కం. ధరియించినావు స్వామీ!
నరేంద్రనామంబు చిన్ననాఁ; డది యయ్యెం
బిరు దపుడు నిపుడు; పొగడం
దరంబె? త్వత్పితృసుదీర్ఘదర్శిత్వ మిలన్. ౬౬౪

ఆ.వె. ఆరిపోవనున్న యార్షధర్మజ్యోతిఁ
జమురు నింపి లెస్స శతసహస్ర
భానుదీప్తి వెలుఁగు దానిచే నెల్ల ఖం
డముల యిరులఁ ద్రోలఁచినావు స్వామి! ౬౬౫

గీ. రత్నగర్భాహ్వయంబు సార్థత వహించె
స్వామి! సుతరత్నమైన నీ జన్మమునను;
'మాతృదేవో భవ' యటన్నమాట నిలిపి
తివి భరతమాత ఋణమును దీర్చివైచి. ౬౬౬

గీ. రాష్ట్రముల నీకతన వంగరాష్ట్ర మలరె;
దేశములయందు భారతదేశ మొప్పె;
ఖండములయందు 'ఆసియాఖండమమరె';
"అత్యతిష్ఠద్దశాంగుళ మ్మ"నఁగ స్వామి! ౬౬౭

ఆ.వె. మా సహోదరుఁడవు; మా సహాధ్యాయివి;
మా సఖుండ; వింక మా గురుండ;
వొక్కటేమి? స్వామి! నిక్కంబు మా కేమి
కావు? నీకు నేమి కాము మేము?" ౬౬౮

గీ. సభ్యపక్షంబునఁ బఠించి స్వాగతంబు
రజతపేటిక నిడి సమర్పణ మొనర్ప
స్వామి తదనుగ్రహార్థంబ సంస్పృశించె;
ధన్యవాదంబులు వియత్పథంబు నంటె. ౬౬౯

ఆ.వె. అంత స్వామి లేచి హర్షధ్వనులతోడఁ
దన కృతజ్ఞభావమును వచించె
మొగిచి కేలుదోయి దృగమృతపూరంబు
సభ్యజనము మీఁద జాలువాఱ. ౬౩౦

మ. 'ఎవరెస్ట్' శృంగముకన్నఁ దుంగముసుఁడీ !
హిందూమతం బొండె; యి
య్యవనిం; గన్పడరాత్మదర్శనముకై
యంతంత యత్నించిన
ట్టి వివేకుల్ మననేలఁ దక్క, 'నహి' చుం
డీ ! యార్షధర్మంబుక
న్న విశాలంబు సహిష్ణువైన దొకఁడ
న్యం బీ ప్రపంచంబునన్. ౬౭౧

కం. శ్రుతియుక్త్యనుభవముల నీ
మతంబె స్థాప్యంబు; లాఁతిమతములు గావీ
క్షితి; మన కుపదేశింపఁగ
సితర మతాచార్యవర్గ మేమి యెఱుంగున్? ౬౭౨

కం. మన కేది హేయమో! దా
ని నుపాదేయముగ మది గణించు ప్రతీచ్యుల్
మనకుం గఱపెడివారఁట!
జనుపాంథులు చూపఁగలరె సరియగు బాటన్? ౬౭౩

ఆ.వె. ఒక్కయూరి కొప్పుచుండు వేఱొవలు;
దనరు నందు సత్పథంబొకండె;
ముక్తికున్న మార్గముల నార్షమార్గంబె
యుర్వియందు నుత్తమోత్తమంబు. ౬౭౪

కం. మనల సనాతన సంస్కృతి
యనుదార, మనుత్తమంబు, నని పొగడికొనం
బని తీఱునె? యౌషధగుణ
మును వర్ణించిననె రోగము ప్రశాంతిలునే? ౬౭౫

కం. "సకలంబు బ్రహ్మమయ" మని
శుకానువాదంబొనర్చి సూరులు గడు జా
తి, కుల, తరతమత్వంబులు
ప్రకటించుచు; సందొసంగెఁ గ్రైస్తవుల కిదే! ౬౭౬

కం. కులతారతమ్యరాహువు
గళంబు వెల్వడిన గాని కనఁబడదు సుఁడీ!
ఇల వేరికినిన్ బ్రహ్మము;
కలుగదుగద! మోక్షమపుడుగానియరయఁగన్. ౬౭౭

ఆ.వె. వట్టిసాంఘికములు వర్ణధర్మంబులు;
కావు పారమార్థికములు దలఁప;
ఆకు నాకుచుండి రవివేకులై బెల్ల
మువలఁ బాఱవైచి యవనిజనులు. ౬౭౮

సీ. తల్లి గోసిన పిల్లను దాదిగోయు ;
బ్రాహ్మణుఁడుదాఁకకున్న నెవ్వఁడు దాఁకు ?
మాలనింగాంచి త్రోసి దూరాల కేఁగ
నీశ్వరుఁడు వాని దూరాల కేఁగఁడేమి ? ౬౭౯

ఆ.వె. వాదులాట వలదు పరమతస్థులతోడ ;
నెవరి త్రోవ వారి నేఁగ నిండు ;
ఆత్మరక్షణార్థ మాయత్తులరగుండు ;
రమ్మనుండు వారు రాఁదలంప." ౬౮౦

కం. అనిమరియు 'షికాగో' పుర
మునుపన్యాసముల సారమును, దద్దేశం
బునఁ దనపూనిన యుద్యమ
మును బూసఁగ్రుచ్చినట్లు బోధలొనర్చెన్. ౬౮౧

౨౨. 'రామకృష్ణ సేవా' సంఘస్థాపనము

కం. తరువాతఁ గొలఁదినాళ్ళకు
జరిపించెను రామకృష్ణ జన్మోత్సవ మే
గురువున కేశిష్యుండును
జరిగింపనిపగిది లోకసంస్తుత్యముగన్ ౬౮౩

కం. మతసామరస్య పూర్వము
క్షితివేదాంత ప్రచారకృత్యము, దీనో
ద్ధృతి, దేశీయపరిశ్రమ
తతివృద్ధియు, సంస్థ ముఖ్య ధర్మములయ్యెన్. ౬౮౪

ఆ.వె. సూత్రములకు వ్యాఖ్యచెప్పిన నిమ్మాఁడు
ధర్మములకు వివృతి దద్దఁబెరిగెఁ ;
త్యాగసేవలే ప్రధానంబు ; శుద్ధస
న్న్యాసివరులె దానినడపువారు. ౬౮౫

మ. నిగమాంతంబుల నాత్మమోక్షణమె వ
ర్ణింపంబడెఁ లక్ష్యమై ;
తగ నీసంస్థకు దీనమానవసము
ద్ధారంబు వేఱొండు రెం
డగులక్ష్యం ; బిదె యాంతరధర్మమగుఁ ; గ
న్యాదుల్ స్వమోక్షార్థు లి
వ్వగ దుఃఖార్తశకుంతలాదులకు సే
వల్ సేసి రక్షింపరే ? ౬౮౬

౨౩. స్వామి దివ్యానుభవములు

ఆ.వె. దాని దీనిఁగూర్చి తన్నుఁబ్రశ్నించెడు
వారలకు వచించు స్వామివరుఁడు
స్వానుభూతు లప్పుడప్పుడు ; శంకింప
వలనుగాదు ; నమ్మవలయు వాని ౬౮౭

సీ. " అమెరికాఖండమున నొక్కయంబుజాక్షి
నిండుఁబ్రాయంపుఁజిన్నది ; నే వచింపఁ
గృష్ణకథ విని యెడఁద రేకెత్త బత్తి
విడిచి సర్వస్వ మొక్కదీవినిఁ దపించె. " ౬౮౮

మ. "ఎల్లప్రాయంబునఁగామ పీడ పడ లే
కిద్దానినిన్ మించు బా
ధ లభింపం బ్రశమిల్లు నిద్దియని ని
ర్దగ్ధజ్వాలత్స్వేదినీ
స్థలిఁ గూర్చుంటిని ; మాయమయ్యె స్మరసం
తాపంబు; నేఁ బొందితిన్
బలవద్బాధను బుండువాఱుట నితం
బద్వంద్వ మార్మాసముల్." ౬౮౯

ఆ. వె. "పెక్కుచోట్ల నాకుః బెనుపిశాచంబులు
కానిపించి నన్ను దీనముగను
గాంచుచుండ వానికథ నెఱింగి విముక్తి
కోఱకుఁ బ్రార్థనములు జరిపియుంటి." ౬౯౦

ఆ. వె. 'అమరనాథ' శివుని నర్చించు నాకు సా
క్షాత్కరించి కని ప్రసన్నదృష్టి
సంస్పృశించి శిరసు "స్వచ్ఛందమరణంబు
గలుగు నీ" కటంచుఁ బలికి పోయె. ౬౯౧

మ. "గుడినింగూల్చిరి క్రూరకర్ములు దురు
ష్కుల్; దేవి మైలయ్యె" నం
చెడ క్షోభిల్లుచునుండ నొక్కయెడ నే
నెంధుండియో వింటి ని

నుడువుల్; "నీదగు కొంపగూలినటులన్
దుఃఖింతువు; వేమయ్యె? నా
కెడరే? మెవ్వఁడు కాఁపువాఁడు? ఏను న
న్నే! నీవు రక్షింతువే?" ౬౯–౨

గీ. క్షుద్ర దేవతావిష్టుఁడో కొగ్రుఫుఁడో కటఁ
గడిఁది జ్వరతాపమునఁ గేకలిడుచుఁ, బఱచు,
చెగురుచును, సొమ్మసిలుచుండ, నే స్పృశింప
వాని దూరాదల, త్రుటిలోన స్వస్థుఁడయ్యె. ౬౯–౩

కం. మఱునాఁ డెటనేని సభాం
తరమందు నుపన్యసింపఁ దలఁచిన విషయం
బఱిఁదిగ నారాతిరి యె
వ్వరొ? నాకుంగలుపుచుండ్రు స్వప్నంబులందున్. ౬౯–౪

చ. అలసటఁ జెంది కూలఁబడి
నప్పుడు గాంచెను, జింకిపాఁతయుం
గలుగని వేళఁ గప్పుకొన,
నాఁకట నేలను వ్రాలి సత్తువిం
బలము నొసంగి గాత్రమున,
బట్టను బైఁబడవైచి, కూర్మి ని
చ్చలమగు చద్ది చేతికిడి
పోఁకె మహాత్ముఁ డెవండొ 'యాత్రి'లన్

కం. జ్వరితుఁడయి శిష్యుఁ డొక్కఁడు
మరణోన్ముఖుఁ డైనతఱి నమఃపూర్వముగా
గురుదేవు నస్థితీర్థము
శిరసునఁ బ్రోక్షించి త్రాగఁ జేసితి; బ్రతికెన్. ౬౯౬

కం. ఒకసి మొగంబును గనఁగనె
సకలంబగు బ్రకృతియగును సాక్షాద్భూతం
బు కరామలకంబన రా
మకృష్ణుని యనుగ్రహము సమగ్రము నాపై. ౬౯౭

౨౪. శిష్య సన్న్యాసదీక్ష

గీ. తన మతంబునఁ దనబోధ లనుసరించు
చుత్తమబ్రహ్మచర్య సముజ్జ్వలులగు
నాత్మశిష్యుల కతఁడు సన్న్యాసదీక్ష
శాస్త్రవిధి నిచ్చి యిట్లు శిక్షణ మొనర్చె. ౬౯౮

ఆ. వె. "మీర లింతదనుక దూరస్థులయి లోక
మునకు జపతపముల మునిఁగి సతత
మాత్మమోక్షమునకె యారాటపడుచుంటి;
రింకనలయు లోకహిత మొనర్పు. ౬౯౯

కం. గురుదేవుఁడు వాక్రువ్వఁడె?
దరిద్రనారాయణులను దమి సేవింపం
బిలువీఁకను బుట్టఁగ వే
[illegible]లేనియు జ్ఞానమయ్యు మహోదయం దనుచున్.

సీ. జాతిమతభేదములు ద్రుంచి సతము మీరు
గ్రుడ్డివాండ్రకుఁ గన్నులై, కుంటివాండ్ర
కడుగులై, క్షుధార్తుల, కామయావితతికి,
నన్నమై, యౌషధంబయ్యు నోమవలయు. ౨౦౧

కం. నెలకొలుపుఁ డన్నసత్రం
బులు, విద్యావైద్యశాలములు భిక్షముచేఁ;
గొలువవలె సర్వథా పతి
తులఁ; దమ్ములవలె సముద్ధృతులఁ జేయవలెన్. ౨౦౨

సీ. మాతృగమనాదులగు మహాపాతకముల
కర్తలైనను మన కనుకంపనీయు;
లవని వనుతాపవహ్ని దాహం బొనర్చి
స్వర్ణమునుబోలె వాని భావను నొనర్చు. ౨౦౩

కం. ప్రతివానియందుఁగల ని
ద్రితశక్తిని మేలుకొలిపితిరయేని క్షితిన్
అతఁడు హనూమంతుండయి
ప్రతిరోధము లేని వీరవరుఁడై పొలుచున్. ౨౦౪

ఆ.వె. కడుపు గాలుచుండఁ గావలె నెవనికి
ధర్మబోధ? లౌషధమునఁ గాక
శాంతపడునె? తీవ్రమున్న పాతవ్యాధి
పూయఁ జందనమ్ముఁ బూఁతఁ బైని. ౨౦౫

ఆ.వె. "కర్మబంధకంబుగాదె ? మోక్షార్థికి"
నంచు మీరు సంశయించుచుంద్రు ;
ముక్కుమూసికొనియె మునులు గూర్చుండిరే ?
చేయరైరె లోకసేవ వారు ? ౨౦౧

ఆ.వె. స్వసుఖపరభిలాష భాస్కరుండటు లోక
బాంధవులుగ మెలఁగవలయు మీరు;
గాలకూటమట్లు కామినీకాంచనం
బులను దోలఁద్రోయవలయుఁ జుండు ! ౨౦౨

ఆ.వె. కోసివేసి మమతఁ, ద్రోసివేసి యహంత
మానవాళియెల్ల మాధవులని
నీచమనక దేనినేనిఁ గార్యంబును
సలుప నుత్సహింపవలయు ! వినుఁడు ! ౨౦౩

సీ. కాదు ! మన లక్ష్య మాత్మమోక్షం బొకండె
లోకమోక్షంబుగూడ నాస్మాకలక్ష్య;
మిద్ది వెలియైన యాత్మమోక్షేచ్ఛ దగదు;
పరులు పస్తుండఁ దాఁదింట భావ్య మగునె ; ౨౦౪

మ. తమప్రారబ్ధఫలం బవశ్యమనుభో
క్తవ్యమ్మటం చార్తబృం
దము నీక్షింపనివా రపండితులు స
న్న్యాసిబ్రువుల్ చుండి ! యూ.

స్థిరమతాదర్శము రామకృష్ణగురు భా
ష్యం బిడ్డగాఁ ; దాఁత్మమో
క్షముతోఁ బాటు యతింపఁగావల జగ
త్కల్యాణ కార్యార్థమై. ౨౧౦

కం. యమములగు నస్మాదృశులే
యమమోఘముగ నిర్వహింప సమర్థులు పైకా
ర్యములను ; గృహి సంస్కృతి పం
కము నుండి పదంబుఁ గదపఁగాఁజాలఁ డయో!" ౨౧౧

సీ. ఛాత్రు లుపదేశములు శిరసావహించి
వ్రాల నడుగుల దీవించి స్వామి పలికె
" చేరితిరి మీరు జీవితశిఖరమునకు ;
ధన్య మీమాత ; మీజన్మధన్య" మనుచు. ౨౧౨

కం. పదఁపడి సుగ్రీవాజ్ఞగ
నెద గురునానతిఁ దలంచి యోగిరి శిష్యుల్ ;
మొదలిడిరి నాఁటినుండియె
వదలక సాధనా లోసర్వ స్వామివచనముల్. ౨౧౩

సీ. అలసి వేదితతోఁ 'జోసఫైను' కాంత
'ఓలిబుల్' సతి, 'మెక్లౌడు' యువతి, 'ముల్ల'
రంగనయు బ్రహ్మచారిణులయి సురాప
గాతటిఁ దపింపఁజనిరి దీక్షనువహించి. ౨౧౪

గీ. తీక్ష్ణతపములనేని సాధింపరాని
యాత్మసాక్షాత్కృతి లభించె నాసతులకుఁ
దనదు గురుదేవుఁడిడిన చందమున స్వామి
తనదు కరపంకజమున నొందలను దాఁక. ౨౧౫

ఆ.వె. వచ్చికర్మఠుండు స్వామిఁబృచ్ఛించె "స
స్పృశ్యులగు ప్రతీచ్యశిష్యులకెటు
నీవు బ్రహ్మవిద్య నేర్పితి? వారితోఁ
గలిసి కుడుతువిద్ధి కాదె దొసఁగు? ౨౧౬

కం. ఇతరులనుకొందురనియును
మదిఁదలఁపక యాంగ్లయువతిమండలితోడన్
సతతంబుఁ జరింతువు 'మిం
డతపసి' యను బిరుదు నీకు న్యాయము దాల్పన్" ౨౧౭

ఆ.వె. అనుచు స్వామియనియె "నార్య! యియ్యవని నె
వ్వాని తాతముల్లె బ్రహ్మవిద్య?
చేరి కోరినట్టి జిజ్ఞాసువులకెల్లఁ
గాదు నాక కఱపఁ గడఁగవలయు. ౨౧౮

కం. మడుఁగేమిటి? మైలేమిటి?
పుడమిని సన్న్యాసులకు; నపుణ్యులనే నీ
తఁడు తాఁకులఁ బుణ్యులఁ జే
యఁడె? చేయండేని నెట్లు యతియనఁబరగున్? ౨౧౯

కం. లోకము మూయఁగ గలదే?
మూకుడు; క్షుద్రులగు కోటిమూఁకల యఱపుల్
గైకొనము; ధర్మమార్గము
నేకరణిని విడువఁజాల మేఁగా పెక్కుల్ ?''   ౭౨౦

కం. ఒకనాఁడు స్వామి (శ్రీ) రా
మకృష్ణమఠసృష్టి సేయ మదిఁదలఁపఁగఁ గొం
చకహంప్రథమిక నిజ శి
ష్యకోటి గావించె సిద్ధ సంకల్పునిఁగాఁ.   ౭౨౧

ఆ. వె. నామశేషుఁడయ్యె రామకృష్ణుఁడు మహా
కృతివహించి మహానవ్యక్తిఁ బూనె
శిష్య శిక్షణంబు: సిద్ధులు మరణింత్రె?
అపరమూర్తిఁదాల్చి యవతరింత్రు.   ౭౨౨

కం. గురుకులవిధానమున నే
ర్పఱచి కళాశాల శిష్యవర్గంబునకుం
గఱపుచుఁ, గళ, లాగమములు
జరిపెను గాలంబుఁ గొంత స్వామి మఠమునఁ.   ౭౨౩

సీ. అమరనాథాదులయిన క్షేత్రములఁ గాంచు
తమినిఁబయనించి దేశదేశములయందు
స్వాగతంబులు గొంచు స్వభక్తతతికి
ధర్మశిక్ష నొసర్చు చాతండు దిరిగె.   ౭౨౪

౨౫. ద్వితీయ 'అమెరికా' ప్రయాణము

ఆ. వె. తన్ను నమెరికాకు దయసేయుఁడని రాఁగ
విన్నపంబులపైని విన్నపంబు
శిష్యవత్సలుండు, శ్రేయోభిలాషి; జి
జ్ఞాసుదీప మతఁడు చనియె మరల. ౭౨౫

కం. తనతన సమీపమందే
జనకుండు వసింపవలయు నని బుత్త్రుఁడు గో
రిన, నాతఁ డెల్ల పుత్త్రకు
లను భార్యయమునఁ గాంచి లాలించుఁగదా ! ౭౨౬

గీ. స్వాగతములంది స్వామి 'న్యూయార్కు' పురిని
బోయి యామెరికాతుఁడయి 'కాలిఫోర్ని యాకు'
'లాసు ఏంజిలిసు' నకు "ఓకులాండు" నకును
నట నెతాఘకమిచ్చె నుపన్యాసములను. ౭౨౭

కం. స్థాపించి రతని వేదాం
తోపన్యాసముల విని యహో! 'సమితుల' నా
నా పత్తనములఁ బౌరులు
దీసి జనింపంగఁ దదుప దేశములందున్. ౭౨౮

కం. దినదినము నుపన్యాసము,
దినదిన మభిలాషిశిష్యదీక్షాదానం
బనుదినము సంఘసంస్థా
పనయాత్రలు; లేదు తీరుబడి స్వామికటన్. ౭౨౯

కం. చెఱకును బిండిన కరణి న
మెరికాదేశజులు స్వామి మిక్కిలియును బిం
డిరి; యతఁడది రసముమాత్రము
తఱుగక చిప్పిల్లె ధారధారలుగాఁగన్. 230

ఆ. వె. స్వామి విడువఁగోరి పౌరులు; వారిని
స్వామి విడువఁడయ్యెఁ బగలు లేదు;
రాత్రి లేదు; నిద్దురయు లేదు; శృంఖలా
బద్ధు లట్టులుంద్రు వారు సతతము. 231

ఆ. వె. బ్రహ్మచర్య పట్టభద్రుఁ; డస్ఖలితతే
జస్కుఁ, డవని భీష్మసదృశుఁడైన
స్వామి యొక్కనాఁడు బ్రహ్మచర్యముఁగూర్చి
వైద్యరాజసభ నుపన్యసించె. 232

ఆ. వె. "బ్రహ్మచర్య మిలను బ్రకృతివిరుద్ధము"
యన్న మీఁదువచన మర్థశూన్య;
మున్నవారు వేగు మూర్ధన్య చేతస్కులు
భరతదేశశైల వనము లందు. 233

కం. వినరయో యుండరు మీరలు
మునీంద్రుఁడగు శుకునిఁగూర్చి; పూవుంబోండ్లా
తనుఁగని బిత్తల లయ్యును
నెనుకాడరు; లోకదృష్టి విరహితుఁడనుచున్. 234

చ. జనకునికై వివాహమెల
జవ్వనమందె పరిత్యజించి వా
ఙ్మనసములం, గ్రియన్, మగువ
మాట స్పృశింపక నీరహాలి శాం
తనవుఁడు బ్రహ్మచర్యమును
నైష్ఠికుఁడై నడపెన్ శతాబ్దముల్
జనములు చేతులెత్తి స్తుతిఁ
సల్పిరి ధార్మిక చక్రవర్తిగాన్. ౨౩౫

కం. గురుదేవుఁడు దన తల్లిగ
స్మరించి బ్రాహ్మణినిఁ బూజ సలిపెను; గలరే
ధర నసిధారావ్రతములు
చరించియున్నట్టి బ్రహ్మచారు లనేకుల్. ౨౩౬

కం. ప్రకృతి విరుద్ధంబనికద
ప్రకటింతురు మీకు సాధ్యపడనట్టిక్రియన్;
బ్రకృతిసహజంబుసుఁడీ! యో
గికసిద్ధులఁ బడికికొన్న కృతులకు మాకున్. ౨౩౭

సీ. బ్రహ్మచర్యవ్రతం బధర్మముగ మదినిఁ
గొనఁ దలంతేనిగో! వట్టి గొడ్లు మీరు!
ధర్మజనుపాంధులరు; 'పవిత్రత'యటన్న
నర్థమెఱుఁగని మూర్ఖుల రనిమీరె." ౨౩౮

కం. అని కోదమసింగమన న
య్యనఘుఁడు గర్జింప గుండెలదరఁగ, నొకఁడుం
గనరాఁడయ్యెను శ్రీస్వా
మి నెదుర్కొనువాఁడు; నిర్గమించిరి మెల్లన్. ౨౭౯

కం. నెఱిఁజని 'శాన్‌ఫ్రాన్సిస్కో'
పుర 'కనకద్వారభవనమున' నాతండ
త్తఱి "విశ్వమతాదర్శము"
గుఱించి భాషించి మేలుకొలిపెను జనులన్. ౨౮౦

చ. తనియక వారు స్వామి పద
తామరసంబులఁ గొల్చి పాఠముల్
దినదిన మభ్యసించుచుఁ బ
దింబడి సూక్తులు వించు, యోగ సా
ధనము లొనర్చుకొంచుఁ దము
ధన్యులుగా నెద నెంచుకొంచు, జీ
వన మొనరించుచుండ్రి, భవ
బంధము లూడ్చుతలంపు పెంపునన్.

కం. ఒకతూరి 'జ్ఞానయోగం';
బొకపర్యాయంబు "రాజయోగంబును"; వే
ఱొకతడవఁ "కర్మయోగం"
బొకపరి యతి కఱచె భక్తియోగంబు నిటుల్. ౨౮౨

౨౬. రఘునాథదాసచరిత్ర

చ. మును 'రఘునాథదా'సను ప్ర
భుత్వమువారి సిపాయి యొక్క తా
వున 'మహారాజవా'సయి ప్ర
బుద్ధత నుండఁగ నాఁటిరేయి నా
తొసికడనుండి భక్తజన
తండము పెద్దగ రామనామ కీ
ర్తన మొనరించుకొంచనుగఁ
తత్క్షణమందు నొడల్ గగుర్పఁగాన్.

ఆ. వె. తీసిపాఱవైచి వేసంబుఁ, గ్రాసంబు,
సరగ దూఁకి భజనసంఘమందుఁ
గలిసిపోయెఁ గానఁగారాక; మినుముల
రాసియందు నల్లపూసవోలె. ౨౪౪

కం. అతఁడొనరిచిన నియోగ
వ్యతిక్రమంబునకుఁ గినిసి వానిని సేనా
పతి "ఓయి! యెఱుఁగవే? త్వ
త్కృతాపరాధార్హ దండ మిటు గాల్చుటయో." ౨౪౫

కం. అని గుఱివెట్టి తుపాకిని
క్షణమూరకయుండి వానను గరఁగఁగ" ఓయీ!
నిను మెచ్చితి నీతడవకుఁ;
జను; మిఁకముందెన్నఁడిట్లు చరియింప"కనెన్. ౨౪౬

కం. మఱునాఁటి రేయి నాతఁడు
మఱచి గతకథానకం బసూంతముగ నొడల్
పెరుగంగ భజనసంఘపు
వఱదంబడిపోయె నా ప్రభాతం బెటులో! ౨౪౭

ఆ. వె. దండనాయకుండు దయచేసి "రఘునాథ
దాసు" ప్రహరితిరుగు తావుసందె
కాంచి తాఁ బరామృశించె ముమూర్ఖులు;
బదులువల్కఁ "దాసు" ప్రశ్నములకు. ౨౪౮

తే. దాసు మర్నాఁటి ప్రొద్దుట దండనాథుఁ
దఱిసి వచియించి తన నాఁటితప్పిదమును
దన్ను దండింపుమనుచుఁ బ్రార్థన మొనర్చె;
నక్కజంపడె దళవాయి యతని కథకు. ౨౪౯

ఆ. వె. సమ్మఁడయ్యె దండనాథుండు దదపరా
ధంబు; దోషినంచు దాసు వలికెఁ;
బ్రహరిఁ జుట్టినట్టివాఁడు 'రాముఁడే' యంచు
నిరువురెడఁద నిశ్చయించుకొనిరి. ౨౫౦

ఆ. వె. దండనాయకుండు దాసుని ధన్యుఁగాఁ
దలఁచి కౌఁగిలించె; దాసు మ్రొక్కె
రామదర్శనమున రారాజమానుఁడై
యున్నవానిఁ బెద్ద సన్నుతించె. ౨౫౧

ఆ. వె. ప్రభువు కొలువు గోసి భక్తవరేణ్యుండు
దాసు గోరెనప్పుడు దండనాథు,
దాస్యబంధముక్తిఁ దత్త్వజ్ఞుఁ డొంబడె సం
సారబంధముక్తి సాధనముగ. ౭౫౨

కం. ఈదృశభగవద్భక్తులు
మా దేశమునందుఁ గోట్లమంది గలరు ; ప్ర
హ్లాదుండు స్పృహాస్తంభము
లో దేవుఁ జూపెఁ జూఁడీ ! ఖలుండగు పితకున్. ౭౫౩

కం. పరికించితి యతి, యాతఁడు
"సరస్వతీ" శిరమున వసతిఁగొని యున్నా
తురులకు స్థాపించిన స
త్తమువును ; స్మరియించి యతని ధన్యుఁడనైతిన్." ౭౫౪

గీ. దినదినమొసఁగుచు మహోపదేశమిట్టు
లమెరికాదేశసంచార మాచరించి
"మతచరిత్రసభా" హ్వాన మతఁడు పొంది
'ప్యారి' పత్తనమునకుఁ బ్రయాణమయ్యె. ౭౫౫

గీ. భరతభూమినిఁ బ్రభవించి ప్రబలియున్న
"సర్వమతదర్శనచరిత్ర" స్వామి యచటి
బుధుల ఖండనమండనపూర్వకముగ
నచ్చెరువుగొల్పు చెప్పె నుపన్యాసములను. ౭౫౬

ఆ.వె. "ప్యారి" నుండిచని "వియన్నా"కు, "కాన్‌స్టాంటి
నోపిలు" నకు "ఏథెనుసున" కీజి
ప్టును" కందు ధర్మబోధామృతమును వ
ర్షించి చవుకుఁబండఁజేసె లెస్స. ౭౫౭

౨౯. భరతదేశాగమనము — మఠాగమనము

ఆ.వె. అచటినుండి స్వామి యాత్మదర్శనలాల
సముల దేశములను సరవిఁగనుచు
స్వాగతార్చనంబు లందుచుఁ బయనించె
దివ్యభూమి భరతదేశమునకు. ౭౫౮

కం. మఠమునకు స్వామి చేరెను
హఠాత్తుగా నొక్కరేయి; నప్పు డానందో
ల్లసితాత్ములగుచు శిష్యుల
ముఠా తదభ్యర్చ సేసి ముదముం బొందెన్. ౭౫౯

ఆ.వె. స్వామి నాఁటఁగోలె నమాయించి మఠభార
మును యుధాపురంబు మూఁసికొనెను
దినకరోదయమున నె తనజీవితాబ్జమ్మం
చెద నెఱింగె దివ్యదృష్టి కతన. ౭౬౦

కం. అపశిష్టంబు, విశిష్టము,
నవుకర్తవ్యంబుఁ దీర్చి యతివర్యుఁడుపా
ర్జిన మంతేవాసులకుం
బ్రవచించుచు నుండె ధర్మసారావళినిన్. ౭౬౧

సీ. బ్రహ్మాభూయావలంబనమైన పావన
బ్రహ్మచర్యం బొక్కపరి వచించుఁ;
ప్రాచ్యప్రతీచ్య తత్త్వజ్ఞానముల భేద
సామరస్యము లొక్కసారిఁ బలుకు;
నస్పృశ్యతాది దురాచార నిర్మూల
న ప్రమాణము లొక్కనాఁడు గఱపు;
ధర్మసాధనము గాత్రముగానఁ బుష్టికై
వ్యాయామకృతి నొక్కసారిఁ దెలుపు;

గీ. దివ్యజీవనమును, మాతృదేశసేవ,
సమరవాఙ్మయు, మార్షవిద్యారహస్య
ములఁ గుఱించి పెక్కుసారులు బోధసేయు
స్వామి క్రొంగ్రొత్తయిన శిక్షక్రమమున. ౨౮౨

కం. పునరుక్తులుఁ, జర్వితచ
ర్వణంబులును స్వామిభాషకుఁ బెనుభూ
షణములు; పరభాషకు దూ
షణములు; విచ్ఛిత్తికతన సవినంద్రుబుధుల్. ౨౮౩

గీ. చండశాసనుఁడాతఁడు ఛాత్రగణము
తనదు గీచిన గీఁతను దాటిరేని
మఠమునం దిండిపెట్టక "మాధుకరము
నెత్తికొండని" పంపు రేకెత్తఁగింక. ౨౮౪

గీ. కఠినములయందు నాస్వామి కఠినతరుఁడు
మృదువులందు విచారింప మృదుతరుండు
చండభానుండ యయ్యు సూర్యుండు లోక
బాంధవుండన్న బిరుదును బడయలేదె ? ౭౬౫

౨౮. స్వామియనారోగ్యము

కం. మొదలిడెను గుంటినడకలు
తదీయ మారోగ్య; మెడఁద దానిఁ గొనక తా
నెదురీఁదఁ దొడఁగినట్టులు
స్వదైనికక్రియలు విడకసాఁగించు కొనెఁ. ౭౬౬

గీ. మల్లమార్తాండుఁడైన యామస్కరిఁగని
వ్యాధి భయమొంది దొలకుఁ బాఱుచుండు;
మరల నెదిరించు; వెనుకకుఁ బఱచు మరల;
వార లొండొరులకుఁ దీసిపోరు బలిమి. ౭౬౭

కం. భువనేశ్వరమ్మ యొకనాఁ
డు వివేకానందునకు నిటుల్ కబురుంబం
పె; "విచారించుచునుంటిని
భవదస్వాస్థ్యంబుఁగూర్చి పవలునురేయుఁ. ౭౬౮

ఆ.వె. నీదుచిన్ననాఁట నే నమ్మవారికిఁ
బొరలు దండములను మ్రొక్కుకొంటి
సేమమయ్యెనీకుఁ; జెల్లింపుమీ ! మ్రొక్కు
నేఁడు నీవు; మరల నెగడుమేలు. ౭౬౯

మ. తనమాత్రాజ్ఞను స్నానమాడి దివిష
ద్గంగా ప్రవాహంబునన్
జని చెల్లించెను బొర్లుదండములు; పూ
జల్ సేసెఁ; గాళ్యాలయం
బును జుట్టెం దగ సప్తవారములు; కై
మోడ్పుల్ ఘటించెం; బొన
ర్చెను హోమంబు; లశక్తుఁడయ్యు నెఱవే
ర్చెన్ స్వామి సర్వక్రియల్. ౨౨౦

కం. తనమాతృ ననారోగ్యముఁ
గని యాతఁడు దివ్యదృష్టిఁ గడుఁగడు బత్తిం
జని దర్శనమొసరించె; స్వ
జననియుఁ గాళిజననియు సమలాతనికిన్. ౨౨౧

గీ. అయ్యెఁబై చెయ్యి వ్యాధిది యంతకంత;
కతఁడు నానాఁడు దీసికట్టగుచునుండెఁ;
దనదు కర్తవ్యములఁ దీర్పవెనుదివియక
కొలఁదులందాఁటి నిచ్చ వర్తిలుచునుండె. ౨౨౨

కం. ఒకనాఁడు స్వామి దలఁచెను
"స్వకియ కర్తవ్యమెల్ల సాధించితి; మా
మక దేశికసందేశముఁ
బ్రకటించితి; నేనదృష్టనంతుఁ"డ నంచున్. ౨౨౩

ఆ. వె. స్వరము సన్నగిల్లి పలుకఁ జాలకయును
ప్రవచనం బొనర్పఁ బట్టుదలను;
ఉపవిశింప లేకయును జేయుఁ బెద్దయు
సేవ ధ్యాన మతఁడు రేపుమాపు. ౨౨౪

గీ. ఆతఁ డొకనాఁడు చూచి పంచాంగకంబు
నొక్కతిథి గుర్తుపెట్టి; మఱొక్కనాఁడు
దిరుగుచు స్వశిష్యున్ గాంగతీరమందుఁ
దన్ను దహియింపు డిట నంచు స్థలముఁ జూపె. ౨౨౫

మ. తరులంబుష్పాలు వాడె; నాశ్రమశకుం
తస్వాద్యకంఠం బప
స్వరగీతంబుల నాలపించె; మొదవుల్
పాల్చేఁప కుద్విగ్నతం
జరియింపంగఁ దొడంగె నేఁతవిడి; త
చ్ఛాత్రుల్ ప్రయత్నించియున్
జొరరై రాత్మసమాధి నొక్కదినమం
దు న్నేమి కానున్నదో! ౨౨౬

మ. చమురున్ వత్తియు లేక యీభరతదే
శం బొక్కటే కాశ ఖం
డము లైదింటిని వెల్గఁజేసిన యఖం
డ జ్యోతి నాఁడాఱె; లో

కము తెల్లంబడి చిమ్మచీఁకటుల గ్రుం
గంజొచ్చె; నీమర్త్య లో
కము పాతాళములోకిఁ గూలిన యటుల్
కంపించి ర పైల్లరుక్. ౨౨౭

గీ. అవని వీరేశ్వరాంశమైనట్టి స్వామి
మేనినుండి మహాజ్యోతి మింటికెగసి
రివ్వుమని ప్రాఁకి కాశీపురీస్థమైన
లింగమును జొచ్చి యందు విలీనమయ్యె. ౨౨౮

గీ. తన సహస్రకరంబులఁ బెనఁగుచున్న
స్వామిసూక్ష్మశరీరంబు భానుబింబ
మొయ్య భేదించికొని బిలంబుచ్చిపోయి
బ్రహ్మలోకంబునను ముహూర్తమున ప్రాలె. ౨౨౯

ఆ.వె. స్వామిసూపినట్టి స్థలమునఁ దద్భస్మ
రాశియందు నొక్క రమ్యమైన
యాలయంబు వెలిసె ; నా వివేకానందుఁ
డటఁ బ్రతిష్ఠఁగాంచె నద్భుతముగ. ౨౩౦

సాధుపత్రము

పుట	అసాధువు	సాధువు
1.	కృష్ఠంభొట్లు	కృష్ణంభొట్లు
2.	డేరఁగు	డేరగు
3.	మున్నాఁటు	మున్నాటు
4.	తృటి	త్రుటి
5.	నంరేంద్రు	నరేంద్రు
7.	ధాన్యంబునన్	ధ్యానంబునన్
8.	శ్రీ	శ్రీ శ్రీ
20.	నతడుఁ	నతఁడు
22.	కుటిచకుం	కుటీచకుం
28.	సమాధినిష	సమాధినిష్ఠ
32.	ఇదమిత్థంబని	ఇదమిత్థమ్మని
33.	తృటి	త్రుటి
34.	జనతప్రశ్శ్రీల	జనతపశ్శ్రీల
36.	జగద్గురుతనాదునటందురు	జగద్గురుతఁగాశ్రీలుదునందురు
40	వ్యథస్	వ్యథన్
41.	బలిష్ఠమై	వరిష్ఠమై
53.	అఱ	రఱ
58.	గనుఁగొని	గొనకొని
,,	గురుఁడభ్యర్చించితే	గురుఁడభ్యర్థించితే
59.	దవస్థ	దదవస్థ
60.	చయమొ	చయము
64.	మానసంరక్ష	మానసంరక్ష
69.	రామకృష్ణుఁడు	రామకృష్ణుండుఁ
78.	చెవులూఱు	చెవులూరు
85.	స్వీకరించు	స్వీకరించు
87.	గూర్చిండి	గూర్చుండి
95.	వచిచిన	వచించిన
97.	దాటి	దాఁటి

పుట	అసాధువు	సాధువు
97.	జాతిక	జాతకీ
98.	హైందవునెల్ల	హైందవులనెల్ల
100.	ప్రపర్తన	ప్రవర్తన
100.	తలపుము	తలఁపుము
101.	స్వమహిమత	స్వమహిమ్మత
108.	నాసిను	నాసీను
110.	నదసియ	నదసీయ
111.	భగత్సాయుజ్యము	భగవత్సాయుజ్యము
112.	సేవగించివారు	సేవ మొందివారు
113.	తరుర్చ్ఛాయ	తరుచ్ఛాయ
115.	పాఁడి	పాడి
122.	యీ సిమ	యీ సీమ
124.	దుదుర్జనత	దుర్జనత
131.	చదంమున	చందమున
143.	సాఁగుచు	సాగుచు
162.	రామకృవ	రామకృష్ణ
173.	పదఁపడి	పదపడి
174.	మది	మతి
175.	యవరింత్రు	యవతరింత్రు
186.	కాళజనని	కాళీజనని
,,	స్వకయ	స్వకీయ

ఈ గ్రంథకర్త ఇతర గ్రంథములు

౧. తత్సమచంద్రిక		౫ ౦ ౦
౨. కావ్యాలంకారసంగ్రహము	(సవివరణము)	౮ ౦ ౦
౩. జాతకకథాగుచ్ఛము	(ప్రథమభాగము)	౧ ౮ ౦
(ఆంధ్ర, మద్రాసు, మైసూరు విశ్వవిద్యాలయములచే పాఠ్యముగా నిర్ణీతమైనది)		
౪. జాతకకథాగుచ్ఛము	(ద్వితీయభాగము)	౧ ౮ ౦
(మద్రాసు విశ్వవిద్యాలయ విద్వాన్ B కి పాఠ్యము)		
౫. కీరసందేశము—ద్వంద్వయుద్ధము		౧ ౪ ౦
(మద్రాసు విశ్వవిద్యాలయముచే పాఠ్యముగానిర్ణీతము)		
౬. గోవర్ధనాచార్య సప్తశతీసారము	(శృంగారము)	౧ ౦ ౦
౭. పువ్వులతోట	(ఖండకావ్యములు)	౦ ౮ ౦
౮. కావ్యమంజరి	,,	౦ ౮ ౦
౯. నడుమంత్రపు సిరి	(అధిక్షేపకావ్యము)	౦ ౮ ౦
౧౦. ఖడ్గతిక్కన		౦ ౧౨ ౦
౧౧. అమృతకణములు	(శృంగారము)	౦ ౮ ౦
౧౨. వాసవదత్త		౧ ౦ ౦
౧౩. రేణుక విజయము		౧ ౦ ౦
౧౪. ఆంధ్రప్రబంధకథలు	(గద్యము)	౧ ౮ ౦
౧౫. వివేకానందము	(పద్యకావ్యము)	౨ ౦ ౦
౧౬. ఆంధ్రకళావిలాసము	(గద్యము)	౧ ౦ ౦

అముద్రితములు

౧. డిత్థడబిత్థోపాఖ్యానము (అధిక్షేపకావ్యము)

౨. వ్యాశకోశము

౩. పండ్లగంప (శృంగారపంచశతి)

౪. జాతకకథాగుచ్ఛము (తృతీయభాగము)

ప్రతిష్ఠానము:—

శిరోమణి సన్నిధానము సూర్యనారాయణశాస్త్రి
౪౪ జీరా,
సికింద్రాబాద్ (దక్కను)